శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అసలు యిరుకుగా ఉన్నందువల్ల యాక్సిడెంట్సు జరగడం లేదని అన్నారు. దాదాపు శాసనసభ్యులలో సగానికి పైగా హైదరాబాదు నుంచి సూర్యాపేట మీదుగా పోతూ ఉంటే రోజూ ఒక యెద్దో, మనిషో రోడ్డు ప్రక్క చచ్చిపోయి కనపడుతూ ఉంటారు. విపరీతమైన రష్ ఉంటుంది కాబట్టి రోడ్డు వెడల్పు చేస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—అది కారణం కానేకాదని చెప్పలేదు. అది ఒకటే కారణం కాదు 1966 లో 139 యాక్సిడెంట్సు అయినవి. నిపుణుల అభిప్రాయం యేమిటంటే రెక్లెస్ అండ్ కేర్లెస్ డ్రయివింగువల్ల జరిగినవని. 161 మైళ్ళలో 76 మైళ్ళ డబులు లైను యిదివరకే ఉంది. తక్కిన 85 మైళ్ళకు తప్పకుండా 4 వ ప్రణాళికలో ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ వి. సి. కేశవరావు (సంత నూతలపాడు) :—యాక్సిడెంట్సుకు కారణం నారోనెస్సు మాత్రమే కాకుండా కర్వ్స్ ఉన్నాయి. వాటిని రిమూవు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—కొన్ని కర్వ్స్ చేస్తున్నారు. చాలా చేయవలసినవి ఉన్నాయి, అన్ని రోడ్సుపైన కూడా.

ఒక గౌరవ సభ్యుడు :—ప్రణాళికలో చేర్చినామన్నారు. కర్వ్స్ తొందరగా తీసి వేయకపోతే కనీసం యిప్పటికి టాప్ ది ప్లానుగా చేసినట్లయితే బాగుంటుంది. విజయవాడ పోయే లారీలు విపరీతంగా పోతూ ఉంటాయి. అందుచేత ప్రత్యేకంగా తీసుకుని చేస్తారని ఆశిస్తున్నాను. ఆ విధముగా చేస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—సాధ్యమైనంత తొందరలో చేయించే ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. ఎస్. నారాయణ (సికింద్రాబాద్) :— అధ్యక్షా, National High ways పైన చాదర్‌ఘాట్ బ్రిడ్జి వుంది. ఆ బ్రిడ్జిని widening ఎప్పుడు take up చేస్తారు?

శ్రీ జె. వి. నరసింగరావు :—దీనికి సంబంధించి Call attention notice ఏదోవున్నది. అది రేపు వస్తుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :— అధ్యక్షా, ఇవి ఎప్పుడో పాతల కాలములో వేసినరోడ్లు. జనాభా పెరుగుతున్నది. లారీ ట్రాఫిక్ పెరుగుతున్నది. ఎన్నో accidents అవుతున్నవి. Driving mistake అంటున్నారు. ఈ రోడ్లు widen చేయడానికి proposal వున్నదా?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఈ రోడ్లు ఇంతవరకు 76 మైళ్ళు వెడల్పు చేయబడినవి. 85 మైళ్లు నాల్గవప్రణాళికలో చేర్చబడినది. మన రాష్ట్రములో 1437 మైళ్లకు 150 మైళ్లు double line వున్నది. 4వ ప్రణాళికలో ఇంకా 450 మైళ్లు వెడల్పుచేయాలని చేర్చాము.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—అధ్యక్షా, National High Ways అభివృద్ధికోసము ఏటా మన ప్రభుత్వమే ఖర్చుపెడుతున్నదా? దీనిలో కేంద్రము ఏమైన ఇస్తున్నదా?

శ్రీ జె. వి. నరసింగరావు :—కేంద్రప్రభుత్వము ఇస్తున్నది. కాని మనము కోరినంతడబ్బు ఇవ్వడములేదు. గతసంవత్సరము 2 కోట్లు అడిగితే 65 లక్షలు, ఈ సంవత్సరము 160 లక్షలు అడిగితే ఇప్పటికి 40 లక్షలు యిచ్చారు.

ELECTRIFICATION OF RAILWAY LINES

2635—

*5822 Q.—Dr. T.S. Murthy :—Will the hon. Minister for Communications be pleased to state :

(a) whether the Government propose to represent to the Govt. of India regarding the need to take up Electrification of Railway line from Hyderabad to Kazipet to reduce the pressure on housing and other facilities in Hyderabad ;

(b) if so, when ; and

(c) if not, the reasons therefor ?

Sri J. V. Narasinga Rao :— (a), (b) and (c) : At present there is no proposal, but the Railways have stated that the required principles and criterial that are observed by the railways for electrification of a particular railway line are not fulfilled in the case of Hyderabad-Kazipet Section.

డాక్టర్ టి. యస్. మూర్తి :—అధ్యక్షా, మనము చేయదలచుకొన్న పనికి technical data తీసుకొంటే అంతా నష్టముగానే నడుస్తుంది. హైదరాబాదు చుట్టు

ప్రక్కల ఇళ్ళ అద్దెలు పెరుగుతున్నవి. హైదరాబాదు—కాజీపేట రైల్వేలైను electrification take up చేస్తే దూరమునుంచి ఆఫీసులకు రావడానికి వీలౌతుంది. Technical criteria ప్రక్కకుపెట్టి తొందరగా చేయడానికి గట్టి రిప్రజెంటేషన్ చేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—11-5-60 న కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చాము. 161 కిలోమీటర్లలోను 72 కిలోమీటర్లు ఇప్పటికే double line అయిపోయినది. ఇప్పుడు 21 రైళ్లు run అవుతున్నవి. పూర్తిగా double line చేసినతరువాత 42 నుంచి 45 trains వరకు run అవుతాయి కనుక electrification ఇప్పుడు అవసరములేదు. Intensity of trafic పెరిగినతరువాత ఆలోచించవచ్చును అని చెప్పారు.

శ్రీ కె. మునిస్వామి :—అధ్యక్షా, హైదరాబాదు నుంచి reserve చేసుకొన్నా కూడ కాజీపేటవరకు కూర్చోడానికి సీటు దొరకని పరిస్థితి వుంటున్నది. మద్రాసు నుంచి తాంబరం వరకు electric trains వేసిన విధంగానే ఇక్కడ కూడ వేస్తే చాల అనుకూలముగా వుంటుంది. కేంద్ర ప్రభుత్వానికి రికమెండు చేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఈ సారి ప్రణాళికలో విజయవాడ నుంచి మద్రాసు వరకు చేర్చారు. ఇది చేర్చబడలేదు. Traffic దృష్ట్యా ఇది అవసరము లేదని అంటున్నారు.

శ్రీ టి. సి. రాజన్ :—అధ్యక్షా, Electrification చేయడానికి తగినంత criteria fulfil కావడము లేదు కాబట్టి వారు ఒప్పుకొనలేదు అంటున్నారు. ఆ criteria ఏమిటో చెబితే దానిని fulfil చేయడానికి ప్రజలు ప్రయత్నము చేస్తారు.

Sri J. V. Narasinga Rao :—Number of trains running in the section has increased to an extent beyond which it will not be possible to run additional trains, density of traffic has increased to such an extent beyond which introdution of electric traction would be more economical ఇప్పుడు 21 trains run అవుతున్నవి. పూర్తిగా double line చేసిన తరువాత 42 నుంచి 45 trains run అయ్యే అవకాశము వున్నది. దాని తరువాత అవసరము వుంటే electric track విషయము ఆలోచిస్తారు

శ్రీ కె. యస్. నారాయణ :—సికింద్రాబాదు-కాజీపేట సెక్షనులో అంత traffic లేదని అంటున్నారు. సికింద్రాబాదు-మెడ్చల్, సికింద్రాబాదు-ఫలక్‌నామా వరకు local trains run చేయడానికి electrification కి proposals వున్నవా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—అవసరమనిపిస్తే కేంద్రము దృష్టికి తీసుకుని వస్తాము.

డాక్టర్ టి. యస్. మూర్తి :—అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వ పరిస్థితి చూస్తే చాల విస్పృహగా వున్నది. ప్రతి దానికి technical details అని అడ్డు పెడుతూ వుంటారు. కనీసము మన ఆంధ్రుణ్ణి కేంద్ర మంత్రివర్గములో రైల్వే మినిష్టరుగా తీసుకొంటే ఈ tachnical details అడ్డు రావేమో ।

శ్రీ జె. మల్లారెడ్డి :—అధ్యక్షా, మూర్తిగారు చెప్పినట్లు హైదరాబాదులో ఇక్కడ చాల వత్తిడి వుంది. కాజీపేట ఒక important town గా మనకు ఎదుగా వున్నది. రాకపోకలకు electrification of the railway line చాల అవసరం మరొకసారి కేంద్రానికి వ్రాసి మంజూరు తెప్పిస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఇప్పుడు 3 మిలియన్ల టన్నుల కంటె ఎక్కువ లేదని వారు అంటున్నారు. 7 మిలియన్ల టన్నులకు ఎక్కువ పెరిగితే దాని తరువాత electrification విషయము ఆలోచిస్తాము అన్నారు.

Meter-guage Railway line from Parvathipuram to Srikakulam

2636—

*5753 Q.—Sri M. Venkatarami Naidu (Parvathipuram):—Will the hon. Minister for Communications be pleased to state:

(a) whether the State Government has any information regarding the completion of investigation for laying meter-guage railway line from Parvathipuram to Srikakulam road, Srikakulam district; and

(b) if so, when the work will be taken up?

Sri J. V. Narasinga Rao: (a) and (b): There is no information available with the State Government. The subject relates to Government of India. Therefore the Govt. of India were addressed in the matter and their report is awaited.

శ్రీ ఎం. వెంకట్రామనాయుడు :—అధ్యక్షా, ఇదే ప్రశ్నను గత అసెంబ్లీలో గున్నయ్యగారు వేసినట్లు జ్ఞాపకము. ఆలోచనలో వున్నది. కేంద్రప్రభుత్వానికి వ్రాసినట్లు చెప్పారు. అక్కడ 30 బస్సులున్నా traffic చాలకుండా వున్నది. దీన్ని గురించి కేంద్రప్రభుత్వానికి రికమెండు చేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఇది కేంద్రప్రభుత్వానికి సంబంధించినది. మేము 4-5-68 న, 24-5-68 న. 22-6-68 న reminders పంపించాము.

శ్రీ చౌదరి సత్యనారాయణ:—అధ్యక్షా, ఏజన్సీ ప్రాంతాలలో 6 తాలూకాలు వున్నవి. అక్కడనుంచి శ్రీకాకుళం జిల్లా కేంద్రానికి రావాలంటే చాల యిబ్బందులు పడుతున్నారు. మీటరుగేజి రైల్వేలైను వేస్తే చాల అనుకూలముగా వుంటుంది. దానికొరకు ప్రయత్నము చేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు :—వివరాలు వ్రాసియిస్తే తప్పక కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తాము.

Rangabolugedda Irrigation Scheme

2637—

*6291 Q.—Sri K. Govinda Rao (Anakapalli):—Will the hon. Minister for Irrigation be pleased to state:

(a) whether any representation has been received by the Government in the second week of May, 1968 on the temporary stoppage of the execution of 'Rangabolugedda' minor irrigation scheme in Visakhapatnam district;

(b) whether any provision has been made in the 1968-69 budget estimates ;

(c) if so, how much ;

(d) why the work has not been taken up so far ; and

(e) what is the total amount spent so far on the scheme ?

Sri S. Sidda Reddy :—(a) & (b) Yes, Sir.

(c) Rs. 1.12 Lakhs.

(d) The work has been taken up for execution, but has been interrupted for technical reasons.

(e) Rs. 1.63 lakhs to the end of March, 1968.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, Revised estimate ని గవర్నమెంటు sanction చేసినదా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—ఇంకా లేదు. Scrutiny లో వున్నది.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, Revised estimate పంపించి చాలా కాలమైనది. Delay అయితే work సాగడములేదు. తొందరగా sanction చేస్తారా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— 3 లక్షల 95 వేలనుంచి 9 లక్షల 81 వేలవరకు పోయింది. అక్కడ తీసిన మన్ను పనికిరాదని అన్నారు. లేబరేటరీలో test చేయడము జరిగించ. అందువల్ల examination లో వున్నది.

CANALS OF MUSI PROJECT

2638—

* 5963 Q.—Sri N. Raghava Reddy :—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether it is a fact that the canals of the Musi Project in Nalgonda district are so narrow that they do not allow the water required for the ayacut to flow;

(b) whether four breaches occurred to the right canal during 1967-68;

(c) whether there are any proposals to widen the said canals ; and

(d) whether the Statement showing the year-wise expenditare incurred from 1964-65 till now, for the project and repairs of the canals will be placed on the Table of th House ?

Sri S. Sidda Reddy :—(a) No Sir.

(b) Only three minor breaches occurred.

(c) No Sir.

(d) A statement is placed on the table of the House.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

[In Reply to Clause (d) of L. A. Q. No 5963 (Starred) (2638)]*

The particulars of year-wise expenditure incurred from 1964-65 to 1967-68 in respect of Musi Project and repairs of the Canals are as given below :

		Expenditure on repairs on Musi Project and Canals	Capital Expenditure on Musi Project and Canals
		Rs.	Rs.
1.	1964–65	1,35,310	6,70,187
2.	1965–66	2,50,992	6,59,970
3.	1966–67	1,48,938	4,02,985
4.	1967–68	1,55,449	2,48,392

శ్రీ ఎన్. రాములు (చిలకలూర్తి):—అధ్యక్షా, ఇరుకుగా వుందా అంటే 'No అంటున్నారు. మూసి ప్రాజెక్టుక్రింద నీరు వున్నప్పటికి గత సంవత్సరం tail-end lan s ఎండిపోతే శిస్తు మాఫీ యిచ్చారు. 4 సంవత్సరాలలో 7 లక్షల రూపాయలు ఖర్చుపెట్టారు. Widen చేయడము జరగలేదు. గత సంవత్సరము కాలువ మొత్తము మరమ్మతు చేయవలసి వున్నదని నీరు యివ్వలేదు. కనీసము ఈ సంవత్సరమైనా మరమ్మతు చేయిస్తారా?

శ్రీ యస్. సిద్దారెడ్డి :—ఇరుకుగా వుందా అంటే 'No' అన్నాను. మరమ్మత్తు అంటే కట్టలు strength చేయడము. అవసరమైతే సిమెంటు లైనింగ్ చేయడము అవి వేరే ఆలోచించవచ్చును.

శ్రీ యన్. రాములు :—ఇరుకుగా వుండి చెరుకుపల్లి దగ్గర తెగినది అధ్యక్షా?

శ్రీ యస్. సిద్దారెడ్డి ;—చెడిపోయినవన్నీ రిపేరు చేశాము.

శ్రీ సి. వి కె. రావు :—అధ్యక్షా, 1967-68 లో మూసి ప్రాజెక్టు విషయములో construction కొరకు 2 లక్షల 48 వేలు ఖర్చు పెట్టారు. అదే సంవత్సరములో ఒక లక్ష 55 వేలు రిపేర్సుకు ఖర్చుపెట్టారు. అలా కడుతూవుంటే ఇలా రిపేరు చేయవలసి వచ్చినదా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి : —అది అంతా maintenance క్రిందనే ఖర్చు అయినది. ఒక height కి కట్టిపోశాము అనుకోండి. అది కొంచెము తగ్గితే అది రిపేరేకదా! Maintenance, repairs రెండూ కలిసే వస్తాయి.

Polished Granite and Sandelwood Export

2639—

*5500 Q.—Sri D. Venkatesam :—Will the hon. Minister for Planning and Law be pleased to state :

(a) the amount of foreign exchange earned by this State in respect of polished Granite and Sandalwood oil exported from Kuppam in the years 1965-66 and 1966-67 ;

(b) whether there are any proposals with the Government to increase the production of the same; and

(c) if so, the action taken thereon ?

Sri K. V. Narayana Reddy:—(a) The estimated foreign exchange earned in exporting poliseed Cranite is Rs. 20. 5 lakhs in 1965-66 and Rs. 22. 5 lakhs in 1966-67. As regards export of sandalwood Oil from kuppam and the fereign exchange earned was Rs. 23,36,361 in 1965-66 and Rs. 37,10,706/ in 1966-67.

(b) No Sir,

(c) Does not arise.

శ్రీ డి. వెంకటేశం :—దాదాపు ఒకటిన్నర కోట్లకు పైగా ఫారిన్ ఎక్స్చేంజ్ ఈ రెండు ఐటమ్స్ క్రింద సంవత్సరానికి వస్తున్నది. గవర్నమెంటు దానికి ప్రోత్సాహం యివ్వడం లేదంటున్నారు. కనుక సాధక బాధకాలు తెలుసుకోటానికి ఆ ఎక్స్‌పోర్టు బోర్డులో అటువంటి మెంబర్స్‌ను వేసే అభిప్రాయం గవర్నమెంటుకి ఉన్నదా?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :— బోర్డు రికాన్‌స్టిట్యూట్ అయ్యేటప్పుడు తప్పకుండా ఆలోచిస్తాము.

ROADS TAKEN OVER BY THE ROADS AND BUILDINGS DEPARTMENT

2640—

*6024 Q.—Sri P. O. Satyanarayana Raju :—Will the hon. Minister for Communications be pleased to state:

(a) the length of road taken over by Roads and Buildings Department during the year 1967-68 in Kurnool district;

(b) whether any amount has been sanctioned for improving the roads taken over during the year 1968-69 ; and

(c) if so, the amount sanctioned for Kurnool district ?

Sri J. V. Narasinga Rao :—(a) No roads have been taken over by the Roads and Buildings Department during the year 1967-68, in Kurnool district from the local bodies.

(b) An amount of Rs. 1,53,000-has been provided for in the Budget estimate 1968-69 for upgrading the roads already taken over from the local bodies to the control of Roads & Buildings Department.

(c) No amount has been sanctioned during the year 1968-69 for upgrading the roads taken over to Roads and Buildings Department in Kurnool district.

REPAIRS TO ROAD FROM MIRYALAGUDEM TO VADAPALLI

2641—

*5954 Q.—Sri N. Raghava Reddy :—Will the hon. Minister for Communications be pleased to state :

(a) whether steps will be taken immediately for repairing the road from Miryalagudem to Vadapalli in Nalgonda division, which is in dilapidated condition and is causing damage to R. T. C. buses ;

(b) if so, when it will be taken up ; and

(c) when the said road has been repaired previously ?

Sri J. V. Narasinga Rao : (a) Yes ; Sir.

(b) Four causeways have been taken up in the month of May 1968 and the work is in progress. This work is expected to be completed by the end of March 1969. Improvements to the entire length of the road will be completed by the end of March 1969.

(c) No special repairs have been carried out after the formation of the road, except ordinary repairs carried out at a cost of about Rs. 8,000-per year.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వాడపల్లి, ఓడియారిగూడెం మధ్యనున్న బ్రిడ్జి కడుతున్నారా. ఏ స్టేజిలో వున్నది?

శ్రీ జె. వి. నరశింగరావు :—ప్రత్యేక ప్రశ్న వేయండి.

OVER BRIDGE ON CHITTOOR-PUTTUR ROAD

2642—

* 5762 Q—Sri V. Muniswamappa (Vepenjari) :—Will the hon. Minister for Communications be pleased to state :

(a) the reasons for not taking up the work of the over-bridge at the first gate on Chittoor-Puttur road in Puttur town, Chittoor district so far though the Z. P. has sent its concurrence some 3 years back; and

(b) when the work is proposed to be taken up ?

Sri J. V. Narasinga Rao :—(a) There are no proposals to construct an over bridge on Chittoor – Puttur town. Further there is no level crossing on Chittoor Puttur road in Puttur town.

(b) Does not arise in view of (a) above.

శ్రీ వి. మునుస్వామప్ప :—అధ్యక్షా, నేను అడిగింది పుత్తూరు టౌను అని కాదు. చిత్తూరు టౌను అని వ్రాశాను. పుత్తూరు టౌను అని ఎలా ప్రింట్ అయినదో. తూర్పు భాగంలో ఆఫీసర్స్ కాలని, కలెక్టరుగారి నివాసం, కాలేజీ వున్నాయి. టౌన్ ఆఫీసెస్ అన్నీ పడమటి భాగంలో వున్నాయి. అందువల్ల ట్రయిన్స్ వచ్చేటప్పుడు గంటల తరబడి ఆ మెయిన్ రోడ్ మీద నిలబడవలసి వస్తున్నది అందువల్ల మెయిన్ గేట్ అంటే ఫస్టు గేటు వద్ద ఓవర్ బ్రిడ్జి కట్టాలని ప్రపోజల్ ను అంగీకరిస్తారా?

శ్రీ జె. వి. నరశింగరావు :—చిత్తూరులో ఒక ప్రపోజల్ వుంది.

Mr. Speaker :—The hon. Member has sent the question with regard to Chittoor. I think the answer is with regard to Puttoor.

Sri J. V. Narasinga Rao :—It is only about Puttoor.

Mr. Speaker :—I would like to know where the mistake has arisen—either in your department or in the Legislature Secretariat or the hon. Member himself has committed a mistake.

Sri J. V. Narasinga Rao :—I do not know, Sir.

Mr. Speaker :—In the question hour, in future, please have the original question in the House.

Sri J. V. Narasinga Rao :—Even this I can answer, Sir. For bridges the Municipality has to share the expenditure in the ratio of 27½%. The concurence of the Municipality is being obtained and they have not yet given· The Railways have been addressed for including this in the Plan.

Sri D. Venkatesham :—The hon. Minister was pleased to inform us that the estimate has been prepared and the railway authorities have been addressed. May I know the cost of the bridge and the cost of the approach roads also? is it not a fact that the Zilla Parishad already submitted proposals that they would share the expenditure?

Sri J. V. Narasinga Rao :—For the approach road we have the estimates. So far as the railways are concerned, we are not aware.

Sri D. Venkatesham :—Approach roads cost Rs. 75,000. But regarding the construction of the over-bridge, I am asking, what is the cost of the estimate?

Sri J. V. Narasinga Rao :—That is not available.

శ్రీ బి. గంగ శ్రీ సుబ్బరామిరెడ్డి (కాళహస్తి) :—తిరుపతి చాలా ముఖ్యమైన పట్టణం. అక్కడ రైల్వేబ్రిడ్జి చాలా అవసరం వుంది. దాని ప్రాధాన్యతను గుర్తించి ప్రయత్నిస్తారా ?

శ్రీ జె. వి. నరశింగరావు :—చాలా చోట్ల అవసరం వుంది. ప్రాధాన్యతలు గుర్తించి కొన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చాము. ప్రత్యేక ప్రశ్న వేస్తే దాని గురించి కూడా ఆలోచిస్తాము.

CANALS FROM BOLLAMATHADI VAGU

2643—

*5985 Q.—Sri C. Janga Reddy (Parkal) :-Willthe hon· Minister for Irrigation be pleased to state :

(a) whether any canal has been dug from Bollamathadi Vagu for the purpose of filling up the Dhamsa Tank with an ayacut of 10 thousand acres in Thidugu village, Warangal taluk and district ;

(b) whether the said canal at present is in good condition ;

(c) if not, whether the Government will take steps to repair the said canal to facilitate cultivation in the ten thousand acres under the said tank ; and

(d) whether there is any proposal to divert any other water resource for puposes of filling up the above tank with water since the tank was never filled with water for the last 40 years ?

Sri S. Sidda Reddy :—(a) A feeder channel to the Dhamsa tank Thidugu village was excavated from the Akheru river near Nasikal village through Bollamathadi Vagu during the years 1327 to 1329 fasli under Famin Relief Works, but it was not expected to feed an ayacut of 10,000 acres.

(b) There have been breaches at several places.

(c) No, Sir.

(d) Some proposals were examined but given up as the expected yield through any of these proposals was less than even the present c pacity of the tank.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—10 వేల ఎకరాల ఆయకట్టు లేదంటున్నారు. ఎంత వుండవచ్చు?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—350 ఎకరాల వరకూ వుండవచ్చు.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—మరి ఆ కెనాల్ ఎవరు రిపేర్ చేయాలి?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—అసలు చేయదలచుకోలేము.

KALYANI RESERVOIR

2644—

* 3590 Q.—Sri A. Eswa a Reddy:—Will the hon. Minister for Irrigation be pleased to state:

(a) whether a date fo starting the execution of the Kalyani Reservoir Water Supply Scheme which would benefit Tirupati as well as Thirumalai has been fixed; and

(b) the expenditure incurred for this venture so far?

Sri S. Sidda Reddy:—(a) No. Sir.

(b) Rs. 27,487/-

Sri A. Eswara Reddy:—What are the additions proposed across this Kalyani Reservoir scheme?

Sri S. Sidda Reddy:—This is meant to supply water to Tirupati, Sir.

శ్రీ టి. సి. రాజన్ :—తిరుపతి యాత్రా స్థలం కదా. (A) కు 'No' అని చెప్పడం ఎంత సబబుగా వుంటుంది?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—ఎగ్జిక్యూషన్ డేట పెట్టారా అంటే నో అన్నాము కాని తిరుపతికి అవసరం అనే విషయం ఆలోచనలో వుంది.

శ్రీ బి. గంగసుబ్బరామిరెడ్డి :—దీనికి తిరుపతి దేవస్థానం వారు: తిరుపతి మునిసిపాలిటి వారు సబ్సిడి. లోన్ ఇస్తామని చెప్పారు. మరి ఎందుకు ప్రయత్నం చేయకూడదు?

శ్రీ ఎస్ సిద్దారెడ్డి :—మంజూరు చేయడం కూడా జరిగింది. సాయిల్ అక్కడ పోరస్‌గా వుంటుందని అది ఎగ్జామినేషన్‌లో వుంది.

శ్రీ ఎస్. వేమయ్య :—అక్కడ త్రాగునీటికి ఇబ్బందిగా వుంది. దేవస్థానం వారు డబ్బు ఇస్తానన్నారు కనుక త్వరగా ఎస్టిమేషన్స్ వేయించి శాంక్షన్ చేస్తారా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—మొట్టమొదట ఇర్రిగేషన్ ప్రాజెక్టు అనుకొన్నారు. తరువాత అది మానుకొని దీనికోసం ఏర్పాటు చేయడం జరిగింది. స్టార్ట్ చేద్దామను కొనేటప్పటికి సాయిల్ పోరస్‌గా వుండవడంవల్ల టెస్టింగ్‌లో ఆలస్యం అవుతున్నది.

Building for Tenali District Munsiff Court

2645—

* 5508 Q.—Sri Y. Venkata Rao :—Will the hon. Minister for Planning and Law be pleased to state :

(a) whether there is any proposal to construct a building for the location of a District Munsiff Court, Tenali in the premises of the Sub-Court, Tenali, Guntur District ;

(b) if so, what is the amount sanctioned for the work ; and

(c) what are the reasons for the delay in taking up the work ?

Sri K. V. Narayana Reddy :—(a) No, Sir,

(b) Does not arise.

(c) Does not arise.

శ్రీ వై. వెంకటరావు :—తెనాలి డిస్ట్రిక్ట్ మునిసిఫ్ కోర్టు గత 20 సంవత్సరాలనుండి రెంటెడ్ బిల్డింగ్‌లో వుంది. ఓనర్స్ నోటీసు ఇచ్చారు. సబ్‌కోర్టు, ఒకచోట ఇది ఒకచోట వుండటం, 5, 6 ఫర్లాంగులు అటు ఇటూ రావలసి వస్తోంది. చాలా ఇబ్బంది పడడం జరుగుతున్నది కనుక దానిని తొందరగా కట్టించటానికి ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—1959 లో హైకోర్టువారు చెప్పారు బిల్డింగ్ కావాలని.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

Power Looms

2645-A—

* 6538-U : Q.—Sarvasri T. Purushotham Rao (Wardhanpet), T. S. Murthy R. Narasimha Ramaiah (Hasanparthi) and Ramachander Rao Kalyani (Makthal) :—Will the hon. Minister for Industries be pleased to state :

(a) how many power looms were allotted to Andhra Pradesh by the Central Government and when ;

(b) have they been allotted to any societies or individuals in the State ; and

(c) if not, why ?

The Minister for Industries (Sri B. V. Gurumurthy) :-(a) Based on the recommendations of the Powerlooms Enquiry Committee the Government of India in 1966 allotted 12,400 powerlooms to Andhra Pradesh for Installation during the IV Plan period.

(b) No, Sir.

(c) The matter is under condsideration of the Government.

శ్రీ టి. పురుషోత్తమరావు :—ఈ 12,500 మగ్గాలకు ఎప్పుడు మనకు sanction అయినది ? ఎంత కాలం అయినది ? ఎంత కాలంనుండి అవి sanction చేయబడకుండా వున్నాయి ? Sanction చేయబడకపోవడానికి గల కారణాలేమిటి ?

శ్రీ బి. వి. గురుమూర్తి :—అశోక్ మెహతా కమిటీ రిపోర్టు ప్రకారంగా ఆంధ్ర రాష్ట్రానికి 12,400 power looms allot చేయబడ్డాయి. అధ్యక్షా, అయితే power looms ను instal చేయడానికి కొందరు కొన్ని ఇబ్బందులు చెప్పారు కనుక Cabinet లో Handloom Weavers Co-operative Societies కు యివ్వాలి. Handloom Weavers Co-operative Societies కు వాటిని యిచ్చి మొట్టమొదలు ప్రయత్నం చేయాలి కనుక వారికే exclusive గా వాళ్ల purview లోనే, వారి sector లోనే establish చేయడానికి ఏర్పాటు చేయడానికి ప్రయత్నించాలని చెప్పారు అధ్యక్షా.

Sri T. Purushothama Rao :—I have asked the date Sir.

శ్రీ బి. వి. గురుమూర్తి :—1966 అనుకుంటా. అయినా ఆ position చెప్తాను. నన్ను శ్రీ కొండా లక్ష్మణ్ గారిని కూడా ఒక practical programme కు for implementation of this decision. నిర్ణయించడానికి గాను నియమించారు. మేము కూర్చొని ఆలోచించాము. డైరెక్టరుగారికి ఉత్తర్వులు యిచ్చాము. Handloom Co-operative Societies Sector కు allot చేస్తున్నట్లు వ్రాయాలి అని, మీరు ఎంతవరకు వాటిని పెట్టడానికి సాధ్యమవుతుందో చెప్పాలని మేము డైరెక్టరుగార్ని అడగడం జరిగింది. దాని ఫలితంగా ఒక 26 సొసైటీలలో మాత్రమే మేము పెడతాము అని ముందుకు వచ్చారు. ముందుగా ఆ 26 సొసైటీలు ఒప్పుకొన్న loomage మొత్తం 2,668. ఇది కూడా ఒక సొసైటీ ప్రత్యేకంగా పెట్టిన తరువాత ఆ సొసైటీ power loom లు పెడతామని అంటే అది చాలా un-realistic గా వుంది. ఒక్కొక్క power loom ను establish చేయడానికి కనీసం దానికి 6 వేల రూపాయలు అయినా అవుతుంది. ఇది un-realistic గా వున్నది. మళ్లీ review చేసి మీరు యింత పెట్టగలుగుతారా లేదా అన్న మాట అడిగితే వారు యింతవరకు పూర్తిగా జవాబు ఇయ్యలేదు అధ్యక్షా! ఆ జవాబు వచ్చిన తరువాత మళ్లీ ఒక తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—అధ్యక్షా, ఈ correspondence లోనే ఈ looms అన్ని Government of India తిరిగి withdraw చేసే పరిస్థితి రావడానికి ముందు కొంత మంది private individuals కి కూడా experimental గా యిచ్చినందువల్ల ఏమైనా నష్టం వుందా?

శ్రీ బి. వి. గురుమూర్తి :—అధ్యక్షా, Private individuals కు Co-operative Sector కు వున్న వ్యత్యాసం ఏమిటో గౌరవ సభ్యులకు తెలుసు. పైనంతవరకు అసలు Handloom Weavers Co-operative Societies కే యివ్వాలనేటటువంటి నిర్ణయం వుంది. మరి నిర్ణయం మార్చుకుంటే అది వేరు. కాని యిప్పుడు మాత్రం అటువంటిదేమీ లేదు.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—Co-operative Societies కు యివ్వద్దని అనడంలేదు Sir. వాళ్లెవరూ తీసుకొనడానికి తయారు లేనప్పుడు, అధమపక్షం ఈ లోపల individuals కైనా యిస్తే తీసుకొనేవాళ్లు చాలామంది వున్నారు. ఎంతో cloth 30 కోట్ల రూపాయల power loom cloth మద్రాసునుంచి, అక్కడినుంచి యిక్కడికి import అవుతోంది. అది యిప్పుడిప్పుడే ఉపయోగం చేసేటటువంటి

పరిస్థితి వుంటే కొంత మందైనా బాగుపడతారు కదా అని నేను చెప్తున్న సంగతి అధ్యక్షా.

శ్రీ బి. వి. గురుమూర్తి :—నేను చెప్పినాను అధ్యక్షా. Director లో కొంత మార్పు వచ్చింది. వారు కూడా మళ్లీ రాసి pursue చేసి అది యిస్తారు. Exact గా చూసిన తరువాత ప్రభుత్వం ఒక నిర్ణయానికి వస్తుంది.

శ్రీ టి. నాగేశ్వరరావు :—Co-operative field లో కాకుండా కొంత మంది master weavers సిద్ధంగా వున్నారండి power looms తీసుకోడానికి. దాని గురించి పునరాలోచించి వారికి కూడా కేటాయింపులిస్తారా?

శ్రీ బి. వి. గురుమూర్తి :—నేను పునరాలోచన యింకా చేసే పరిస్థితికి రాలేదు అధ్యక్షా. ఒక నిర్ణయం ఏదైతే ప్రభుత్వం తీసుకున్నదో దాని గురించి మనవిచేసినాను.

श्री रामचन्दर राव कल्यानी :—इनडिविजुवल्स को पावर लूम्स न देने के लि क्या कोओी इंस्ट्रकशंस वसूल हुओे हैं। यदि नहीं तो फिर हमारी स्टेट गवर्नमेंट अैसे प्रयत्न क्यों कर रही है। य

श्री बी. वी. गुरू मूर्ति :—संट्रल गवर्नमेंट ने जो १२,४०० लूम्स का एलाटमेंट किया है वह सिर्फ को प्रिट्यु सेकटार में चलाने के लिए है। सरकार ने इस में तबदीली करने के बारे में कोओी फैसला नहीं किया है। इस पर बाद में सोचेंगे। फिलहाल इस के बारे में कोओी चर्चा नहीं है।य

श्री रामचन्दर राव कल्यानी :—सभापतिजी : मेरा प्रश्न यह है कि क्या सेंट्रल गवर्नमेंट से अैसे इंस्ट्रेकशंस वसूल हुओे हैं। अगर वसूल नही हुओे हैं तो फिर स्टेट गवर्नमेंट अैसा क्यों सोचती है। क्योंकि दूसरे स्टेट्स अैसा नहीं सोचते है तो केवस आंध्र प्रदेश अैसा क्यों सोचता है।

श्री बी. वी. गुरू मूर्ति :—मैं दूसरे स्टेट्स के बारे में तो नहीं कह सकता मै सिर्फ आंध्र प्रदेश के बारे में कह रहा हूं। पहला प्रिफरेंस किस को देना इस का प्रेकटीकल सल्युशन क्या हो सकता है इन सब चीजों के बारे में गौर करने के बाद ही फैसला हो सकता है।

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—అధ్యక్షా, అసలు చేనేత పరిశ్రమ అనేది యిప్పుడు చాలా విపరీతమైన సంక్షోభంలో ఉన్న విషయము ప్రభుత్వానికి తెలుసు ఈ స్థితిలో వారు యిప్పటికే నిరుద్యోగులై వున్నారు. ఈ power looms ను intr-duce చేయడంద్వారా యిప్పటికే నిరుద్యోగానికి గురియైనటువంటి పారిశ్రామికులు మరింతగా నిరుద్యోగానికి గురిఅయ్యే ప్రమాదం వుంది. దీనిని introduce చేసేటటువంటి పరిస్థితిని తాత్కాలికంగా యేమయినా విరమించుకుంటారా?

శ్రీ బి. వి. గురుమూర్తి :—ప్రభుత్వ నిర్ణయమే వారు అన్న ధోరణిలో ఆలోచించి చేయడం జరిగింది. కొంతమంది యేమనుకుంటున్నారంటే

Power looms ను కనుక introduce చేసేటట్లయితే Handloom Weavers దెబ్బ తింటారు అని, నిరుద్యోగ సంక్షోభం యిదివరకేపుందనివారు అన్నారు. మరి వారి పరిస్థితులు యింకా దిగజారిపోతాయి అనేటటువంటి ఆలోచనతోనే అది చేయడం జరిగింది. అయితే రెండూ ఒకేవిధంగా ఉన్నాయికాని మేము మొట్టమొదట co-operative sector కే యివ్వాలనేటటువంటి నిర్ణయమే ప్రస్తుతం మాకు ఉన్నది. పునరాలోచన చేయవలసిందనే రీతిగా కొందరు అంటున్నారు. చేయవద్దనేటటువంటి మాటకూడ కొందరంటున్నారు. బహుశా దీనికి సమాధానము వారికివారే చెప్పుతున్నారన్నమాట.

శ్రీ ఆర్. మహానంద :—ఈ Power looms యేవోయిచ్చారు. introduce చేస్తామంటున్నారు. అయితే యిద్దర్ని మన ప్రభుత్వంవారు, కొండా లక్ష్మణ్ బాపూజీ గారిని, మన industries minister గారిని యిద్దర్ని ఒక కమిటీగావేసి యేదోఒక plan తయారుచేయమన్నారు. అసలు వీరిద్దరికి difference of opinion లు ఉన్నవి. పోయిన సంవత్సరం జరిగినటువంటి Rebate conference లోనే యిద్దరు ఒకే plat form మీద వ్యతిరేకముగా మాట్లాడారు. అటువంటప్పుడు ఎట్లా సమన్వయం కుదురుతుంది? రెండవది ఈ power looms organise చేయవద్దని Organisation of the Weaver Societies, Weavers అందరుకూడ ఆక్షేపణచేశారు. దానివిషయంలో ప్రభుత్వం మళ్ళీ యేమైనా పునరాలోచన చేస్తుందా?

శ్రీ బి. వి. గురుమూర్తి :—అధ్యక్షా, వారు యేదో మాకు difference o opinion ఉన్నదని అన్నారు. మాకు differences యేమీలేవు. కలిసే ఆలోచిస్తున్నాము. Cabinet decission ఉన్నది. Cabinet decission అయిన తరువాత మాకు difference opinions అనే మాటే యేమీలేదు. ఇక్కడే యీ opposition లోనే రెండు views ఉన్నాయి. వారు వద్దన్నారు. మరిక్కడే కొందరు కావాలన్నారు. ఆ విధంగా representations అవి మాకు వస్తున్నాయి. కాని ప్రభుత్వ నిర్ణయం మాత్రం ఒక్కటే. ఆ నిర్ణయం co-operative sector కే యివ్వాలని. అయితే Hand loom weavers దెబ్బతింటారు. అటువంటి పరిస్థితికూడ దృష్టిలో ఉంచుకోవాలనే మాట వారు అన్నారు. మరి అదేవిధంగా computers విషయంలో కొందరు automation వద్దంటారు. కొందరు కావాలని అంటారు. యేదోఒక దృక్పధం ప్రతీ issue పైన ఉంటుంది. అందుకని భిన్న దృక్పధాలతో మేము ఆలోచిస్తున్నామనేటటువంటి మాట లేదు. Cabinet decission ను యెంతవరకు implement చేయాలనో అదంతా చేసినతరువాత యేమైనా మార్పువుంటే చేయడంకాని అంతవరకూ మాత్రం యేమీలేదండి.

శ్రీ సి. వి. కె. రావు :—వీరిద్దరికి difference of opinion వుందని పేపరులో వచ్చిందండి.

శ్రీ బి. వి. గురుమూర్తి :—అది correct కాదండి.

శ్రీ ఎస్. వేమయ్య :—అధ్యక్షా: ఈ issue చాలా contraversial గా అయినదండి. మంత్రులలోనే కూడా కొంతమంది యిది కావాలన్నట్లు, వద్దన్నట్లు కూడా పత్రికలవాళ్లు మనందరికి తెలియజేశారు. కాని యింత దీర్ఘకాలం దీనిని

ఆలస్యంచేయడం ప్రభుత్వం యీ hand-loom weavers కు పెద్దదెబ్బ తగులుతుందనే వుద్దేశ్యంతోనేకదా. అలాంటప్పుడు యీ power looms ను కనుక introduce చేస్తే యీ విధంగా యెంతోమంది weavers దెబ్బతింటారు. అందువల్ల దీనిని ఆపేస్తున్నామనే దృక్పధంకాని యిది ఇచ్చినందువల్ల వాళ్ళకేమీ దెబ్బతగలదు, ఇది యింకా యెక్కువలాభం అనికాని, యీ రెండు issues controversial గా ఉన్నప్పుడు, ఇది చాలా మంది weavers కు దెబ్బ. దీనిని తీసుకువచ్చి, బలవంతంగా పెట్టి అనేకమందికి నష్టంకలిగే పద్ధతి ప్రభుత్వం యెందుకు ఆలోచిస్తోంది? ఇవి Co-operative Society లకు యిస్తామని చెప్పుతున్నారు. యెన్ని Co-operative Society లకు యిప్పుడు allot చేసారు? వాళ్ళెవరైనా ముందుకువచ్చి అది ప్రారంభించే పరిస్థితులలో వున్నారా? అదేమైన సెలవిస్తారా?

శ్రీ బి.వి. గురుమూర్తి :— నేను మొన్ననే మనవిచేసాను అధ్యక్షా : బహుశః వారు వినన్నట్లువుంది. సుమారు 26 societies వారు ముందుకువచ్చారు. 2,668 వరకు మేము పెడతామన్నారు. ఇందులో estimate unrealistic గా వుంది. అది సమాధానం చెప్పవలసిందని చెప్పాం. వేమయ్యగారు ఒక point of view చెప్పారు. Hand loom weavers కి దెబ్బతింటారు కదా పూర్తిగా ఎందుకు విరమించుకోకూడదు అన్నారు. ఆ విధంగా విరమించుకుంటే మనకు యిదివరకే యిక్కడ allotment తక్కువవున్నది. 12,400 allotment కనుక పోతే అది యిప్పుడే మూర్తిగారు అన్నారు ఇతర రాష్ట్రాలకు allot చేస్తారని. ఇతర రాష్ట్రాలలో కూడా power looms వున్నాయి. handlooms వున్నాయి, Mills వున్నాయి. మరి మనం complete గా వదులుకున్నట్లు అవుతుంది. వారు అక్కడనుంచి అవి అన్నీ తీసుకుని యిక్కడ dump చేస్తారనే argument కూడా మూర్తిగారు చెప్పారు. కనుక అన్నీ ఆలోచించి మన allotment పోకుండా Handloom Weavers co-operative Societies ద్వారానే అవి చేయడానికి ప్రయత్నం చేయాలనే దృక్పథం ప్రభుత్వం తీసుకున్నది.

శ్రీ టి. పురుషోత్తమరావు :— అధ్యక్షా: ఇప్పుడు power looms introduce చేయడంవల్ల handloom weavers దెబ్బతింటున్నారు. Handloom ఎక్కువగా వున్నటువంటి మద్రాసు రాష్ట్రంలో power looms introduce చేసినప్పుడు కనీసం అక్కడి report తెప్పించారా ? అక్కడ functioning ను మీరు తెలుసుకున్నారా ? అక్కడ ఎంతమంది handloom weavers దెబ్బతిన్నారు ? మద్రాసునుంచి. మహారాష్ట్రనుంచి, మైసూరునుంచి తయారుచేసిన power loom బట్ట యిక్కడకు వస్తున్నప్పుడు దానిని restrict చేయని పరిస్థితిలో మనవద్దవున్న handloom weavers ఏ విధంగా దెబ్బతింటున్నారు ? వీటి గురించి చెప్పవలసిందని కోరుతున్నాను.

శ్రీ బి. వి. గురుమూర్తి :— మద్రాసు. మైసూరు. మహారాష్ట్రలలో power looms పెద్ద సంఖ్యలో వున్నమాట నిజమే. అక్కడనుంచి powerlooms బట్ట వస్తే ఆపడానికి సాధ్యంకాదు. మనవి independent republics కాదు. ఇక్కడనుంచి బట్ట అక్కడకు పోతుంది, అక్కడనుంచి బట్ట యిక్కడకు వస్తుంది. ఏ విధంగాను దానిని ఆపడం సాధ్యంకాదు. పోతే, వారికి దెబ్బతగలకుండా function చేస్తున్నారా, పోతే యిక్కడ మాత్రం ఎందుకు అని వారు argument చేశారు. రెండు దృక్పధాలు

వున్నాయి. ఆ రెండు దృక్పథాలకు సరిపడినటువంటి arguments వున్నాయి పోతే వేమయ్యగారు ఒకటి అన్నారు. మరి ఇంత వుంటే handloom కు protection ఎలా అన్నారు. అదే విధంగా ఖాదీ గురించి చెప్పినప్పుడు, లేదా handloom గురించి చెప్పినప్పుడు, ఒప్పుకుంటూ రావాలన్నప్పుడు, ఆ argument ను నిజంగా మనం ఆలోచిస్తే అది handloom కు గాను, ఖాదీకైనా ఎంతో ప్రోత్సాహం వుంటుంది. అక్కడ మాత్రం వద్దంటారు. ఒక్కొక్క issue వచ్చినప్పుడు ఒక్కొక్క విధంగా ఆలోచన, ఒక point of view వుండటం సహజం. మద్రాసుకు వ్రాసి figures తెప్పించలేదు. ఈ నిర్ణయం మరి వాటికి మేము వ్రాశాం. Handloom Weavers' Co-operative Societies వాళ్ళకు, జవాబియ్యవలసిందని, unrealistic గా వుందని, మొత్తం అక్కడనుంచి జవాబులు వచ్చిన తరువాత అందరు చెప్పిన అభిప్రాయాలను దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వస్తుంది.

శ్రీ టి. పురుషోత్తమరావు :— ఇప్పుడు రెండు సంవత్సరాలు అయిపోయింది మనకు allot అయి. ఈ రెండు సంవత్సరాలనుంచి Societies కు యివ్వాలా, లేదా అనే పరిస్థితిలో — ఇప్పుడు మనం ఈ 12,000 powerlooms మన Societies financial పరిస్థితి దృష్ట్యా తీసుకునే పరిస్థితి లేదు. అది మీకు తెలుసు. అటువంటి పరిస్థితిలో యివి కనీసం రెండు years నుంచి మనం ఒక confusion లో వున్నటువంటి పరిస్థితిలో ప్రక్కన వున్నటువంటి మైసూరు, మద్రాసు, మహారాష్ట్రలలో యే విధంగా నడుస్తున్నాయి అని correct గా తెలుసుకునే లోపల, figures, fact ఏపరిస్థితిలో మనం దానివి గురించి యే విధంగా ఆలోచిస్తాముండీ ?

శ్రీ బి. వి. గురుమూర్తి :— వారు ఒక కొత్త point చెప్పారు అధ్యక్షా, వారు introduce చేస్తే. దెబ్బతగలకుండా నడిపించడానికి ఎట్లా ప్రేమత వుంది: యిక్కడ ఈ sector దెబ్బతింటున్నదని భయపడుతున్నామన్నారు. ఆ రాష్ట్రాలకు యింతవరకు వ్రాయలేదు. అవసరమైతే వారికికూడా వ్రాస్తాం. అక్కడ figures, జవాబు వచ్చిన తరువాత మరల తుది నిర్ణయం తీసుకుంటాంము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఈ సమస్య పరిష్కారంకోసం ఈమూడు చేనేత సహకార సంఘాలవాళ్ళు, గవర్నమెంటు కలసి ఈ 4 States tour చేస్తే అసలు పరిస్థితులు అర్థం అవుతాయి. వివరంగా చెప్పడానికి వీలు అవుతుంది. అది ఏమైనా యేర్పాటు చేస్తారా ?

శ్రీ బి. వి. గురుమూర్తి :— Tour అవసరంలేదు. ఇప్పుడు పురుషోత్తమరావు గారు చెప్పారు, వారికి వ్రాసి సంగతి సందర్భాలు తెప్పించుకోమన్నారు. అది చేస్తే కావలసిన information వస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వ్రాయడమంటే ఏమి వస్తుందంటే. Co-operative Sector లో వున్నటువంటివారు కూడా అర్థం చేసుకుంటే దానిలో వున్నటువంటిది మరల switch over చేయడానికి వీలు అవుతుందేమో ? Paper వ్రాసినంత మాత్రాన కాదు. Personal experience, ఈ level లో discuss

చేసినటువంటి అవకాశం యింకోప్పుడు రాదు. అందుచేత అది ఏమైనా చేస్తే బాగుంటుందేమోనని ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ బి. వి. గురుమూర్తి :—అధ్యక్షా ! ఆ assurance నేను యివ్వజాలను.

BUSINESS OF THE HOUSE

శ్రీ ఆర్. మహానంద :—ఈనాడు తెలంగాణాలో దాదాపు 2,500 మంది teachers ధారణ చేస్తున్నారు. ఈ teachers retrenchment గురించి నేను ఒక ప్రశ్న యిస్తే మీరు 74 క్రింద admit చేసుకున్నారు. అది త్వరగా చర్చకు వచ్చేట్లు చేస్తారా అన్న విషయం గురించి.... ...

Mr. Speaker :—If it is admitted it will be called.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : Alleged murder on 28-4-68 and unprovoked police firing on a mob causing death to innocent people on 12-4-68 in Dubbal village, Parkal taluk.

శ్రీ టి. పురుషోత్తమరావు :—అధ్యక్షా ! దుబ్బాల గ్రామంలో పోలీసు firing చేసిన విషయం మీద call attention యివ్వడం జరిగింది. అది జంగారెడ్డిగారి constituency. జంగారెడ్డిగారు అక్కడకుపోయి వచ్చారు. తరువాత జంగారెడ్డి గారు, లక్ష్మారెడ్డిగారు, నేను ఆ గ్రామానికి పోయి చూచి రావడం జరిగింది. అక్కడ యిద్దరు భూస్వాములకు వున్న తగాదాను పురస్కరించుకుని పోలీసువారు ఒక భూస్వామిని వెనుక వేసుకుని దౌర్జన్యం చేసి, అవసరం లేని పరిస్థితుల్లో, అక్కడ వున్నటువంటి జగన్నాధరెడ్డిగారి యింటి మీద, ఆయన లేని సమయంలో, ఆయన భార్య, పిల్లలు వున్న సమయంలో, తలుపు కొట్టి యింట్లో నుంచి వెళ్ళగొట్టి, చాలా దౌర్జన్యం చేసి ఆ గ్రామంలో ఒక భయానకమైన పరిస్థితి కలుగజేసారు. అంతే కాకుండా పోలీసువారు విపరీతంగా త్రాగి వారు ఏమి చేస్తున్నారో తెలుసుకోలేని పరిస్థితిలో ఊరంతా భయానకరమైన పరిస్థితి కల్పించి, firing చేసియిద్దరు మనుష్యులను చంపారు. దానిని కప్పిపుచ్చుకొనడానికి అక్కడ వున్నటువంటి గ్రామస్తులు మామీద దౌర్జన్యం చేస్తే చేసామని చెప్పారు. ఇది అంతా అబద్ధం. అక్కడ వున్నటువంటి R. D. O. enquire చేసి యిచ్చిన report కూడా అబద్ధంపైనే ఆధారం చేసుకుని చేయడం జరిగింది. దాని తరువాత ఒక murder case జరిగింది. ఆ గ్రామంలో ఈ పరిస్థితి రావడానికి కారణం పోలీసువారు అక్కడ చేసినటువంటి దౌర్జన్యంవల్లనే జరిగింది. అయినప్పటికి S. P గాని, లేకపోతే మరిఎవరైనాగాని అక్కడ వున్నటువంటి Sub-Inspector ను suspend చేయడంగాని జరుగలేదు. ప్రశాంతంగా వున్నటువంటి గ్రామం మీదకు ముగ్గురు సబ్-యినస్పెక్టర్లు, Reserve Police సివిల్ పోలీసు కలసి ప్రక్కన వున్నటువంటి గ్రామంలో ఒక రోజు ముందు Camp వేసి, రాత్రి బాగా వి. త్రాగి, ఒక meeting చేసుకుని, ఏ విధంగా ఆ గ్రామంలో భయానకమయిన

పరిస్థితి కల్పించాలి అని, ఒక హాస్పిటలుని వెంట వేసుకొనివానికి చేసినటువంటి ఉన్నాగాన్ని పురస్కరించుకొని యీ విధంగా చేయడం చాలా అన్యాయం. ఈ పరిస్థితుల్లో, యిప్పుడు జంగారెడ్డిగారు లేరు, వుంటే వారు యింకా వివరంగా చెప్పి వుండేవారు. గాబట్టినేను యీ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

(Dr. T. S. Murthy in the Chair)

Sri V. B. Raju :—Sir, there is a land dispute between one Sri Jagannadha Reddy and the other Sri Kalva Prathapa Reddy. Sri Jagannadha Reddy was trying to drive out from the village by force and to achieve this objective Sri Jagannadha Reddy and his followers on 7-4-68 forcibly drove out these pairs of bullocks and also the Head Farm servant from the House. సరే అవి అన్నీ వున్నాయనుకోండి. ఆయన బాధ పడుతూ వచ్చాడు. Then Ram Reddy the Manager and head farm servant of Sri Prathapa Reddy made a complaint in Magulapalli Police Station on 8-7-1968. ఆ complaint మీద, ఆ Police Sub-Inspector వచ్చి ఆ ఊళ్ళలో విచారించినాడు. ఆ ఊళ్ళో tension చాల యెక్కువగా వుంది. ఆ ఊరంతా రెండు భాగాలుగా అయి ఒకరితో ఒకరు సంఘర్షించడానికి ప్రయత్నం జరుగుతున్నది. The Sub-Inspector, Magulapalli sent a report and requisition for armed reserve and also obtained orders under Sec. 144 Cr.P.C. from the Taluk Magistrate prohibiting carrying of leathal weapons, ఆ formalities అన్నీ పూర్తి చేసుకున్నాడు. తరువాత ఆ ఊరిలో armed reserve వచ్చింది. On 12-4-68 the Sub-Inspector of Magulapalli himself assisted by another Sub-Inspector went at about 8 A.M. They saw about 60 to 70 villagers holding sticks on the House top of Prathapa Reddy.

శ్రీ టి. పురుషోత్తమరావు :— ఒక్క విషయం. అక్కడ జరిగినటువంటి విషయం Law Minister, K. V. నారాయణరెడ్డిగారు చూచి వచ్చారు. ఆయన చెప్పిన వాస్తవాన్ని బట్టి మీరు దాని విషయం ఏమిటో తెలుసుకోవచ్చు. కాని ముఖ్యంగా జరిగిందేమంటే ఏమీ సంబంధం లేని హరిజనుడు, ఆ గ్రామానికి 2 ఫర్లాంగులు దూరంలో వున్న 75 సంవత్సరాల హరిజనుడు ఆ firing లో చచ్చిపోయాడు. అదే ప్రకారంగా అతని యింటి ప్రక్కన విల్చుని వుంటే ఒక వడ్లామెను........

శ్రీ వి. బి. రాజు . — నిజమేనండి.

శ్రీ టి. పురుషోత్తమరావు :— అసలు incident కు సంబంధం లేదండి. K. V. Narayana Reddy గారిని అడగండి కావాలంటే.

శ్రీ వి. బి. రాజు :— పోలీసులు ఏమిచెప్పారంటే — వాళ్ళ యిద్దరి తగాదాల్లో వూళ్లో పెద్ద looting జరగడం యిళ్లను చుట్టుముట్టి, attack చేసి చంపాలని ప్రయత్నంచేస్తూన్న సమయంలో పోలీసులు లాటీచార్జీచేసినా పోలేదు........

శ్రీ టి. పురుషోత్తమరావు :—వారు యిచ్చిన రిపోర్టు ఆధారం చేసుకుని చెబుతున్నారు. అందుకే cabinet లోనే వున్న శ్రీ కె. వి. నారాయణరెడ్డిగారు ఆ గ్రామానికి పోయి వచ్చారు. వారినడగండి. వారుచెబితే అర్థం అవుతుంది.

Sri V. B. Raju :—The Sub-Divisional Magistrate is enquiring into the incident and his report is awaited.

Mr. Chairman.—Mr. Purushotham Rao is depending on Mr. Janga Reddy's report and the Minister is depending on Mr. Narayana Reddys's. Both seem to be second-hand.

Sri T. Purushotham Rao :—I have visited that village, Sir.

Mr. Chairman.—I think he has already said what he wanted to say. You may say what you have to say.

Sri V. B. Raju :—It is said that when the mob did not respond to the request of Police to disperse and when they were defiant in attacking the house and injure the persons who were actually hiding in the House, the police had to open fire and then the death has taken place. Anyhow, the matter is being enquired into by the Sub-Divisional Magistrate and the report is awaited.

re : Alleged atrocities being committed by the Communists and consequent destruction of Mango Trees and the feeling of insecurity prevalent among the Villagers, in certain parts of Khammam District.

శ్రీ కె. శాంతయ్య (పాలేరు) :—అధ్యక్షా, యిటీవల ఖమ్మం తాలూకాలో రోజు రోజుకు కమ్యూనిస్టుల దౌర్జన్యాలు మితిమీరి పోతున్నాయి. 13-6-68వ తేదీన వెంకటాయపాలానికి సమీపంలో వున్న కమ్యూనిస్టు నాయకులు బొడ్డుపల్లి పుల్లయ్య, లింగా వెంకయ్య, కమ్మ సీతయ్య నాయకత్వంలో బడేటి వెంకటప్పయ్య, చలపతిగార్ల మామిడిచెట్లు కొట్టివేశారు పోలీసులు వచ్చి, పంచనామా చేసిన తరువాత ఆ మామిడి చెట్లను పోలీసుల సహాయంతో 20 బండ్లువచ్చి ఆ కొట్టిన కర్రను గ్రామాలకు తీసుకురావడానికి వెళ్లినప్పుడు చుట్టుప్రక్కల నుంచి వందలజనం కర్రలు బరిసెలు, ఒడిసెలలను తీసుకుని ఆ బండ్లమీద దాడిచేశారు. ఒడిసెలతో రాళ్లు వేసినప్పుడు పోలీసులు అక్కడవుండి కూడా ఏమీ చేయలేకపోయారు 20 బండ్లలోనూ 13 బండ్లను చిత్తుచిత్తుగా విరుగగొట్టి, వాటిని బొల్తాపడేసి, ఎడ్లను చితకగొట్టి అక్కడకు వచ్చిన రైతులనందర్నీ నానాబూతులతో తిడుతూవుంటే పోలీసులు ఏమీ చేయలేక పోయారు. ఆ విధంగా చేసి 5 బండ్లను అంతులేకుండా తోలుకుపోయారు. ఇంత వరకు వారు గ్రామాలలో వుండకుండా అడవులలో నివాసం ఏర్పాటుచేసుకుని రాత్రిళ్లు వారికి తక్కువగా వున్న గ్రామాలమీద నానాహంగామా చేస్తున్నారు. అంతేకాదు. 23-3-68వ తేదీన కూడా కమ్మ సీతయ్యగారి 20 ఎకరాల మామిడితోటను నరికివేశారు. 26-3-68వ తేదీన తేపా సీతయ్యగారి వ్యవసాయం మంగాపురంలో వుండే అక్కడ వున్న 70 ఎకరాల వరిగడ్డి వాములకు నిప్పు అంటించి.

అక్కడప్పుడే పశువుల కొట్టాలను కూడా తగులబెట్టారు. అంతటితో ఆగకుండా 2–7–68వ తేదీన వెంకటాయపురం గ్రామవాసులు పనులు చేసుకుంటూ వుంటుండగా కొత్తగూడెం చెరువు లోపటులో కమ్యూనిస్టులు గొండి గొట్టుముక్కల పుల్లయ్య, గొట్టుపల్లి సత్యనారాయణ, మద్దిపాటి కిషన్‌రావు, మద్దిపాటి శ్రీనివాసరావు, గుర్రం వీరయ్య, మైకేలు మొదలగు కమ్యూనిస్టు గుండాలు కర్రలు, బరిసెలు, బరిసెలు, తుపాకులు, రాళ్ళు తీసుకుని వెంకటాయపురం పైన ఆ గ్రామంమీద గుంపుగా దాడిచేస్తే, వారంతా పారిపోతే గంగారపు జగన్మోహనరావు, గంగారపు రత్నాకరరావు వాళ్లో యిద్దరూ దొరికారు. వారిద్దరినీ నానాచిత్రహింసలుపెట్టి, గొడ్డలితో తలమీద బలమైన దెబ్బలుకొట్టి, బరిసెతో పొడిచి, బండమీద పడవేసి పెద్దబండతో కొడితే కాలు మూడు ముక్కలై పోయింది. అదేవిధంగా రత్నాకరరావు రెండుకాళ్లనూ బండలతో విరగగొట్టారు. బరిసెతో నెత్తిమీద పొడిస్తే వెంట్రుకమీదుగా గొంతుక పైకి వచ్చింది. రక్తంతో తడిసి పడిపోయిన వారిద్దరినీ చచ్చిపోయినారని అనుకొని విడిచిపెట్టి వెళ్లిపోయారు. ప్రక్కనేవున్న గ్రామంలో పోలీసు క్యాంపు వుంది. అక్కడి నుండి పోలీసులు వస్తారనే భయంతో వారు పారిపోయారు. వారికి చిక్కకుండా పారిపోయిన మిగిలినవారు ఈ విషయం పోలీసులకు చెప్పగా పోలీసులువచ్చి రత్నాకరరావునీ, జగన్మోహనరావునూ ఖమ్మం ఆస్పత్రిలో చేర్చారు. రత్నాకరరావు పరిస్థితి చాలా ఆందోళనకరంగా వుంది. ఆయన మరణ వాఙ్మూలం తీసుకోవడంకూడా జరిగింది. అంతేకాదు ఆ చుట్టుప్రక్కల వుండే గ్రామాలలో రైతులు పైర్లు వేసుకోవడానికి తెచ్చుకున్న విత్తనాలు దక్కకుండానూ, రైతులు పొలాలు దున్నకుండాను చేసి అరాచక కార్యక్రమాలు చేస్తున్నారు. ఇట్లా చేస్తూకూడా, అక్కడవుండే కాంగ్రెసు నాయకులు ఏమి చేయకపోయినా వారిమీద కొన్ని అబద్ధపు ప్రచారాలు ఈ house లో కమ్యూనిస్టు నాయకులు చేస్తున్నారు. నేను వారితో ఛాలెంజి చేస్తున్నాను. ఒక కమిటీ వేసి ఎంక్వయిరీ చేయమనండి. ఏ పార్టీకి చెందినవారు వుండకుండా జుడీషియల్ యెంక్వయిరీ పెట్టించి ఎవరు తప్పుచేస్తున్నారు. ఎవరి విద్రోహం గ్రామాలలో చెలరేగుతుంది, ఎవరు ఈ హత్యలకు కారణం? ఏ పార్టీ నాయకులు ఈ హత్యలన్నీ చేయిస్తున్నారు అనే విషయాలు తెల్పుకోవాలి మేము సిద్ధంగా వున్నాం. అబద్ధపు ప్రచారంచేసి అభాండాలువేస్తే అది న్యాయం కాదు. దీని వెనుక యెవరు వున్నారో దీన్ని యెవరు చేయిస్తున్నారో అది మాకు బాగా తెలుసు. అక్కడ గ్రామాలలో ఈ అరాచకాలను ప్రోత్సహించే నాయకులుకూడా వున్నారు. అటువంటి నాయకులు ఏ పార్టీకి చెందినవారైనాసరే అటువంటివారిమీద వెంటనే ప్రభుత్వంవారు చర్యతీసుకోవాలి. Law and Order సక్రమంగా జరక్కపోతే అక్కడ వుండే ప్రజలకు రక్షణ వుండదు. ఈ అరాచకాలు చేసేవారు అడవులలో వుండి యింతవరకు పట్టుబడలేదు వారిని వెంటనే అరెస్టుచేసి యిటువంటి దోపిడీ కార్యాలు చేయకుండా గ్రామాలలోని ప్రజానీకం ప్రశాంతంగా బ్రతికేట్లు చేయాలని నేను మనవిచేస్తున్నాను. వీరంతా ప్రజానాయకులమని

కార్మిక నాయకులమనీ, కర్షక నాయకులమనీ చెప్పుకుంటూ ఆ కార్మిక కర్షకులను నానా భీభత్సం,గాలు చేస్తున్నారు. అటువంటి కార్యక్రమాలు జరక్కుండా నిరోధించమని ప్రభుత్వంవారిని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి (అనంతపురం) :—అధ్యక్షా, వారు చాలా సుదీర్ఘమైన ఉపన్యాసం చేశారు. ఇది మాకు సంబంధించిన విషయం గనుక నేను ఒక మాట చెప్పదలచుకున్నాను. ఖమ్మం జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా ఎవరెవరు ఎన్ని వూళ్లలో ఎంతమందిని చంపినదీ, ఎంతమందిని హింసలకు గురిచేసినదీ, ఎన్ని వూళ్లు తగులబెట్టిందీ, తెలుసుకోవడంకోసం కాంగ్రెసు గవర్నమెంటుకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. Are you prepared for impartial enquiry? అని. దానికిమాత్రం వారు అంగీకరించరుకాని యిక్కడకువచ్చి చాలా అహింసావాదులుగా, సత్యమే మూర్తీభవించినట్లుగా ఉపన్యాసాలు యిచ్చినంతమాత్రాన నిజంబయటపడకపోదు. నేను పదేపదే అడుగుతున్నాను. Are the Government prepared in this Khammam district itself for an impartial enquiry into the incidents which have been taking place continuously for so many years? Are they prepared for that? Let the Government come out and say, yes. I am prepared for it. Let them not go on talking in such reckless language when goondaism is perpetrated by them and reaction takes place on the other side. (Sri P. Goverdhan Reddy tried to interrupt) I know Khammam taluk and I have been visiting that taluk. It is a place where there is largest amount of goondaism taking place from the Congress side. Are the Government prepared for the impartial enquiry? (interruptions).

(Sri P. Goverdhan Reddy rose in his seat)

Mr. Chairman :—Mr. Goverdhan Reddy, will please sit down. If this is going on like this and every day in every Call Attention if it goes on and if it is going to be converted into a sort of * * * * I will have to adjourn the House. As far as I am concerned I will not be able to control it. I am sorry to say that.

(Sri C. V. K. Rao rose in his seat).

Mr. Chairman :—Please sit down. I am not giving any chance to speak. Hon. Minister will please reply.

Sri C. V. K. Rao :—The word * * * * may kindly be expunged.

Mr. Chairman :—You are not going to dictate me as to what has to be expunged and what is not. You can put a resolution to that effect. You are forcing me to say such things.

Sri C. V. K. Rao :—Mr. Chairman Sir, the honour of the House will be reflected if it goes on record like that. Is this House a * * * * Sir?

* * * Expunged as ordered by the Chair.

Mr. Chairman :—You are forcing me to say such things.

Sri C. V. K. Rao :—It is in your discretion to get it expunged. After all it is done by the slip of tongue.

Mr. Chairman :—All right. I do not mind this being expunged.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, 13-6-1968 తేదీన ఆరోజు రాత్రి ముత్తుగూడెం, పల్లిగూడెం, వెంకటయ్యపాలెం, ఈ గ్రామాలకు చెందిన కొంతమంది ప్రజలు ఒక మామిడితోట బడేటి చలపతి, వెంకటసుబ్బయ్యగారి మామిడితోటలో ప్రవేశించి తోటను పాడుచేశారు. దీనికి సంబంధించి ఖమ్మం పోలీసుస్టేషనులో దరఖాస్తు యివ్వబడింది. Case Register చేయబడింది. 45/68, 14 వ తేదీన. ఈ బడేటి చలపతి బండమీద వెళ్లుతూ ఉండగా 200 మంది పల్లెగూడెం, ముత్తుగూడెం గ్రామానికి చెందిన ప్రజలు ఆయుధాలు తీసుకొని పొడగల పుల్లయ్యవారి నాయకత్వంక్రింద వెళ్ళి........

శ్రీ టి. నాగిరెడ్డి :—ఆయుధాలు అంటే ఏమిటి?

Sri V B. Raju ;—Deadly weapons.

శ్రీ టి. నాగిరెడ్డి :—అయితే తుపాకులు ఎన్ని? rackets ఎన్ని చెబితే బాగుంటుంది. అన్నీ కల్పించి చెప్పండి!

శ్రీ వి. బి. రాజు :—Notice యిస్తే ఆ details తెప్పిస్తాను.

శ్రీ టి. నాగిరెడ్డి :—Notice వారే యిచ్చారుకదా. He cannot go on telling things which are very vague. Let him be clear.

శ్రీ వి. బి. రాజు :—ఇప్పటివరకు మాటలు ఆయుధాలు అండి. సరె, వారిమీద దాడిచేశారు. ఈ పొడగల పుల్లయ్య ఎవరైంది యిప్పుడు statement చెప్పలేదు. ఈ information రాజకీయ పార్టీలకు సంబంధించిరాదు. పోలీసుదగ్గరనుంచి వచ్చిన information. అది కాంగ్రెసు అయితేనేమి, కమ్యూనిస్టు అయితేనేమి. It is a question of law and order.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఇంత information ఉన్నదని ఈ దినం వింటున్నాము.

Sri V. B. Raju :—Sir, I want the protection from both the sides.

Mr. Chairman :—I want to tell the House that if this goes on like this, I will have to call the next Call Attention Motion and stop discussion altogether on this. Either allow him to make an uninterrupted statement or allow me to go to the next Call Attention Motion.

Sri V. B. Raju :—Shall I read from the beginning ?

Mr. Chairman :—He may start from where he left.

Sri V. B. Raju :—The complainant and others fled away from the scene. An armed Reserve Party which was escorting the convoy apprehended danger by the crowd and fired two blank rounds in the air with the result the crowd dispersed. A few carts were damaged and five others were taken away. The carts which were taken away were recovered. Two accused have been arrested and the rest are absconding. A case in this regard was egistered in both the cases in Crime Presecution No 46/68 under Sec. 395 I. P. C. Investigation is completed and charge-sheets are filed on 6-7-1968. Raids on the probable hide-outs of the accused are being conducted regularly. Strenuous efforts to apprehend the remaining accused are being made. Pickets at Venkatayapalem and Muthugudem have been posted. The situation is under control.

re : RELEASING OF WATER TO H. L. C. CANALS FROM PENAKACHARLA PROJECT, ANANTAPUR DISTRICT.

శ్రీ కె. సి. శ్రీరంగయ్యసెట్టి :--అధ్యక్షా, ఈ Mid-Pemmor Project పైన ఎండకాలం పంటకు ఈ High level canal గాని, Low level canal గాని యిదివరకు నీళ్ళు ఇవ్వలేదు. మరి యిప్పుడు చూస్తే ఏమో, ఇప్పుడుకూడా ఇంత వరకు నీళ్ళు వచ్చే అవకాశం లేదు. మరి last time 30 వేల ఎకరాలకు నీళ్ళు ఉంటే 20 వేల ఎకరాలకు నీళ్ళు ఇచ్చి 10 వేల ఎకరాలకు నీళ్ళు నిలుపుదల చేశారు. అటువంటి పరిస్థితులలో మేము రైతులు Miuister గారి వద్దకువచ్చి చెప్పుకున్నాము. ఈ 10 వేల ఎకరాలకు నీళ్ళు యివ్వమని అడిగాము. వారికి దయ రాలేదు. ఆ ఉన్న 10 వేల ఎకరాలకు నీళ్ళు ఏమి చేశారని. 2 నెలల క్రితం, పెన్నార్ నదిలో వదలిపెట్టారు. ఆ పదివేల ఎకరాలకు వచ్చేనీళ్ళు వృధాగా లాభము లేకుండా పోయినాయి. ఇప్పుడు కనీసం నాట్లు వేసుకోడానికయినా అవకాశం వుండేది. కాబట్టి తుంగభద్రా ప్రాజెక్టు నుంచి ఈ Mid Penna Project కు త్వరగా నీళ్ళు వచ్చే సౌకర్యం కలుగజేసి High level canals లో, Low level canals లో నీళ్లు యివ్వకపోతే రైతులు చాలా కష్టపడతారు. కాబట్టి సత్వర చర్య తీసుకుని ఈ సౌకర్యము కలుగజేయవలెనని మనవిచేస్తున్నాను.

Sri V. B. Raju :—The storage in Mid Pennar Reservoir at Penkacherla is not sufficient and it is not therefore possible to feed channels from the Mid Pennar Bank unless and until Tungabhadra Project High Level Main Canal is opened at Tungabhadra Dam to supplement the storage in the Reservoir. Mid Pennar reservoir నుంచి నీరు వదలడానికి వీలులేదు. ఎంతవరకయితే తుంగభద్ర రిజర్వాయర్ నుంచి హైలెవెల్ కెనాల్‌కు నీరు వదలిపెట్టరో —The discharge of 2,300 cusecs envisaged under Stage I; 4,000 causes under Stage II of the Tungabhadra High Level canal can be let down into the canal only when the Tungabhadra Reservoir touches the level of 1,597 feet. తుంగభద్ర రిజర్వాయరులో 1,597 ఉంటేనేగాని యీ హైలెవెల్ కెనాల్‌లో నీరు వదలడానికి వీలులేదు. ఇందులోకూడ మొదటి స్టేజి 2,300 CF. per second వదలడానికి

సెకండ్ స్టేజీ 4,000 CF. per second వదలడానికి ప్రణాళిక ఉన్నది. The level of Tungabhadra Reservoir as on 15-6 1968 was 1,589.5 feet. 15-6-68 న తుంగభద్ర రిజర్వాయర్ యొక్క లెవెల్ 1,589 పైగా వున్నది. అయితే దీనిలోకి యీ నీరు 15 వ తేదినుంచి తగ్గుతూ తగ్గుతూ వచ్చింది. చీఫ్ ఇంజనీర్ 4-7-63 ని ఒక టెలిగ్రామ్ పంపారు. వెంటనే యీ నీరు వదలాలని, రిజర్వాయర్ 1,588 లెవెల్‌లో ఉన్నది. ఆ లెవెల్ చాలు, వెంటనే నీరు వదలాలని టెలిగ్రామ్ యిచ్చారు. బహూశా నీరు వదలిపెట్టి ఉంటారు వదలినట్లు వార్త వచ్చి ఉండవచ్చును. The Chief Engineer, Irrigation Branch, Tungabhadra Board has since issued instructions to the Executive Engineer, River Division, Tungabhadra Board to open Tungabhadra Project High Level canal starting with 300 cusecs and immediately with an increase of 1.0 cusecs per day upto 1,200 cusecs. ఇప్పుడు సెకండుకు 300 CF. వదిలితే, 100 cs. ఎక్కువ చేస్తే 1200 లెవెల్ వచ్చే వరకూ ఆ ప్రకారం నీరు వదిలిపెట్టవలసినదిగా తుంగభద్ర చీఫ్ ఇంజనీరుగారు తెలిపారని చెప్పారు. ఇంతవరకు నీరు వదిలి ఉంటారని ఆశిస్తున్నాను.

శ్రీ కె. సి. శ్రీరంగయ్యసెట్టి :— నేను అడిగేది అదికాదు. 10 వేల ఎకరాలకు పెన్నార్ నదిలో నీరు ఎందుకు వదిలారు? ఆ నీరు ఉంటే పైరులకు నారు పోసుకునే అవకాశం ఉంటుంది, ఇకముందు అటువంటి అన్యాయం జరుగకుండా కొంతవరకు నిలవ చేయడానికి ప్రభుత్వం ఆలోచించి సౌకర్యం కలుగజేయడానికి వీలు కలుగజేస్తారా?

శ్రీ వి. బి. రాజు :—అది Call attention notice లో అడగలేదు. దానికి వేరే short notice question వేయాలి.

శ్రీ కె. సి. శ్రీరంగయ్యసెట్టి :—ఆ నీరు ఉండియుంటే రైతులకు అవకాశం ఉండేది. ఇప్పుడు నీరు లేనందువల్ల యీ అవస్థ యేర్పడింది.

శ్రీ వి. బి. రాజు :— ఏదో కారణంవల్ల వదిలిపెట్టి ఉంటారు. వృధాగా వదిలిపెట్టి ఉండరు. (interruption). ఏ కారణంవల్లనో వదిలిపెట్టారు. ఇక ముందు అటువంటిది లేకుండ చూద్దాము.

re : Police-firing on Moharrum procession at Yellanur, Anantapur District on 9-4-63.

శ్రీ సి హెచ్. సుబ్బారాయుడు :—అధ్యక్షా, అనంతపురం జిల్లాలో తాడిపత్రి తాలూకా ఎల్లనూరుఫిర్కా గ్రామంలో 9-4-68 కి ఉండే మోహరం ఆఖరు రోజున యీ కాల్పులు జరిగాయి. ఒకరు చావడం, 4 గురుకు గుండుదెబ్బ తగలడం, 4 గురికి లాఠీఛార్జీ జరగడం జరిగింది. అది 7 వేల జనాభాగల గ్రామం. ఆ ఊరిలో 7 పీర్ల చావిళ్లు ఉన్నవి. 9-4-68 న ఉదయం ఆ 7 పీర్ల చావిళ్ల నుంచి మామూలుగా అనాధిగా వచ్చే ఆచారం ప్రకారం పోలీసు స్టేషన్‌కు ఎదురుగా ఉండే పబ్లిక్ రస్తాలో ముందు 40 అడుగులు పోయేకోట ద్వారము పోయి వచ్చే ఆచారము, అలవాటు.

ఆ రోజు కూడ అదే ప్రకారం మేళాలతో, తప్పెట్లతో. వాజ్యాలలో పోతూ వచ్చారు. పోలీసు స్టేషన్ దగ్గరకు వచ్చేటప్పటికి ఏ కారణం లేకుండా, గ్రామంలో హిందూ ముస్లిమ్ తగాదాలు లేకుండ. ఏమి గ్రామ కక్షలు లేకుండ ఉన్న సందర్భంలో, ఆప్రొసెషన్ ముందుకు వచ్చేటప్పటికి పోలీసు సబ్-ఇన్స్పెక్టరు ఆక్షేపణ చేశారు—మేళాలతో వెళ్ల కూడదు, తప్పెట్లు బాజాలు వాయించకూడదు అని ఆక్షేపణ చేశారు. అప్పుడు ప్రొసెషన్‌లో చాలమంది పెద్దలు ప్రాధేయపడి అడిగారు—ఇది అనాదినుంచి వచ్చే ఆచారం, అలవాటు. అని చెప్పినా ఆయన వినలేదు. వెనక తప్పెట్లు పగల గొట్టి, వాయించేవారిని పోలీసు స్టేషన్‌లో పెట్టారు. ఎంత చెప్పినా, సర్‌పంచ్ చెప్పినా వినలేదు. వారిని కూడ చెప్పు తీసుకొని, కొడతానికి వచ్చారు. మీద చెప్పు ఎత్తడం, మహమ్మదీయులు బాధపడతారు. అది అవమానంగా భావిస్తారు. వారి religious feelings wound చేసినట్లవుతుంది. చివరకు సాధ్యం గాక, ప్రొసెషన్ ముందుకు పోకుండ వాపసు తీసుకువెళ్లారు. మధ్యాహ్నం ఆ గ్రామంలో పెద్దలు ప్రెసిడెంటు వద్దకు వెళ్లి యీ విధంగా ప్రొద్దున జరిగిందని, ప్రమాదం జరిగింది, మీరు చెప్పడంవల్ల వాపసు వచ్చాము, యిక పీర్లను ఎత్తము, అక్కడే ఉంచి పోతాము అన్నారు. స్టేషన్‌లో రైటరు, హెడ్ కాన్‌స్టేబిల్ మహమ్మదీయులే. ఏమి చేద్దామని అడిగారు. సబ్-ఇన్స్పెక్టరును అడిగితే, ప్రొసెషన్ తీసుకు పోవచ్చును. సాయంత్రం కార్యక్రమము నిరాఘటంగా జరుపుకోవచ్చును. అంటే పీర్లు ఎత్తరు. పీర్ల పండగలో వేషాలు వేయడం, వినోదాలు జరుపుకోవడం ఆచారం ఉన్నది వేషాలు వేసుకొని స్నేహితులు వద్దకు వెళ్లి బక్షీస్ పుచ్చుకొనుట అలవాటు. అక్కడ పోలీసు స్టేషనకు ఎదురుగా స్థానికంగా ఉండే పోస్ట్‌మాస్టర్ ఉంటే ఆ ప్రైవేటు కాంపౌండులో వీరు వేషాలతో ఆడుతూ ఉండే సందర్భంలో, సబ్-ఇన్స్పెక్టర్ నిష్కారణంగా కల్పించుకున్నారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లలేదు ప్రొహిబిటరీ ఆర్డరు లేదు-ఎవరూ ఆక్షేపణ చేయడానికి ఆస్కారం లేదు. ఆ పరిస్థితులలో సబ్-ఇన్స్పెక్టర్ నిష్కారణంగా అక్కడ చూచేవారిపైన లాఠీచార్జి జరిపారు. ఇద్దరికి బలవత్తరమైన గాయాలు తగిలాయి ; రక్తం కారింది. ప్రెసిడెంటుగారు, ఇంకొకరు కమాల్ అనే ఆయన యింకా పెద్ద మనుషులు వెళ్లి passify చేయడానికి ప్రయత్నం చేశారు. కాని సబ్-ఇన్స్పెక్టరు స్టేషనులోకి వెళ్లి పోయి తుపాకు తీసుకువచ్చి పోయే మాబ్‌పైన కాల్చడం జరిగింది. జరగడంతో ఒక పెద్ద మనిషి చచ్చిపోయాడు. నబీసాబ్-కంచర పని చేసేవాడు-యితర గ్రామాల నుంచి మోహరం పండుగ చూడడానికి వచ్చినవారు—instantaneous గా చావడం జరిగింది. అదీ పోలీసు స్టేషనుకు ఎదురుగా. నలుగురికి తుపాకీ దెబ్బలు తగిలాయి. ఇది జరిగిన తరువాత స్థానిక సర్‌పంచ్ వెళ్లి వారికి ఫోన్ చేసి కలెక్టరుకు first information యిచ్చినారు—అర్ధరాత్రి—సర్కిల్ ఇన్స్పెక్టరు వచ్చినారు. రిజర్వు కాన్‌స్టేబిల్సు వచ్చారు తాడిపత్రి టౌన్ నుంచి వచ్చారు. Police-F.I.R. లో వ్రాసింది ఎట్లా ఉన్నదంటే—ఇక్కడ పైన గడియారం ఉన్నది, దానిని బయటనుంచి రాళ్లతో కొట్టారంటే సాధ్యం అవుతుందా। వారు F.I.R. లో వ్రాసింది—శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి పటాన్ని రాళ్లతో కొట్టారని—అది సాధ్యం అవుతుందా? వ్రాసిన

తరువాత Sub-Inspector, D.S.P. ఉదయం వచ్చారు. వారి సలహా ప్రకారం వారు చేసి ఉండేటటువంటి తప్పుడుతనాన్ని, అన్యాయాన్ని, ఘోరపాపాన్ని సమర్థించుకోడానికి 18 మందిపైన F I R. చూపించారు. ఈ గుంపు అంతా మారణాయుధాలతో పోలీసు స్టేషన్‌పై దాడి చేసినట్లు రాళ్ళు విసిరినట్లు, పైన పెట్టినటువంటి లాల్ బహదూర్ శాస్త్రి పటం పగలగొట్టినట్లు, ఆత్మరక్షణ కోసం కాల్చాము అని ఈ పన్నాగం అంతా పన్నారు. నేను ఈ సంఘటన జరిగినప్పుడు హైదరాబాద్‌లో ఉన్నాను. ఇది జరిగిన తరువాత గ్రామంలో ఉన్న వేలాది ప్రజలు గ్రామం విడిచిపెట్టి చెల్లాచెదరై యితర గ్రామాలకు వెళ్ళిపోయారు. నేను వెళ్ళి వారికి ధైర్యం కలుగజేసి తిరిగి వచ్చాను. ఈ విషయం అంతా స్థానికంగా ఉండేటటువంటి డి.ఎస్.పి. గారికి, సర్కిల్ ఇనస్పెక్టరుగారికి జిల్లా సూపరింటెంట్‌గారికి చెప్పాము. ఇంతే కాదు. అనంతపురం జిల్లానుండి 13 మంది శాసన సభ్యులము 18-4-68 తేదిన చీఫ్ మినిష్టర్‌గారికి, పోలీసు చెపుతూ ఉండేదంతా తప్పు, అబద్ధము అన్యాయము, దీనిమీద judiciary enquiry జరపమని representation యిచ్చాము. తదుపరి జిల్లా మేజిస్ట్రేట్‌గారు విచారణ జరిపారు. జరిపిన తరువాత ఈనాటికి ఏమి చేశారు అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. నిష్కారణంగా ఒక మనిషిని చంపడమే కాకుండా నలుగురికి దెబ్బలు తగలడమే కాకుండా Hindu, Muslims కు సంబంధించిన విషయంగా, అందులో చూపబడుతున్నది. ప్రభుత్వం ఏమి చేసినదని చీఫ్ మినిష్టర్ గారి దృష్టికి అనంతపురం వచ్చినప్పుడు 27-4-68 వ తారీఖున తీసుకు వచ్చాను. సబ్-ఇనస్పెక్టరుగారిని మార్పు చేయడం తప్ప యింతవరకు ఏమిచేశారు? 20 మందిమీద 144, 148 యింకా 8 సెక్షన్‌ల క్రింద కేసుపెట్టారు. నేను ఒక్కటే వారిని కోరేది. చివరకు జిల్లా మేజిస్ట్రేటుగారు ఏమిచెప్పారు? ఇది న్యాయంఅని సమర్థించారా? లేకపోయినట్లయితే సబ్-ఇనస్పెక్టర్‌గారు, పోలీసు డిపార్టుమెంటువారు చేసినది అన్యాయంఅని చెప్పారా? దయచేసి అది బైటపెట్టండి. ఇప్పటికైనా జిల్లా మేజిస్ట్రేట్‌గారిని అడిగి నిజంగా అక్కడ ఉండే ప్రజలు పోలీసు స్టేషన్‌పై దాడిచేసి సబ్ ఇనస్పెక్టర్‌ను, constable ను కొట్టడానికి పోయినట్లయితే case పెట్టండి. ఇంకా ఏపనిచేసినా సంతోషిస్తాను. అంతేకాని, దీనిని ఉపేక్ష చేయడంతో, యింతవరకు ఏచర్యతీసుకోని కారణంచేత పోలీసురాజ్యం అని నిర్ధారణగా చెప్పవలసి వస్తున్నది. ఎందుకంటే ఏ కారణంచేతకూడ ఈ సంఘటన జరగవలసిన అవసరం అక్కడలేదు. పోలీసు Sub-Inspector జోక్యంచేసుకోవలసిన అవసరం లేదు. కనుక దీనిపైన మంత్రిగారు యిప్పటికైనా చర్యతీసుకొని జిల్లా మేజిస్ట్రేట్ గారిని, Officers ని అందరిని విచారించి న్యాయం కలుగజేయాలి. 20 మందిమీద case పెట్టడం అన్యాయం. అటువంటి Sub-Inspector ఎందుకు? ఇంకో Instant కూడ ఈ సందర్భంలో చెప్తాను. ఈ మధ్య Hindi agitation జరిగింది. తాడిపత్రిలో High School, Elementary School పిల్లలు agitation చేస్తూ వచ్చారు. ఇదే Sub-Inspector అక్కడ వాళ్ళను కాల్చడానికి ప్రయత్నించారు.

మిస్టర్ ఛైర్‌మన్ :—మొహరం ప్రొసెషన్ గురించి చెపుతున్నారు. దానిని గురించి యింకా చెప్పేవారు వున్నారు.

శ్రీ సి.హెచ్. సుబ్బారాయుడు :—స్థానికంగా ఉండేమనిషిని. అక్కడ సంఘటనను చూసినవాడిని. వారి ప్రవర్తనంతా నాకుతెలుసు. అక్కడ చంటిపిల్లలను కాల్చడానికి పోయినారు. పోలీస్ సబ్ఇన్‌స్పెక్టర్ పిచ్చివాడుఅయితే తప్ప ఏకారణం లేకుండా కాలుస్తారా అనే ప్రశ్నవస్తుంది మీద్వారా వారికి మనవిచేసేది ఒక్కటే. వారి పాతప్రవర్తన చూడండి. ఆయన ఒక exempted man. పిచ్చివాడు. అంతకు ముందు పామిడిలో ఏమిచేశాడు తాడిపత్రిలో ఏమిచేశాడు. ఇతర సంఘటనలలో ఏమిచేశాడు? ఆమనిషి మనస్తత్వం ఏమిటి అనేది ఆలోచించినట్లయితే అర్థంఔతుంది. ఇంతకుముందు ఒక call attention motion అదే Sub-Inspector పైన కె. సి. రంగయ్యచెట్టిగారు తీసుకురావడం జరిగింది. మంత్రిగారిని కోరేది యిప్పటి కయినా న్యాయాన్ని చేయండి. లేకపోయినట్లయితే యిది పోలీసురాజ్యంగా ఉంటుంది. కాంగ్రెసు రాజ్యం అనిపించుకోదు. మాకందరికీ తలవంపులుగా వున్నది.

శ్రీ కె. సి. శ్రీరంగయ్యసెట్టి :—అధ్యక్షా: ఈ సబ్-ఇన్‌స్పెక్టర్ యొక్క చర్య, యింత దారుణమైన హత్యలు జరగడానికి కారణం ప్రభుత్వంయొక్క లోపమే. పామిడిలో ఆయన చేసిన చర్య, ఆయన చేసిన దుండగాలను నేను ప్రభుత్వంవారికి పోయిన అసెంబ్లీ సమావేశంలో తెలిపాను. దానికి reply ఏమియిచ్చారు? Enquiry జరిపారు. శాసనసభ్యులదే తప్పుఅన్నారు. నాకు తెలియకుండానే enquiry జరిగింది. మళ్ళీ జరపమని యిచ్చాను. ఇంతవరకు దానిపైన action తీసుకోకుండా వదలి పెట్టినందుకే యిటువంటి దారుణహత్యలకు కారణం అయిపోయింది. అటువంటి Sub-Inspectors చేస్తున్నటువంటి దుండగాలను అరికట్టకపోతే ప్రభుత్వం ఏమిఅని అర్థం ప్రజలలో చెప్పడానికే భయంగావున్నది. ఇటువంటి Sub Inspector ను చూసి ఆ గ్రామాలలో ఉండే ప్రజలు భయపడి వేరేగ్రామాలకు పోవలసినంత పరిస్థితి ఏర్పడుతున్నది. ఈ దినానికి యిటువంటి దారుణహత్యలు జరగడానికి కారణం మనలోపమే. ఈ లోపాన్ని సవరించకుంటే అంతవరకు పోవడానికి అవకాశం లేకుండా పోయేది. ప్రభుత్వంవారు దీనిపైన చర్యతీసుకొని ఏమిచేస్తున్నారు, ఏమి చేశారు అనే విషయమే మాదృష్టికి యింతవరకు రాలేదు. మొదటికేసే దృష్టికి రాకపోయినప్పుడు ఈ కేసు ఏమిజరుగుతుందో ఏమోననే భయాందోళన మాలో బయలుదేరుతున్నది. కాబట్టి మంత్రిగారు తక్షణచర్య తీసుకొని ఏమిచేశారు ఏమి చేయబోతున్నారు అనేది మాకు తెలియజేయవలెనని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఇది చాల విషాద సంఘటన. హిందు ముస్లిం తగాదా కాదు. దేవాలయం దగరకు పోతున్నది లేదు. మసీదు దగ్గరకు పోతున్నదిలేదు. క్రిస్టియన్ చర్చికి పోతున్నది లేదు. పోలీసు స్టేషన్ ముందుగా పోతూఉంటే పోలీసేదేముళ్ళు అయిపోయారేమో మాకు తెలియలేదు. ఇక్కడ నేను దేముడివి ఉంటే మీరు అక్కడికి ఎందుకు పోతున్నారు అనేటట్లయితే ఆయనకే దండం పెట్టేవాళ్ళము, కొబ్బరికాయలన్నీ ఆయనకో లేక ఆయన తలకాయకో కొట్టివచ్చే వాళ్ళము. ఈ నిరంకుశత్వం చాల విపర్యాసంగా ఉన్నది. వారు దారిన పోవడానికి వీలులేదు. నేను అక్కడ కూర్చున్నాను ఆపేయమంటే— ప్రభుత్వం

ఏమి చేస్తున్నది. పోలీసుయొక్క నిరంకుశత్వానికి యిది ఒక ప్రతిబింబం అని చెపుతున్నాను, ఈ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి వాటిలో యివ్వాళ కాంగ్రెసు పెద్దలంతా కళ్ళారా చూసిన తరువాత అనుభవిస్తున్నది బయటికి చెప్పినప్పుడు నేను వారికి ఒకటే మనవిచేస్తున్నాను. వారు చూడనటువంటివి యిట్లాంటివి చాల ఉన్నాయి. ఇది చూసి బైట పెట్టినందుకు అభినందనలు చెపుతున్నాను. కలెక్టరుగారు విచారణ చేశారన్నారు. పోలీసుకు ఎప్పుడూ అలవాటు ఉన్నది. ముందుపోయేది తప్పు చేసేది. అక్కడనుంచి వచ్చేది. నీవు ఏమీచేతకానివాడివిరా, provocation case పెట్టలేదా అని చెప్పేది report వ్రాసేది. మార్కాపురంలో షూటింగ్ జరిగిన మరురోజు నేను ఓబులరెడ్డి గారు తెల్లవారేటప్పటికి వెళ్ళి మాట్లాడితే అప్పుడు కూర్చొని report వ్రాస్తున్నారు. ఇది ఒక habit అయిపోయింది, దీనికి కారణం పైన ఉన్నటువంటి ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం. దానిమీద లెక్క లేకుండా పోవడం. Police కు free hand యివ్వడం జరుగుతున్నది. ఇది serious గా ఆలోచన చేసి అతనిని dismiss చేయడానికి ముందు suspend చేయాలి. తరువాత దానిమీద విచారణ చేయాలి. ప్రజలందరిని పిలిపించాలి, ప్రజలకు ఆత్మ విశ్వాసం కలిగించే పని ఏమిచేస్తారో అది చేయాలి. Peace and order maintain చేయాలని ప్రభుత్వాన్ని అర్థిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామచంద్రారెడ్డి (నల్లమడ) :— అధ్యక్షా. ఈ నోటీసులో ఉండే విషయాన్ని గురించి ఆలోచించేటప్పుడు ఒక విషయాన్ని ప్రభుత్వం దీర్ఘంగా ఆలోచించాలి. ఇంతకుముందు వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు యిది గ్రామ కక్షలకు, మతోన్మాదానికి రాజకీయ పార్టీలకు సంబంధించి జరిగినటువంటి విషయంకాదు. ఎందుకంటె ఆగ్రామంలో హిందువులు ముస్లింలు చాల కలిసికట్టుగా ఐక్యమత్యంతో మొహరం పండుగ జరుపుకొనే సందర్భంలో పోలీసువారు చేసే excess గురించి ప్రభుత్వం చులకన భావంతో పోలీసువారు పంపేసిఉండే ఒక report ను అసెంబ్లిలో చదివినంత మాత్రాన ఏమి ప్రయోజనంలేదు. ఒకరు చనిపోయి నలుగురికి గుండు దెబ్బ తగిలిన ఈ సందర్భంలో ఆ పోలీసు అధికారిపైన ఎలాంటి చర్యలేకుండా దీనికి బాధ్యులైన వారిని అదే విధంగా ఉంచుతూ, ఈ విధంగా దెబ్బలు తగిలిన 20 మంది పైన case పెట్టడం సంభవించినది అంటే నిజంగా పోలీసులు రక్షక భటులా భక్షక భటులా అని ప్రజలలో సందేహం కలుగుతున్నది. ఈ విషయాన్ని చులకనగా విస్మరించకుండా ప్రభుత్వం వెంటనే ఆ బాధితులపై, దెబ్బలు తిన్నవారిపై ఉన్న కేసులను ఉపసంహరించుకొని అందుకు కారణభూతులైన పోలీసువారిపై చర్యతీసుకోడానికి నిష్పాక్షికమైన enquiry జరిపి వీరిపైన సక్రమమైన చర్య తీసుకుంటే తప్ప యిది పోలీసు రాజ్యంకాదు. కాంగ్రెసు ప్రభుత్వము అని అనిపించుకోదు, అందువలన మంత్రిగారు statement చదివి, తమ కర్తవ్యం నెరవేర్చుకున్నట్లుగా భావించకుండా, దీనిపై నిశితమైన ఎంక్వయిరీ జరిపించడానికి పూనుకొని అక్కడవున్న cases వుపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, సభ్యులు తమ అభిప్రాయాన్ని తీవ్రంగా తెలియజేశారు. ఈ విషయంలో ప్రభుత్వం కూడా సీరియస్‌గానే విచారణ జరిపించింది. నేను క్లుప్తంగా statement చేస్తాను. —''

On the morning of 9th April, 1968 about 200 persons took out a procession in connection with Moharrum at Yellanuru village. When the processionists reached Yellanur police station, the Sub-Inspector of Police asked them not to play music and create disturbance before the police station. The crowd rejected the objection of the Sub-Inspector of Police, but some elders intervened and pacified them at that moment. Again, in the evening on the same day when a big procession with beating of drums, band, etc., passed the police station, the Sub-Inspector of Police objected to the processionists creating a disturbance. They did not heed the advice of the Sub-Inspector and continued noisy merry-making. They also attacked the police personnel challenging them. The police made a lathi-charge to disperse the crowd. The mob became more unruly and pelted stones on the policemen as a result of which the Sub-Inspector and 2 constables were injured. As the situation got out of control the police fired two blank rounds after giving due warning. The blank firing proved ineffective. So the police fired 5 rounds of live ammunition. Due to this one person died and three others were injured. That is the narration given.

Sir, now I am giving you the other part of it. The Sub-Divisional Magistrate, Anantapur, who conducted the enquiry into this incident has held that recourse to opening of fire by police could have been avoided if they exhibited some patience and tact. That is the finding of the Sub-Divisional Magistrate.

Sir, the Government has asked the Inspector General of Police to take severe departmental action against the Sub-Inspector of Police. In the context of this, further enquiry may not be necessary.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—పోలీసు స్టేషన్ ముందు వాయించకూడదనే నిబంధన ఏమైనా వున్నదా ?

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట) :—అధ్యక్షా, ఇందులో ముఖ్యమైన ఆపాదన ఒకటి వున్నది. ఇద్దరికో ముగ్గురికో, తగాదా వస్తే జరిగిన సంఘటనేమీ కాదిది. పోలీసు స్టేషన్ దగ్గర వాయిద్యాలు వాయించవద్దు ; మాకు disturbance అవుతుంది' అనేది కారణం. ఆ తరువాత police వారు fire open చేశారు. ఒక మనిషి చనిపోయాడు. ఇది ప్రజలకూ, Police Department కూ సంబంధించిన విషయం. అందులో ఒక మనిషి చనిపోయాడు. ఎంక్వయిరీ జరిగిన పద్ధతి చూస్తే మనిషి ప్రాణాన్ని యాగగానో, దోమగానో తీసుకున్నట్లుగా వున్నది తప్ప దానికి విలువ వున్నదనిగాని. అసలు మనిషి ప్రాణానికి విలువ వున్నదనేగాని ఏమీ అనిపించినట్లు కూడా లేదు వీరికి. ఆ విషయం యీ ఎంక్వయిరీని చూస్తే స్పష్టంగా తెలుస్తుంది. ఈ సీరియస్ యిన్సిడెంట్ కాంగ్రెసువారే ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. వారికి కావలసినది నిష్పాక్షికమైన జుడిషియల్ ఎంక్వయిరీ. దీనికి కారణభూతులైన

వారిని శిక్షించాలని బాధ్యత తీసుకుని, కష్టపడి వారి దృష్టికి తీసుకువస్తే—యీ రోజు వరకూ తాపీగా వుంటూ చాలా కాజువల్‌గా పోలీసువారు చేసిన యీ హత్యలో పోలీసువారినే ఎంక్వయిరీ చేయమని చెప్పడం—ఒక మనిషి చచ్చాడనీ, మనిషి ప్రాణానికి విలువ వున్నదని' దీనిని సీరియస్‌గా ఏ మాత్రం తీసుకోని ధోరణి కనబడు తున్నది. ఇటువంటివి ఏప్పటికీ జరిగకూడదనే దృష్టితో కఠినచర్య తీసుకోక పోవడం చాలా దురదృష్టకరం. ప్రభుత్వం ప్రదర్శించే యీ రకమైన attitude వలన మనిషికి మనిషి ప్రాణానికే యింక ఎటువంటి సెక్యూరిటీ యిక్కడ వుండదనే భయం కలుగుతుంది. దీనిపై ప్రభుత్వం వారు యిప్పటికైనా సరియైన శ్రద్ధ తీసు కుంటారా ? అని అడుగుతున్నాను.

శ్రీ కె. రామచంద్రారెడ్డి :—"మేము action తీసుకున్నాము" అన్నారు మంత్రిగారు. ఆ action justified అనే అనుకుంటున్నారా ? అని మంత్రిగారిని అడుగుతున్నాను. Once it is proved that it is unprovoked and the police have started firing. After that, is the action of the Government justified.

(Some hon. members rose)

Sri V. B Raju :—If the hon. Members are agitated over this incident let them take it in a separate way, and not through a calling attention motion. A request can be made to the Chief Minister for raising this matter in a different way and getting a more elaborate clarification. This is only a calling attention motion. గోపాలకృష్ణయ్య గారు అడిగినది చాలా relevant matter. "Police Station ముందు వాయిద్యాలు వాయించకూడదనే నిబంధన ఏమైనా వున్నదా ?" అన్నారు. అటువంటిదేమీ లేదు. ఏది ఏమైనప్పటికీ, నేను మనవిజేసేదేమంటే.—

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :—లేనప్పుడు పోలీసువారు provoke చేసినట్లే గదా—

Sri V. B. Raju :—I can only clarify and make a statement of the actual position.

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—అధ్యక్షా, నేను స్థానికంగా వున్న మనిషిని ; నన్ను చెప్పనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—వారి దృష్టికి అన్ని విషయాలూ తీసుకొచ్చారుగదా.

Sri V. B. Raju :— I am not here to express an opinion. The Government's attention has been drawn to what has actually happened. And I have clarified the position. If more clarification is necessary, I cannot enter into a debate now·

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నిషేధం లేదు. వారు వెళ్ళారు కనుక చర్య తీసుకున్నాము అన్నారు. కాని వారు జాగ్రత్తగా వుంటే సరిపోయేది అని మెజిస్ట్రేటు రిపోర్టు వుంది. అయితే, ఆ సబ్ ఇన్‌స్పెక్టరు మీద ఏమి చర్య తీసు కున్నారు ?

శ్రీ వి. బి. రాజు :—సబ్ డివిజనల్ మెజిస్ట్రేటుగారు యిచ్చినది చదువుతాను. I shall read the wording which, I think, will convince the Members.

శ్రీ సి హెచ్. సుబ్బారాయుడు :—అధ్యక్షా.........

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—వారు ఎంతో బాధతో చెప్పారు. అసలు యీనాడు మన దేశంలో లా అండ్ ఆర్డరు పని చేస్తోందా ?....

Sri V. B. Raju ;--She is making it a general debate,

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మంత్రిగారు కూర్చోవాలని చెబుతున్నాను. He cannot interfere. మొత్తం దేశమంతా కూడ పోలీసు డిపార్టుమెంటువారు కూడ లా అండ్ ఆర్డరును తమ చేతులలోకి తీసుకుంటున్నారు. ఈ మనుషులనేవారు పురుగులా, పక్షులా, చీమలా, దోమలా ? మనుషులు చచ్చిపోయారంటే కూడ— ఇక్కడ నవ్వుతో త్రోసిపారేయడం హేళనగా తీసుకోవడం జరుగుతోంది. ఒక మనిషి బ్రతకడానికి, కుటుంబం బ్రతకడానికి ఎన్ని బాధలు పడుతున్నాడో—పోలీసు వారు చేతిలో తుపాకులున్నాయని కాల్చిపారేస్తే ఇక్కడ మంత్రిగారు హేళనగా చూడడం జరుగుతోంది. దీనిని సీరియస్‌గా తీసుకోవాలి.

Sri V. B. Raju ;—This is the finding of the Sub-Divisional Magistrate who has enquired into it. "It occurs to my mind that recourse to opening of life ammunition by police could have been avoided if they (the police) had exhibited some patience and tact." దానిమీద ప్రభుత్వం ఆ ఫైండింగును యాక్సెప్టు చేస్తూ డిపార్టుమెంటు సివియర్ యాక్షను తీసుకోవలసిందని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసును కోరింది.

[Many Members were seen standing in their seats]

శ్రీ పి హెచ్. రాజేశ్వరరావు :—సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ పంపించిన రిపోర్టు ఇది చాల గ్రేవ్ సిట్యుయేషను విషయం. మంత్రిగారి దృష్టికి వచ్చింది. అటువంటి హంతకులపైన డిపార్టుమెంటు యాక్షను తీసుకుంటున్నాము అని ప్రభుత్వంవారన్నారు. కాని హంతకులపైన ఇండియన్ పీనల్‌కోడ్ ప్రకారం హంతకుల మీద తీసుకునే చర్య తీసుకుంటే డిటరెంట్‌గా వుండేదికదా.

Sri V. B. Raju :—My submission is, when the Members are agitated, this matter should be raised in a different form. It is not through a calling attention motion. A motion has been sent and the Government has made a statement.

Sri B. Ratnasabhapathi :—The Minister is trying to take advantage of technicalities. Here, a man's life is involved and it has been proved beyond doubt that this Sub-Inspector of Police has become a criminal; he has killed a man: he ought to have been booked under Sec. 203 of the I. P. C.

Mr. Chairman :—The Members can ask a separate discussion on this matter

Sri V. B. Raju :—Under Rule 74 of the Assembly Rules, the Government made a statement,

re : Non-availability of water in Deebeguntla, Gangavaram, and Govindapalli villages, Allagadda taluk do which orchards are being affected.

శ్రీ జి. తిమ్మారెడ్డి :—అధ్యక్షా. కర్నూలు జిల్లాలోని ఆళ్ళగడ్డ తాలూకాలోని దీబగుంట్ల, గంగవరం, గోవిందపల్లి—యీ మూడు గ్రామాలలోను నీరు లేక చీనీ గార్డెన్స్ అన్నీ ఎండిపోతున్నాయని అక్కడ రైతులు అగ్రికల్చరు మంత్రిగారికి, వ్యవసాయశాఖ డైరెక్టరుగారికీ టెలిగ్రాములు, పిటిషనులు పంపించారు. దానితో పాటు నేనుకూడ ఎన్నోసార్లు రిప్రజెంట్ చేశాను. పవర్ డ్రిల్స్ యిచ్చి ఆ బావుల నుంచి నీరు బయటకు తెప్పించి ఆ చీనీ తోటలను రక్షించవలసినదిగా ఎన్నోసార్లు అగ్రికల్చరు మంత్రిగారికీ, డైరెక్టరుగారికీ కూడ విన్నవించుకున్నాను. కాని, నా విన్నపంపైనగాని, రైతుల రిప్రజెంటేషనులపైనగాని, వారు పంపించిన టెలిగ్రాముల పైనగాని ప్రభుత్వం ఎలాంటి చర్యలుకూడ తీసుకోకుండా నిర్దాక్షిణ్యంగా వుండిపోయింది. మంత్రిగారు నిర్దాక్షిణ్యంగా వుండిపోయినా దేవుడయినా దయతలచి వర్షం కురిస్తే పంటలు బాగుపడతాయని మేము తలచాము. కాని దేవుడు కూడ మంత్రిగారి అభిప్రాయంతోనే ఏకీభవించి వర్షాలు కురియకపోవడంవల్ల అక్కడ చీనీ తోటలన్నీ సర్వనాశనం అయిపోయాయి. ఒక్క దీబగుంట్ల గ్రామంలోనే 40 ఎకరాలు చీనీ తోటలు పాడయిపోయాయి. పసిపిల్లలను పోషించి అభివృద్ధి చేసినట్లుగా శ్రద్ధతో చేస్తే తప్ప చీనీతోటలు ఒక స్టేజికి రావు. ఒక స్టేజికి వచ్చి పంట పండితే ప్రతి సంవత్సరం ఎకరానికి 2 వేలనుండి 5 వేల రూపాయలవరకు వస్తుంది. అటువంటి తోటలు కంప్లీటుగా ఎండిపోతే ఆ రైతుల గతి ఏమి కావాలని మంత్రిగారు కాని డిపార్టుమెంటుగాని ఆలోచించలేదు. నేను 29 వ తేదీన యిచ్చిన కాల్ అటెన్షను నోటీసుకు సమాధానం తెప్పించి యివ్వడానికి యిన్నిరోజులు పట్టిందంటే దీనిమీద మంత్రిగారు చూపుతున్న శ్రద్ధ ఎంతో దీనినిబట్టే అర్థమవుతోంది. అక్కడ ఇప్పటికీ కూడ వర్షం పడలేదు. ఆ తోటలు పూర్తిగా పోతున్నాయి. క్రిందటి సంవత్సరం పవర్ డ్రిల్సు ఆ ప్రాంతములో వుంటే కడప జిల్లా పులివెందల తాలూకా నుంచి రిప్రజెంటేషన్సు రాగానే టెలిగ్రాఫిక్ ఆర్డరులు యిచ్చి కడపజిల్లాకు తరలించడం జరిగింది, అదేవిధంగా యీ సంవత్సరం కర్నూలు జిలా ఆళ్లగడ్డకు యెందువల్ల పంపించలేకపోయారు? కడప జిలాకు కర్నూలు జిలాకు యీ వ్యత్యాసం యెందుకు చూపుతున్నారు అని అడుగుతున్నాను. మంత్రిగారు యిప్పటికయినా దయచేసి పవర్ డ్రిల్సు ఎక్కడ వున్నాయో చూచి ఆ ప్రాంతానికిపంపిస్తే ఇప్పుడు వుండే తోటలనైనా రక్షించడానికి వుపయోగపడతాయి. ఇందుకు మంత్రిగారు పూనుకోవాలని కోరుతున్నాను. తోటలను చూచి ఏ రైతు ఎంత నష్టపడ్డాడో యిన్వెస్టిగేషను చేయించి ఆ నష్టాన్ని రైతులకు భర్తీ చేయడానికి మంత్రిగారు తయారుకావాలని తమద్వారా విన్నవించు కుంటున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు చాల వరకు నిజమే. అక్కడ మూడు నాలుగు గ్రామాలలోని తోటలు దాదాపు 1500 ఎకరాలలో దెబ్బ తిన్నాయి. నష్టంకూడ 4-5 లక్షల రూ.ల వరకు ఉంటుందని అంచనా వుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఆ నష్టాన్ని రైతులకు యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఎప్పుడు వస్తుందంటే—అది ఎప్పుడు సాధ్యమవుతుందంటే

రైతులు పెట్టే పంటలకు ఇన్సూరెన్స్ మనదేశంలో ఏర్పాటు చేసుకోగలిగినప్పుడు సాధ్యమవుతుంది. ఇప్పుడు ఇతరత్రా కాంపెన్సేషను యివ్వడం అంటే సాధ్యం కాదు. కొన్ని ప్రాంతాలలో మన రాష్ట్రంలో ప్రత్యేకంగా తోటపైరులు వేసుకోడానికి అవకాశం వున్నచోట్ల బావులు ఎక్కువగా త్రవ్వడం జరుగుతోంది. చెరువులో నీళ్ళైనా, ప్రాజెక్టులోని నీళ్ళైనా ఒక హద్దులోనే acreage ఉంటుంది. భూములలో త్రవ్వే బావులకు నీరు హద్దులోనే వుంటుంది. ఏ విధంగా rain water బట్టి ప్రాజెక్టులో వున్న ఎకరాలకు తీసుకుంటామో ఆరకంగానే భూమిలో వున్ననీళ్ళు కూడా కొన్ని హద్దులకు పరిశీలనకులోబడి ఊరతాయి; అంత లోతులోనే ఊరతాయి. సాగుచేసే ఎకరాలు ఎక్కువయితే నీళ్ళు అందకుండా పోతాయి. ఈ వివరాలన్నీ మనవద్ద పూర్తిగాలేవు కాని కొంతవరకైనా వివరాలున్నాయి. ఈ ఇలాకాలోకాని పులివెందలలోకాని తాడిపత్రిలోకాని అనంతపురంలో కొన్ని ప్రాంతాలలోకాని వెస్టు గోదావరిలోని కొన్నిప్రాంతాలలోకాని ఈ పరిస్థితి రాబోతోంది. There is too much tapping of ground water. Ground water also should be tapped in a systematised manner, and in a technical manner. ఈ ప్రాంతంలోను గౌరవసభ్యులు చెప్పిన ప్రాంతంలోను ఈ మధ్యకాలంలో 10, 12 సంవత్సరాలుగా ఎక్కువగా బావులు వచ్చాయి. తోటలు చాలాపెట్టారు. దివ్యంగా సాకుతున్నారు. పెద్దపెట్టుబడిపెట్టి సాకుతున్నారు. రాయలసీమ ప్రాంతం ప్రతి మూడుసంవత్సరాలకు రెండు సంవత్సరాలు కరువువుండే ప్రాంతం. వరిపైరు పెట్టుకోడానికి నీళ్ళు చాలవు. అందుకు తోటలు పెట్టుకుంటున్నారు. తోటలకుకూడా నీళ్ళు చాలని కాలంవచ్చింది. నాబాధ్యత ఏమిటంటే- drilling equipment కావాలి. ప్రభుత్వం పక్షం, ప్రతి పక్షం అందరూ మాట్లాడడానికి మొదలుపెడితే వి. బి. రాజుగారు ఎటుచెప్పడానికి వీలులేకపోయినట్లే నాకుకూడా drilling equipment ఎక్కడకుపంపాలో చేతకాని పరిస్థితి వచ్చింది. There is so much pressure, so much demand for drills. కొన్ని ప్రాంతాలనుంచి drills పంపాలని అనుకుంటే physical గా నువ్వు పంపడానికి లేదు అని చేయగలిగారు. పోయినసంవత్సరం ఈస్టు గోదావరి నుంచి శ్రీకాకుళం పంపాలని ఇక్కడనుంచి ఆర్డరువేస్తే అక్కడ గ్రామంనుంచి drill తీసుకుపోవడానికి అభ్యంతరం పెట్టడంతో కలెక్టరు తట్టుకోలేక ఇక్కడనుంచి బైటకు పోనిచ్చేటట్లు లేదని కలెక్టర్ ప్రభుత్వాన్ని అడుగవలసి వచ్చింది. పోయిన సంవత్సరం మనవి చేసాను. పోయిన సంవత్సరం పులివెందలతాలూకాలో 50 లక్షల నుంచి కోటి రూపాయలవరకు నష్టం వచ్చివుంటుందేమో, అప్పుడు అక్కడకు కొన్ని పంపాము. మరల ఇక్కడకు తెచ్చి పంపాలంటే వీలులేకుండా పోయింది. ఈ నష్టాన్ని గురించి బాధను గురించి సభ్యులు చెప్పిన విషయాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. వచ్చేకాలంలో drills సంఖ్య ఎక్కువ చేయదలచుకున్నాము. అగ్రికల్చర్ డిపార్టుమెంటులో వుండేవేకాకుండా P. W. D., ఇరిగేషన్, హైవేస్, ఎలక్ట్రిసిటీ, పంచాయతీరాజ్- అయిదారు డిపార్టుమెంటులవద్ద వున్నాయి. డ్రిల్సు అన్ని ఒకే కంట్రోలు క్రిందకుతెచ్చి మంచి నేర్పరులైన ఆపరేటర్లనుపెట్టి నడిపించాలని

వున్నది. Agroindustries Corporation రెండు కోట్ల పెట్టుబడితో ప్రారంభించాము. 50, 60 లక్షలు ఖర్చుచేసి ఈ equipment కొనడానికి అవకాశం వుంది. ఏవేవి ఎంతఅవసరమో తీసుకుని రాబోయేకాలంలో కొంతవరకైనా ప్రభుత్వం రైతాంగానికి సహాయపడగలదని మనవిచేస్తున్నాను. ఇది సభ్యులు, నేను మాట్లాడుకున్నాము. సభలో చర్చ జరపడానికి అభ్యంతరం లేదని అన్నాను. ఆయన డిమాండు సవ్యమైనదే అని మనవిచేస్తున్నాను. The Government will try to do its best to the areas where then is demand for this.

శ్రీ జి. తిమ్మారెడ్డి :—నేను చెప్పినదానికి మంత్రిగారు అంతా సరే అంటున్నారు. చీనీతోటలను రక్షించడానికి మార్గం మాత్రం చెప్పడంలేదు. వచ్చే సంవత్సరంలో ఏమోచేస్తాము అంటున్నారు కాని వెంటనే రక్షించడానికి మార్గం చూపెట్టాలని చెబుతున్నాను.

మిస్టర్ చైర్మన్ :—ఇప్పుడు మాటలు చెప్పారుకదా.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—Rainy season వచ్చింది.

శ్రీ జి. తిమ్మారెడ్డి :—ఇప్పటికీ అక్కడ వర్షాలులేవు. వేసిన విత్తనాలు చీమలు తినిపోతున్నాయి. చీనీ తోటలు నాశనమైపోతున్నాయి. నెల క్రితమే వర్షాలు పడి వుండాలి. బావులలోని నీరు కడవలతో తోడి పోసుకుంటున్నారు. ఈ రకంగా ఎంతకాలం జీవించగలరు? వెంటనే ఎక్కడనుంచి అయినా సప్లయి చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ చైర్మన్ :—ప్రయత్నం చేస్తారు.

శ్రీ జి. తిమ్మారెడ్డి :—మీరు చెబితే ఎట్లా—వారిని చెప్పమనండి. అక్కడ వుండే రైతులు నాశనమైపోవాలనా మీ వుద్దేశం?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—తప్పనిసరిగా గౌరవసభ్యులు డైరక్టర్‌వద్దకు పోయి ఎక్కడ spare గా వున్నాయో మాట్లాడితే అందుబాటుచేయడానికి ప్రయత్నంచేస్తారు.

re : Difficulties of the Public of Visakhapatnam Taluk for want of drinking water.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం-2) :—అధ్యక్షా, విశాఖపట్నం తాలూకాలో రమారమి రెండు, మూడు సంవత్సరాలుగా సరియైన వర్షాలు లేనందువల్ల పంటలు పోవడం, చివరకు త్రాగడానికి మంచినీళ్ళుకూడా లేని పరిస్థితి ఏర్పడింది. దీనిపై ప్రభుత్వానికి రెవిన్యూ మంత్రిగారికి మెమోరాండాలు ఇచ్చాము తప్పేలా నీళ్ళకోసం గంటల తరబడి నూతులవద్ద కాపలాకాయడం, రాత్రిపగలు అనక నూతుల వద్ద ఉండడం మామూలై పోయింది. మనుష్యులకె మంచి నీళ్ళు లేని పరిస్థితులలో పశువులకు నీళ్లు ఎక్కడవుంటాయో ఆలోచించాలి. అదేపరిస్థితిలో ప్రభుత్వం తరఫున తహసిల్దారుగారు వచ్చి మొత్తం రెండు ఫిర్కాలను కలిపి చూడడం జరిగింది. రమారమి 21 గ్రామాలలో- ప్రధానంగా గాజువాక, సీతానగరం, బల్లివాడపాలెం, వడిపూడి, రేవాడ, మధిరవాడ, ఎండాడ— ఈ విధంగా 21 గ్రామాలలో మంచినీళ్ల

చుట్టుప్రక్కల లేకుండా వున్నాయి. దానికి కావలసిన బందోబస్తు చేయాలని రిపోర్టు వ్రాయడం జరిగింది. గాజువాక, సీతానగరంవంటి గ్రామాలలో మైళ్లు పోయినా నీళ్లు దొరకని ప్రాంతాలలో లారీలద్వారా కనీసం బళ్లద్వారానైనా మంచినీళ్లు సప్లయి చేసేటట్లు చూడాలని ప్రభుత్వానికి చెప్పడం జరిగినా మంత్రులు అనేకవిధాలుగా సమాధానాలు చెప్పడం జరిగింది—వర్షాలు పడతాయిఅని, జిల్లా అధికారులు ఎందుకు, సన్యాసిరావు, కొద్ది రోజులలో వర్షాలు పడతాయి అని చెప్పి కాలయాపన జరుపుతున్నారు. ఈ రోజు వచ్చిన సమస్యకాదు ఇది. ఎల్లకాలం ఉండే సమస్య. దీనిని ఏ విధంగా పరిష్కారం చేయాలని ప్రభుత్వానికి ఆలోచనలేకపోతే ఈ సమస్య ఎప్పుడూ వుంచవలసిందేనా అని మొత్తం తాలూకాలోని ప్రజలందరు అనుకోవలసిన పరిస్థితిఏర్పడింది అంతేకాకుండా ఒక విచారకరమైన సంఘటన జరిగింది. రేవాడ ప్రక్క పల్లెటూరు శివారు ఎలమంచిలిదొడ్డి అనే గ్రామంలో మంచినీళ్ళకోసం ఒక పిల్ల తప్పేలాతో తోడుతూంటే తప్పేలా నూతిలో పడిపోయింది. తప్పేలా పోయిందని గ్రామస్థులు పిలిస్తే నలుగురైదుగురు వచ్చారు. సమితి తరఫున కట్టే నూతులు ఈ సంవత్సరం మొదలు పెడితే ప్లాన్ పూర్తి అయ్యేవరకు పూర్తికావు. ఒక నుయ్యి అక్కడ ఉంటే దానికి par pet wall లేనందువల్ల తపేలా తీయడానికి నలుగురైదుగురు రావడం, మద్ది చెక్కలు విరిగిపోవడంవల్ల ఒకరు చనిపోవడం అయిదుగురికి కాళ్లు చేతులు విరిగిపోవడం జరిగింది. తిండిలేక ప్రజలు చచ్చిపోతున్నారు, ప్రభుత్వం సహాయం ప్రజలకు చేయలేకపోయింది అంటే ఏమయినా అనుకోవచ్చు కాని మంచినీళ్లుకూడా లేక వుంది అంటే చచ్చిపోతున్నారంటే ప్రభుత్వం చీమకుట్టినట్లు కూడా లేక కదలకుండా అర్థం ఏమిటో ఆలోచించాలని కోరుతున్నాను అంతే కాకుండా నీళ్లు సప్లై చేసే పద్ధతి ఏమిటంటే బోరింగ్ సెట్సు ద్వారా సప్లై చేయాలి. నాలుగైదు చోట్లలోతు చేయడం జరిగింది అయినా నీళ్లు లేనందువల్ల ఆ కార్యక్రమం ప్రభుత్వం వదలిపెట్టడం జరిగింది. దానికి drills కావాలి. రెండు నెలలైన తరువాత అగ్రికల్చరు వారు drills మా ప్రాంతానికి పంపడం జరిగింది, ఆ driels పరిస్థితి చూస్తే ఒక part కు మరొక part కు సంబంధం లేకుండా 15, 20 రోజులు fix చేయడానికి పడుతుంది. ఇటువంటిబోరింగ్ సెట్సువల్ల నీళ్లు సప్లై చేయగలుగుతామా అనేది ఆలోచించాలని కోరుతున్నాను. ఈ పరిస్థితులలో మునిసపల్ ఏరియాలో ఉంటున్న మార్కాపురం, శ్రీహరిపురం, ప్రభాత్‌నగర్, గొల్లలపాలెం మంచినీళ్లు లేకుండా బాధపడుతున్నాయి. ఈ విషయం గుర్తించి కనీసం తిండిపెట్టకపోయినా మంచినీళ్లైనా ఇప్పించడానికి power drills మా తాలూకాకు పంపి నీటి సరఫరా జరిగేటట్లు చూడాలని కనీసం లారీల ద్వారానైనా సప్లై చేయించడానికి ప్రభుత్వం పూనుకుంటుందని మనవిచేస్తున్నాను.

[*Mr. Speaker in the Chair*]

శ్రీ వి. బి. రాజు :— అధ్యక్షా. గౌరవ సభ్యులు విశాఖపట్టణంలో జరగవలసిన పనిని గురించి మంచినీటిని గురించి సూచ్చటించారు. ఇదివరకే మనవిచేశాను, యీ సంవత్సరం ప్రభుత్వం నుంచి నాలుగుకోట్ల యిరవై యైదు లక్ష రూపాయలకు మొత్తం రాష్ట్రానికి యిచ్చాము. అందులో 59 లక్షల రూపాయలు అన్ని జిల్లాల

కంటె యెక్కువ విశాఖపట్టణానికి యివ్వబడినది. అందులో చీఫ్ యింజనీర్, పంచాయత్‌రాజ్ వారు ముఖ్యంగా యిటువంటి పనులతో సంబంధం ఉన్నవారు, వారి పద్దుక్రింద 15,46,000 రూపాయలు యివ్వడం జరిగింది. ఇది కాకుండా రెవిన్యూ బోర్డువారి వగర 20 లక్షలు వుంచబడ్డాయి. ఎక్కడయినా మంచినీటి కొరత ఉంటే ఒకచోట నుంచి మరొకచోటికి ట్రాన్సుపోర్టు చేయవలసిన అవసరం ఉంటే దాని గురించి ఖర్చు పెట్టడానికి యివ్వబడినది. కలెక్టరుగారిని అడిగాను. ఈ రకంగా చెబుతున్నారు, మంచినీటి కొరత ఉందా, మీకు యిబ్బంది ఉందా డ్రిల్సు లేకపోవడం వల్ల యీ పని ఆగిపోయిందా అని అడిగాము, ఆయన టెలిగ్రాము పంపించినారు. "Deepening of drinking water wells not held up for want of boring sets. Divisional officers instructed to take up deepening and construction of drinking water wells works wherever scarcity of drinking water is felt" అని కలెక్టరుగారు టెలిగ్రాము ద్వారా కూడా తెలియచేశారు. డ్రిల్సు లేనందువల్ల యీ పని ఆగిపోలేదు. ఎక్కడయితే మంచినీరు లేవో వెంటనే కార్యక్రమం తీసుకోవలసినదని చెప్పాము. గౌరవసభ్యులు లిస్టు ఆఫ్ ది విల్లేజెస్ నాకు యిస్తే కలెక్టరుగారికి వ్రాసాను. ఈ గ్రామాలలో మంచినీటి కొరత ఉన్నది కనుక వీటికి ప్రాముఖ్యత యివ్వవలసినదని వ్రాసాను. Drinking water has priority over any other item. అందుచేత దీనిలో కలెక్టర్సు ఏమరిపాటు, అలక్ష్యము చేయకూడదని చెప్పబడినది. రిగ్సు లేవు. అవి కూడా యూనిసెఫ్ వారిని యూ.పీ. నుంచి వచ్చినవి అనంతపురం పంపించడం జరిగింది. అక్కడ పరిస్థితులు మరీ ఘోరంగా ఉన్నవి. నాలుగు సరిపోవు. బీహారునుంచి యిదివరకు యిచ్చినవి మనం పంపించినవి మళ్లీ యిస్తారేమోనని అడిగితే వాటితో పని ఉందని అన్నారు. సర్వ ప్రయత్నాలు జరుగుతున్నాయి. డీప్ వెల్ బోరింగు శ్రీకాకుళం, విశాఖపట్టణంలో పని ఆగడం లేదని మనవిచేస్తున్నాను. కలెక్టరుగారు బాధ్యత తీసుకున్నారు. లిస్టు యిస్తే కలెక్టరుగారికి పంపిస్తాను.

re: NON-AVAILABILITY OF ENGINE OIL IN PUTTUR TALUK

Mr. Speaker :—The hon. Member who has given the notice, Mr. Siviah, is not present in the House. The Revenue Minister may read out his statement.

Sri V. B. Raju :—The Government have not received any reports regarding the alleged scarcity of oils for oil engines in Chittoor District, particularly in Puttur taluk. The Collector, Chittoor, has reported that there is no scarcity of kerosene and crude oils for oil engines in Puttur taluk for the last three months. The receipt of kerosene and crude oils as reported by the Collector is as follows which clearly indicates that there is no shortage of these products.;

April	57,240 litres were received; only 56,140 litres were sold.
May	49,258 litres were received; only 44,758 litres were sold.
June	59,700 litres were received; only 46,190 litres were sold.

That way, the balance is more than 15,000 litres which is lying there. Therefore, there is no scarcity.

శ్రీ డి. వెంకటేశం :—గత 3 నెలలయొక్క స్టాటిస్టిక్సు యిచ్చారు. అంతకు ముందు ఫిబ్రవరి, మార్చి, ఏప్రిలు నెలలో గ్రామాలలో వర్షాలు లేనటువంటి మాసాలు. అక్కడ స్కేర్సిటీ ఉన్నదని యీ ప్రశ్న వేయబడినది. అప్పటి స్టాటిస్టిక్సు యేమయినా ఉన్నవా?

మిస్టర్ స్పీకర్ :—నోటీసు ఇవ్వడం స్కేర్సిటీ పోయిన తరువాతనే జరిగింది.

శ్రీ వి. బి. రాజు :—కాల్ అటెన్షన్ నోటీసు అర్జెన్సీ ఉండాలికదా.

Mr. Speaker :—At that time the Assembly was not in session.

re : Fire accident on 24-6-68 in Rama ingapuram, Nellore District.

శ్రీ యస్. వేమయ్య :—అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో రామలింగాపురం అనే గ్రామంలో 24-6-68 వ తేదిన ఫైర్ యాక్సిడెంట్ సంభవించింది, 94 ఇండ్లు కాలిపోయినట్లుగా తెలుస్తున్నది. వెంటనే యింతవరకు యేమి రిలీఫ్ మెషర్సు తీసుకున్నారో మంత్రిగారు తెలియచేయాలి. రిలీఫ్ మెషర్సులోకూడా మామూలుగా 50 రూపాయలు యిచ్చే పద్ధతి కాకుండా లోన్ యివ్వడం కాని ఫైనాన్సియల్ అసిస్టెన్సు, బిల్డింగు మెటీరియలు ఎక్స్ట్రా ఇవ్వడానికి వీలుంటే అదికూడా ఇవ్వాలి. లాండు రెవెన్యూ క్రయివులో నుండి ఫైర్ యాక్సిడెంట్ విక్టిమ్సుకు కొంత రిలీఫ్ యిచ్చే పద్ధతి ఆలోచించాలని కోరుతున్నాను.

Sri V. B. Raju :—Fire accident occurred at Ramalingapuram on 24-6-1968 at 8 P. M. The cause of the accident is reported to be accidental. One woman died in the accident. There was no loss of cattle. The estimated loss of property is Rs. 40,500. The Collector has reported that monetary relief to the tune of Rs. 4,400/- was sanctioned.

Sir, about the request for other assistance, it will be examined in relation to the other instance also. If there is any financial availability with the Government, certainly it will be considered.

re : Breaches in Pocharam Ancut, Nizamabad District.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, నిజామాబాదుజిల్లా ఎల్లారెడ్డి తాలూకాలో పోయిన సంవత్సరం హెవీ రెయిన్సువల్ల పోచారం కాలువ కొట్టుకుపోయి అటూఇటూ బస్సులు పోకుండా రోడ్డు మానివేయబడి ప్రజలు యిబ్బంది పడ్డారు. వారు నిజామాబాదు యింజనీరు దగ్గరకు పోయి చెబితే మంచి చెడ్డలు చూడండి అని చెప్పుకుంటే డబ్బు లేదని చెప్పి వెళ్ళిపోయారు. కలెక్టరుగారిని వేడుకుంటే ఆయన చెప్పారు. శ్రమదానం చేసి కట్టపోసుకోవాలన్నారు. మూడు వందలమంది మనుష్యులచేత దినం కూలీ ఒక పీసా కల్లు యిచ్చి ప్రజలు డబ్బుఖర్చుపెట్టి కట్టను పోసుకున్నారు. ఇప్పుడు గండి పడింది. నేను పర్సనలుగా మంత్రిగారికి చెప్పాను. లెటరు వ్రాశాను. దాని

పైన వారు యేమి చెప్పారంటే పి. డబ్ల్యు. డి. వారు కట్టపోశారన్నారు. పోయలేదని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. గండి పడింది. మళ్ళా వర్షాలు వస్తే ప్రజలు యిబ్బందిపాలు అయిపోతారు. ఇప్పుడే తొందరగా తీసుకుంటే బాగుంటుంది. అదే కాకుండా గాంధారి అనే వూరు ఉంది. అక్కడ 1968 లో ముఖ్యమంత్రిగారు బహిరంగసభలో చెప్పారు. 9 లక్షలు శాంక్షను చేశారన్నారు. దానిని ఇంతవరకు తీసుకోలేదు; అదే రీతిగా గుజ్జులా అని ఒక వూరు ఉన్నది? 6 లక్షలు ఎస్టిమేటు అయినది. ఇంతవరకు తీసుకోలేదు,

Mr. Speaker :—It is entirely a separate matter altogether.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఆనకట్టకు సంబంధం ఉంది కాబట్టే చెప్పాను.

Sri S. Sidda Reddy :—There were no breaches to Pocharam head works, i. e., bund, sluice and weir.

Smt. J. Eswari Bai :—I am sorry. I know very well there were breaches last year.

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :—అధ్యక్షా, నేను హెడ్ వర్క్సు అని చెప్పాను. హెడ్ వర్క్సు అంటే మెయిన్ రిజర్వాయరు అని. అసలు పూర్తిగా వినకుండా మాట్లాడితే యెట్లా? Sir, there were no breaches to Pocharam head-works, i. e,. bund, sluice and weir. There were certain damages to the main canal due to heavy rains in July 1967. On 23-7-1967, the rainfall was 206 mm. and the main canal breached at six places. Permanent repairs to all the breaches except one have been done. The breach at the right bank at the site of Patel Cheroo, Nagareddipet, was not taken up till May 1968 as the water in the main canal had to run till 20th of May 1968, as the Tabi cultivation this year was delayed due to stay order of High Court and also due to a controversy regarding diversion of water into Jaggaiah Cheroo, Nagareddipet, and non-restoration of Patel Cheroo. However, necessary interim arrangements were made by laying a ring bund and diverting inflows into Jaggaiah Cherroo. Water will be let into the main canal as soon as the reservoirgets water. అధ్యక్షా, సభ్యురాలు చెప్పినట్లు 4 చోట్ల breaches పడిన మాట నిజమే. వర్షా కాలములో పెర్మనెంటు రిపేరు చేయడం ఎవ్వరికి సాధ్యం కాదు. టెంపొరరీగా rain bund వేసి వ్యవహారము చేస్తారు. దీనివల్ల ఇర్రిగేషన్‌కు యిబ్బంది లేదు. ఆ రోజులలో ఇంజనీర్సు వెళ్ళి అకస్మాత్తుగా రిపేరు చేయాలి అంటే వందలు కొలది. స్థానికులు వచ్చి పనిచేస్తే సాధ్యమవుతుంది. అప్పుడు contractors ను పిలవడం సాధ్యము కాదు. గౌరవ సభ్యురాలు చెప్పినట్లుగా కల్లుసీసాలు యిస్తేగాని పని జరగదు. గవర్నమెంటు ఉద్యోగస్థులు ఎవ్వరూ కల్లుసీసాలు ఇచ్చి పని చేయించడం సాధ్యముకాదు. టైము దొరకగానే వీలయినంతవరకు పెర్మనెంటు రిపేర్సు చేయిస్తాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఎప్పుడు మొదలుపెడతారు.

శ్రీ యస్. సిద్దారెడ్డి :—దీనిని బాగుచేయడానికి డబ్బుతో సంబంధము లేదు దీనికి కావలసినంత డబ్బు వుంది.

re : CONSTRUCTION OF SURPLUS WEIR ON SANDEMMAGEDDA AT LAKIDASUPURAM, TEKKALI TALUK.

శ్రీ యస్. రాములు (టెక్కలి) :—అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా టెక్కలి తాలూకా నౌపడా ఫిర్కా కరువు కాటకాలకు ఆలవాలమైనది. 1966-67 లో, 1967-68 లో పంటలు పోయినవి. Drought affected areas కొరకు యిచ్చిన సొమ్ములో ఒక్క పైసా కూడ ఖర్చు పెట్టలేదు పద్మసాగరం నీరు సందెమ్మగడ్డ ద్వారా అనేక వేల ఎకరాలకు అందుతూ పెదదాసుపురం దగ్గర సీతగయలో పడుతుంది. బుర్గాము దగ్గర మొసలిగడ్డలో పడుతుంది. పద్మసాగరం నీరు ఈ రెండు గడ్డలలోపడి అక్కడున్న కొన్ని వేల ఎకరాలకు ఉపయోగపడకుండా సముద్రములోకి పోతున్నది. ఈ గడ్డలకు ఆనకట్ట కడితే కొన్ని వేల ఎకరాల భూమికి నీరు అంది పంటపండించడానికి అవకాశము వుంటుందని ప్రజలు మొరపెట్టుకొంటే 2 ఎస్టిమేట్లు తయారు చేశారు. ఒక ఎస్టిమేటు సీతగయ దగ్గర జెండా పేట దగ్గర కట్టడానికి తయారు చేశారు. ఆ estimate drop చేశారని తెలియచేశారు. లగి దేశపురం దగ్గర ఆనకట్ట కట్టబడుతుందని తెలియచేసి paucity of funds వల్ల ఈ సంవత్సరము take up చేయబడదు అని Executive Engineer శ్రీకాకుళం సూపరింటెండింగ్ ఇంజనీరు, Investigation circle, గుంటూరుకు Lr. 72 dated 16-5-68 లో తెలియచేసి వున్నారు. ఆ ప్రాంతము వెనుకపడ్డ ప్రాంతము. 800 ఎకరాలు సాగుబడి కాకుండా కొన్ని సంవత్సరాల నుంచి నిరుపయోగముగా వుంటున్నవి. సారవంత భూమిని ఎందుకు సాగుబడిలోకి తీసుకొని రావడము లేదు అని రెవెన్యూ మినిష్టరుగారు అక్కడకు వచ్చినపుడు అడిగారు. మొసలిగడ్డకు ఆనకట్ట కడితే నీరు ఈ 800 ఎకరాలకే కాకుండా ఇంకొక 1600 ఎకరాలకు అదనముగా నీరు సరఫరా అయి పంటలు పండించడానికి అవకాశము వుంటుందని చెబితే తప్పనిసరిగా తెలియ చేస్తామని చెప్పారు. రెవెన్యూ బోర్డు మెంబరు చూసి కూడ ఆ విధంగానే చెప్పారు. ఇంతవరకు ఏ చర్య తీసుకోలేదు. వెంటనే తగిన చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాము.

[*Mr. Deputy Speaker in the Chair*]

Sri S. Sidda Reddy :—Sir, The open head sluice channel, which takes off from left flank of Sandemmagedda near Lakkidasapuram village limits in Tekkali Taluk, Srikakulam District is at present feeding a tank by name Radhakantasagaram of Burgam (village). The ryots of Burgam village are forming an earthen poonu across Sundemmagedda to divert flows into supply channel, and this cross bund gets washed off during floods. An estimate for Rs. 1.472 lakhs including direct and in direct charges was prepared for construction of an anicut of 180' long and improvements to the existing channel, which is at present silted up. It is intended only to stabilise

534 acre of registered wet lands under the two tanks, viz., Radha kanta sagaram tank of Burgam (village) and Venkatasagaram of Uyyalapeta village. The Scheme could not be taken up for execution, due to paucity of funds.

The matter was discussed in the District Irrigation Development Board meeting on 17-6-1968 when at the instance of the Collector it was decided that this work which does not lie in the drought affected areas could be taken up with Famine Relief funds if labour from near by drought affected areas could be employed on the work, and that the P. W. D. Engineers might obtain technical and administrative sanction for the work urgently. The Chief Engineer reports that he is submitting the scheme for consideration of the Government. Government will take immediate action on the proposal of the Chief Engineer as soon as it is received.

PAPERS LAID ON THE TABLE

Appropriation Accounts, 1966-67 Financial Accounts, 1966-67 and the Audit Report 1968 of the Government of Andhra Pradesh.

The Minister for Health and Medical (Sri P.V. Narasimha Rao): Sir, On behalf of the Chief Minister, I beg to lay on the Table a copy each of the Appropriation Accounts 1966-67, Financial Accounts 1966-67 and the Audit report 1968 of the Government of Andhra Pradesh under Clause (2) of Article 151 of the Constitution of India.

Mr. Deputy Speaker :— Papers laid.

PRESENTATION OF THE REPORTS OF THE COMMITTEE ON ESTIMATES

Sri K. Achuta Reddy (Kodangal) ;— Sir, I beg to move the following motion.

"I beg to present the second, third, fourth, fifth, sixth and seventh reports of the Estimates Committee, showing the action taken by the Government on the recommendations of the Committee contained in the previous reports".

Mr. Deputy Speaker — Reports presented.

NON-OFFICIAL BUSINESS BILL

The Andhra Pradesh Legislature Proceedings (Protection of Publication) Bill, 1967.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, క్రిందటిసారి discuss చేస్తూ వుండగా సెంట్రల్ గవర్నమెంటు నుంచి జాబుకు ఎదురు చూస్తున్నట్లు చెప్పుట చేత defer చేశాము. ఏమి reply వచ్చినదో తెలియదు. అది తరువాత చూద్దాము. కేంద్ర ప్రభుత్వము ఈ విషయములో మొట్టమొదట చర్య తీసుకొనడము, ఫిరోజ్‌గాంధీగారు ఈ విషయములో శ్రద్ధ తీసుకొనడము జరిగింది. వారు స్టేట్సుకు, కేంద్రానికి సంబంధించి ఒక బిల్లును తీసుకొని రావడము జరిగింది. ఆ బిల్లులో statesకు

సంబంధించి వుండడము న్యాయము కాదని అనుకొని states కి సంబంధించినది అందులో నుంచి తీసివేసి పార్లమెంటు ప్రొసీడింగ్స్‌కు protection ఇవ్వడము జరిగింది. States విషయములో ఎవరు చర్య తీసుకోవాలనే సమస్య వచ్చినపుడు స్టేట్సే చేయాలి అన్నారు. ఇవాళ శాసనసభకు ఎంత స్వాతంత్ర్యము వున్నదో అట్లాగే పత్రికలకు కూడ స్వాతంత్ర్యము వుండాలనేది. పత్రికలు 4th estate అంటాము. ఇలాంటి 4th estate కి శాసనసభలో సమానమైన freedom వున్నప్పుడే అది democracy అవుతుంది. లేకపోతే కాదు. అందువల్ల democracy ని uphold చేయడానికి freedom of publication ప్రధానమైన భాగముగా వుండాలి. దాని విషయములో క్రిందటిసారి బిల్లును తీసుకుని రావడము జరిగింది. In the interests of furtherance of the cause and growth of healthy democracy and freedom of speech and also good working of the Parliamentary Practice the Indian Parliament has given protection to the publication of the reports of its proceedings in the Press by law. But this Act is not able to give protection to the publication of the reports of the proceedings of the State Legislatures. As such it is found expedient to provide protection of the publication of the reports of the Proceedings of the Andhra Pradesh Legislature by an enactment. మన తెలుగు దేశములో చాల పత్రికలున్నవి. ఇంగ్లీషు పేపర్సు వున్నవి. ఇక్కడ మనము ఇచ్చిన speeches public opinion ని mould చేసేవి ప్రజలకు అందచేయవలసిన అవసరం వున్నది. ఈ బిల్లువలన మనమే కాకుండా వాపు కూడ protect అయి వుంటారు. Press వారు ప్రత్యేకముగా చేసే విషయము లేదు మనము ఇక్కడ ఏదైతే public opinion చెబుతామో, వాటిని ప్రజలకు అందించడానికి press best means of communication. దేశానికి, ప్రజాస్వామ్యానికి చాల సేవ చేస్తున్నవారు ఈ సేవవల్లనే ప్రజాస్వామ్యము బ్రతికి వుండడానికి కారణమవుతున్నది. Press లేకపోతె demoracy కి బలము లేదు. మనము యిక్కడ మాట్లాడిన ఉపన్యాసాలను communicate చేయడానికి immunities మనకు వున్నట్లుగానే press కి కూడ వున్నప్పుడే అది protect అవుతుంది. కెనడా, U. S. A, లో 8 States ఇతర 8 దేశాలు ఇదివరకే తమ శాసనాలద్వారా protection ఇచ్చి వున్నవి. ఇంగ్లండు ఇచ్చివున్నది. మన పార్లమెంటు protection ఇచ్చివున్నది. క్రిందటిసారి కేంద్ర ప్రభుత్వ జాబుకొరకు wait చేస్తూ ఆగాము. సెంట్రల్ గవర్నమెంటు బిల్లు వచ్చినదా ? ఇది ఒప్పుకొంటారా ? ఏమి అయినది మంత్రిగారు చెబితే ముందు కార్యక్రమము చేయడానికి వీలు వుంటుంది.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, లోగడ ఈ బిల్లు వచ్చినపడు మనవి చేసివుంటిని. సిద్ధాంతమురీత్యా గోపాలకృష్ణయ్యగారితో అభిప్రాయభేదము లేదు. కాని ఇప్పుడున్న స్వరూపములో ఈ బిల్లుయొక్క ఉపయోగము ఆంశికముగా మాత్రమే వుంటుంది. పరిమితముగా మాత్రమే వుంటుంది. మన ఉపన్యాసాలు ప్రచురించే అనేక పత్రికలు ఇతర స్టేట్సులో publish అవుతున్నవి. కాబట్టి వాటి మీద ఆదుపు ఆజ్ఞ చేయడానికి వీలులేదు. కేంద్రానికి వ్రాద్దామని ఇదివరకు చెప్పి వుంటిని. ఫిరోజ్ గాంధీగారు తెచ్చిన బిల్లు ఆ స్వరూపములోనే pass అయివుంటే

మనకు ఇబ్బంది లేదు. Selected committee Stage లో States ని తీసివేసి పార్లమెంటుపరకు మాత్రమే పరిమితము చేసుకొన్నారు. వారు పరిమితము చేసుకొనడమువల్ల మనకు కొంత ఇబ్బంది వస్తున్నదని, మనము వేరేవేరే చట్టాలు చేసుకొనడమువల్ల ఇబ్బందులు వస్తున్నవి, కనుక కేంద్ర ప్రభుత్వమువారే చేయాలని వ్రాస్తామని చెప్పడము ఆ ప్రకారము మేము వారికి వ్రాయడము జరిగింది. వారి దగ్గరనుంచి ప్రత్యుత్తరము రాలేదు కనుక ప్రస్తుతము దీనిని వాయిదా వేసి కొంత కాలానికి మరల take up చేస్తే బాగుంటుంది. ఈ లోపల ప్రత్యేకమైన ప్రయత్నము చేసి పార్లమెంటుద్వారానే ఈ బిల్లుకు సవరణ తీసుకునివస్తే అయిపోతుంది. ఇదివరకు వారు తీసుకువచ్చిన బిల్లుకు వేరే ఒక సవరణ తీసుకురావలసిన అవసరము లేదు. వాక్యముతో సవరణచేస్తే సరిపోతుందనుకొంటాను. దీనిని take up చేసి అక్కడే pass చేయించడానికి ప్రయత్నము చేద్దాము. ఒకవేళ వారు చేయము అని నిరాకరిస్తే అప్పుడు మనము తీసుకోడానికి వీలు వుంటుంది. కాబట్టి ఇప్పుడు దీనిని చర్చించే అవసరము లేదు కనుక దీనిని వాయిదా వేయాలని కోరుతున్నాను.

Sri Vavilala Gopalakrishnayya :—I beg leave of the House to postpone consideration of the Andhra Pradesh Legislature Proceedings (Protection of Publication) Bill, 1967.

The consideration of the Bill was, by leave of the House, postponed.

THE ANDHRA PRADESH (AGRICULTURAL PRODUCE AND LIVE STOCK) MARKETS (AMENDMENT) BILL, 1968.

Sri K. Govinda Rao :—Sir, I beg to move ;

"That the Andhra Pradesh (Agricultural Produce and Live Stock) Markets (Amendment) Bill, 1968 be read a first time".

Mr. Deputy Speaker ;—Motion moved.

శ్రీ కె. గోవిందరావు :— అధ్యక్షా, ఇది ఎందుకు ప్రవేశపెట్టవలసి వచ్చిందో నేను కొంత చెప్పవలసి వుంది. Markets Act, దాని ప్రయోజనాల గురించి మాకు సందేహాలు లేవు. Markets Act మనం ఆంధ్రప్రదేశ్‌లో పెట్టినదే కాకుండా అంతకు ముందు కూడా పని చేస్తున్న చట్టం వుంది. దానివల్ల, మార్కెట్ కమిటీస్ ఏర్పడిన తరువాత కూడా రైతాంగానికి తోడ్పడిన మాట వాస్తవమే. ముఖ్యంగా పెద్ద పెద్ద established markets వున్నాయి. అనకాపల్లిలో బెల్లం మార్కెటు పెద్దది. అటువంటి చోట్ల వైమెంట్ విషయంలో, యింకా అనేక విషయాలలో మార్కెట్ కమిటీస్‌ల అజ్మాయిషు వుండటంవల్ల చాలా ఉపయోగంగా వున్నమాట యధార్థమే. దానిగురించి మాకు సందేహం లేదు. ఈ మార్కెటు కమిటీస్ ఆంధ్రప్రదేశ్ 66 యాక్టు వచ్చిన తరువాత యింకా ఎక్కువగా తోడ్పడాలని, తోడ్పడుతుందని ఆశించాము. దానిలో అభిప్రాయ భేదం లేదు. ఆంధ్రప్రదేష్‌లో పెద్ద మార్కెట్స్ ముఖ్యంగా విజయనగరం, అనకాపల్లి, తాడేపల్లిగూడెం, ఇందుపూరు, ఆదోని వగైరా మార్కెట్స్ వున్నాయి. 1920 M. D. M. Act ప్రకారం ఈ మార్కెట్స్‌లో

అమ్ముతున్న ఎగ్రికల్చరల్ ప్రొడ్యూసెస్‌పైన, లైవ్ స్టాక్స్‌పైన మునిసిపాలిటీస్ ఫీజ్ లెవీ చేయటం జరుగుతూ వచ్చింది. ఇప్పుడు 1966లో పెట్టిన చట్టం ప్రకారం ఏ ఏ మునిసిపల్ మార్కెట్స్ అయితే ఈ చట్టం క్రింద notify చేస్తారో ఆ మార్కెట్స్‌లో పూర్వం మాదిరిగా మునిసిపాలిటీలు ఫీజ్ లెవి చేయటానికి వీలు లేదు. నిజానికి section 29 చూస్తే అందులో "Where in pursuance of Section 3, the Government notifies any area comprised within the local limits of a municipality of other local authority no such municipality or local authority shall levy any fees on any notified agricultural produce, livestock or produce of livestock purchased or sold in the notified area" అన్నారు. దాని ప్రకారం section 3 క్రింద ఈ markets అన్నిటికి మీకు objections వున్నాయా అని notices పంపించారు. సెక్షన్ 4 క్రింద notification ఇస్తారు. ఇచ్చిన తరువాత సెక్షన్ 29 ప్రకారం వారు ఏ మాత్రం కూడా ఫీజ్ లెవి చేయటానికి వీలు లేదు. దానివల్ల మునిసిపాలిటీలకు సహజంగా వచ్చే ఆదాయంలో కొంత లోటు వస్తుందనే దానిలో వివాదం లేదు. అయితే 29 సబ్ సెక్షన్ 2 ప్రకారం వచ్చే 10 సంవత్సరాలకు ఆ మునిసిపాలిటీల ఆదాయంలో ఎంత మేరకైతే నష్టం వస్తున్నదో దానిని compensate చేసి మునిసిపాలిటీలకు ఇస్తామని వుంది. అది బాగానే వున్నా దానిలో ప్రత్యేకమైన చిక్కులు వున్నాయి. 10 సంవత్సరాలు ఇచ్చిన ఆ తరువాత ఏమి చేయాలి? ఇప్పుడే మునిసిపాలిటీల ఆదాయ పరిస్థితులు ఎలా వున్నాయి? కనీసం చేయవలసిన capital works అయినా చేయగలుగుతున్నారా? ఎందువల్ల చేయలేకపోతున్నారు? ప్రాపర్టీ టాక్స్ రివిజన్ చేసిన తరువాత రిట్స్ వచ్చి ఆదాయం తగ్గిపోయింది. గవర్నమెంటు గ్రాంటు ఇవ్వటం లేదు. 10 సంవత్సరాల తర్వాత మునిసిపాలిటీల పరిస్థితి ఏమిటి? లోటును భర్తీ చేయటానికిపన్ను వేస్తామంటే ప్రజలు ఒప్పుకోరు. ఇప్పటికే ఎక్కువ ఇస్తున్నారు 10 సంవత్సరాలైనా సరిగా రియెంబర్స్ చేస్తారో లేదో అనే అనుమానం మునిసిపాలిటీలలో వుంది. ఇప్పుడు మనం ప్రతి సంవత్సరం ఇవ్వవలసిన టీచింగ్ గ్రాంటు ఇస్తున్నామా అంటే నాకు తెలిసినంతవరకు అనకాపల్లికి 6, 7 సంవత్సరాలుగా సక్రమంగా ఇవ్వటం లేదు. అదే విధంగా public health grant ఇవ్వటం లేదు. మునిసిపాలిటి డబ్బు వారి మిషనరికే సరిపోతున్నది కాని యింకో పని చేయటానికి అవకాశం లేకుండా వుంది. వారికి యింకో సమస్య వుంది. D.A. పెంచాలా? ముందు మీరు pay చేయండి, తరువాత మేము ఇస్తాం అన్నారు. వారు pay చేస్తున్నారు. వారి జీతాలు D.A. ఇచ్చేటప్పటికే మున్సిపాలిటీల 2 జనాభాఖాళీ అవుతున్నది. షుగర్ కేన్ ఏరియాల్లో రోడ్లు డెవలప్ చేయటానికి-ఒక particuler purpose కోసం Sugar cane cess అని వసూలు చేస్తున్నారు. నాకు జ్ఞాపకం వున్నంతవరకు ఇది Madras లో 52 నుండి వుట్టింది. అప్పట్నుంచి కూడా ఈ cess fund నుండి ఫ్యాక్టరి చుట్టు ప్రక్కల రోడ్లు డెవలప్‌మెంట్ కోసం 100% ఇచ్చింది ఎప్పుడూ లేదు. 10%, 20% ఇవ్వటం తప్ప మొత్తం ఇచ్చే ఆచారం ప్రభుత్వానికి లేదు. ఇప్పటి పరిస్థితులబట్టి మునిసిపాలిటీలను ఖాళీ చేతులలో కట్టి వేయటం న్యాయం కాదు. అది వాంఛనీయం కూడా కాదనే దృష్టిలో మేము ఈ amendment తీసుకురావటం జరిగింది. Section 12 లో 100 రూపాయలు

aggregate amount వుంటే 50 పైసలవరకు వసూలు చేయవచ్చు అని మార్కెట్స్ యాక్టులో వుంది. 50 పైసల బదులు 25 పైసలని పెట్టి మునిసిపాలిటీ వారికి వసూలు చేసుకోనివ్వండి. అలా సమన్వయం చేస్తే బాగుంటుందనే ఉద్దేశంతో ఇది తీసుకురావటం జరిగింది. అటు మునిసిపాలిటీల ఆదాయం దెబ్బ తినకుండా, ఇటు మార్కెట్ కమిటీస్ తమ విధులు నిర్వర్తించటానికి పెద్దగా ఆటంకం లేకుండా సమన్వయం చేసే విధంగా వుంటే దానిని మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—అధ్యక్షా, శ్రీ గోవిందరావుగారు ప్రవేశపెట్టినటువంటి amendment ను నేను పూర్తిగా బలపరుస్తున్నాను. Municipalties యిప్పటికే అనేకమైనటువంటి సరైనటువంటి ఆదాయం లేక బాధపడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వున్నటువంటి మునిసిపాలిటీలన్నీకూడా చాలా అధోగతిలో వున్నాయి సరైనటువంటి ఆదాయాలు, వనరులు లేకపోవడంవల్లకాని యిప్పుడు వాటికి వచ్చే ఆదాయాలుకూడా నెమ్మదిగా పదేళ్లవరకు యిచ్చి ఏదోచేస్తామనే పద్ధతిలోపల దానిని తీసిపారేస్తామంటే మునిసిపాలిటీలు అప్పుడు అక్కడవున్నటువంటి ప్రజలమీద రోజు రోజుకు బరువు ఎక్కువై పోయి వారికి చాలా బాధకలుగుతూవుంది. ఉన్నటువంటి ఒకటే source అది Property Tax. ఎప్పుడు డబ్బుకావాలనిపిస్తే అప్పుడు Property Tax పెంచుతూ వెళ్ళిపోతున్నారు. ఎక్కువ వాళ్లమీద ఎక్కువవేసి, తక్కువవాళ్లమీద తక్కువవేస్తున్నారాఅంటే అదంతా లేకుండా ఒకటే పద్ధతిలోపల చిన్నవాళ్ళమీద, పెద్దవాళ్లమీదకూడా uniform గావేసి పెంచుతూ పోతూంటే అది ఏవిధంగాకూడా అసలు ప్రజలకు ఉపకరించడంలేదు. ప్రజలు చాలా బాధపడుతున్నారు. నిజంగా వాళ్ళు ప్రజలు ఈ పన్ను బరువు మోయలేక బాధపడుతున్నారు. కృంగిపోతున్నారు, ఈ మునిసిపాలటీలలోపల. మునిసిపాలిటలలో ఆ ప్రాంతంలో నివసించే ప్రజలకు సౌకర్యాలు ఏర్పాటుచేయక తప్పదు. అనేక లక్షల మందో, వేలమందో ఒక చోట గుమికూడిన తరువాత సరైనటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేయకపోయినట్లయితే పెద్దపెద్ద epidemits రావడంకాని, యితర అసౌకర్యాలు ఏర్పడడంకూడా జరుగుతూనేవుంది. ఈ marketing అనేటటువంటిది ఒక పెద్ద problem. Produce అనేటటువంటిది యిది ఎప్పటికీ వస్తూనే వుంటుంది. Marketing Committees యీ వేళ తీసుకున్నది తీసుకోగా కొంత తగ్గించి మునిసిపాలిటీస్‌కి యిచ్చినట్లయితే Municipalities కూడా వాళ్ళకు సౌకర్యాలకు ఏర్పాటు చేయడానికి వీలవుతుంది. ఇప్పటికికూడా water కాని, లేకపోతే electricity కాని యివన్నీ కూడా Marketing Committees కి Municipality లే ఏర్పాటు. చేస్తున్నాయి. అయినప్పటికీకూడా వాళ్ళకు దానిలో తగినటువంటి ఆదాయంమాత్రం లేదు. ఎప్పుడో పదేళ్లతరువాత మళ్ళీ మేము మీకు యిస్తాము. అంతవరకు ఏదో కొద్దోగొప్పో తీసుకోండి అని అనేటట్లయితే 10 ఏళ్లతరువాత ఎంతమటుకు యిస్తారు? అనేటటువంటిది అదికూడా వారు చెప్పినట్లుగా అనుమానమే. ఇదివరకు Municipalities కి Toll Tax వుండె. దానిని తీసేశారు. అయితే మేము దానికి compensation యిస్తామన్నారు. ఎప్పుడో తాతలనాడున్నటువంటి Toll Tax మీద compensation యిస్తే అదే continue చేస్తూ పోతున్నారు. కాని దానికి ఎదుగూ, బొదుగూ ఏమీ

మునిసిపాలిటీయే direct గా collect చేయగలిగినటువంటి అధికారం వున్నట్లయితే వెంటనే ఆ డబ్బును వారు తమ చేతులలోకి తీసుకొని చేయడానికి అవకాశలున్నట్లయితే తమ ప్రజానీకానికి ఖర్చు పెట్టగలిగినటువంటి అధికారం పొందడం కాని, వాటికి డబ్బు వెంటనే అందుబడిలో వుండడానికి కాని అవకాశం వుంటుంది. అందువల్ల ఈ Agricultural producing tax ను direct గా municipality తో collect చేసేటటువంటి అధికారం యివ్వడం అవసరం. దాని దృష్ట్యా ఈ amendment ను నేను బలపరుస్తున్నాను. తప్పని సరిగా దీని విషయంలో ప్రభుత్వం కూడా ఆలోచించవలసినటువంటి విషయమేమిటంటే ఈనాడు అధికార వికేంద్రీకరణ చేసాము ఎందువలనంటే అవి ప్రజలకు కావలసినటువంటి dovelopment schemes కాని యితర విషయాలు అవన్నీ కూడ యెక్కడో రాష్ట్ర సెంటరులో ఉన్నటువంటి ప్రభుత్వానికి వారి అనుమతి పొంది అది కలక్టరుకు వచ్చి కలక్టరు దగ్గర నుంచి తెచ్చుకోవాలంటే యెన్నో కష్టాలుంటాయి. ఈనాడు ప్రభుత్వం collect చేస్తున్నటువంటి taxes కాని యితర funds కాని యివన్నీ కూడ మళ్ళీ యే వ్యక్తుల దగ్గరనుంచి అయితే collect చేసామో వాళ్ళ సౌకర్యార్థం యిది ఖర్చు పెట్టడం అంటే యిది యెంతో కాలాతీతము తరువాత రావడం చాలా అసౌకర్యంగా ఉంటుంది. అది యెక్కడో collect చేయబడి, పలుకుబడి చొరవ యెక్కడైతో వుందో అక్కడ మాత్రమే పనులు జరిగే అవకాశాలున్నాయి. అటువంటివన్నీ overlook చేసి collect చేసినటువంటి డబ్బును ఆయా ప్రాంతాలలో వున్నటువంటి ప్రజల సౌకర్యాలకే వినియోగించడానికి అవకాశం వుండాలంటే ఆ కలక్టు చేసిన డబ్బును తామే అక్కడే ఖర్చు పెట్టేటటువంటి స్థితి వుండాలన్న మాట. అందువల్ల Municipality లు తమతమ యేరియాలలో వుండే టువంటి యే Taxation అయినా యితరుల యొక్క ప్రమేయం లేకుండావాళ్ళే co llct చేసి ఆ డబ్బును వాళ్ళే ఖర్చు పెట్టేటటువంటి పద్ధతిని ప్రభుత్వం కూడా గుర్తించాలి. కాబట్టి ప్రభుత్వం కూడ దీనిని గట్టిగా ఆలోచించి ఈ amendment ను అనుమతించాలని కోరుతూ యీ amendment ను నేను బలపరుస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, గోవిందరావుగారు తెచ్చిన ఈ సవరణ బిల్లు "Andhra Pradesh Agricultural produce and Livestock Markets Act" 1968 కు సంబంధించినది. ఈ Act యొక్క ముఖ్యోద్దేశము గవర్నమెంటు ఈ మార్కెటు కమిటీలను యేర్పరచడానికి ఆ Market committees, Market trading Agricultural produce livestock వగైరాలు, యివి అన్నికూడా వ్యాపారాన్ని కొనసాగించేటటువంటివాటిపై ఆ కమిటీలు వ్యవహారం సాగిస్తాయన్న మాట. అది 1966 లో అమలులోకి వచ్చింది. ఇప్పుడు ఈ Market Committees స్థాపితం అవదలచుకున్నాయి. కాయగూరలు, యితరమైన పదార్థాలు అక్కడ మార్కెటులో అమ్మేటటువంటి, మార్కెట్లన్నీకూడా ఒక Modified area గా ప్రకటిస్తుంది గవర్నమెంటు. తదుపరి ఈ మార్కెటు కమిటీలను ఆ notified areas కు యేర్పరచడానికి గవర్నమెంటు ఈ శాసనంద్వారా పూనుకుంటుంది. ఈ శాశనాన్ని తమ చేతులో యేర్పరచుకున్నారు. అయితే ఈ శాసనం వచ్చినతరువాత ఇంతకుముందు markets లేనట్లు ఆ markets గురించి శ్రద్ధవహించి, అభివృద్ధి

చేయమనికి ఎవరు, ఎక్కడా పూనుకోనట్లు, దానిగురించి ప్రత్యేకంగా ఒక Market Committee ని సృష్టించి, దానిపై అపారమైన ప్రేమతో అక్కడ సరుకుల అమ్మకం విషయంలో చేయడానికి పూనుకొనడానికి యేర్పడింది యిప్పుడు. ఇప్పుడు ఈ విషయంలో ప్రత్యేకంగా కొన్ని ఏన్నికలు ఒక body ఒక system electorate ఏర్పాటు చేశారు. అయితే మంచిదే. ఇప్పుడు marketing bodies వున్నాయి. పూర్వమే వున్నాయి. ఇప్పుడు ఈ ఎన్నికలకు, Chairman. Vice-chairman Committee Members ఉద్యోగుల జీతాలు, భత్యాలకొరకు డబ్బు కావాలి. డబ్బు కావాలన్నట్లయితే, ఆ భస్మాసుర హస్తం. ఈసారి మునిసిపాలిటీలమీద పడింది. అదీ మా బాధ అంతా. commitiees ని పెట్టవచ్చు. markets ను అభివృద్ధి చేయవచ్చు. ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవచ్చు. అయితే భస్మాసుర హస్తం తీసుకువచ్చి ఈ మునిసిపాలిటీలమీద వేసారు. ఆ బాధను తొలగించడానికి ఈనాడు, గోవిందరావు గారు ఈ Amending Bill ను తీసుకువచ్చారు. నిజానికి notified areas లో వున్న markets ను అభివృద్ధి చేయడానికి మునిసిపాలిటీలు వున్నాయి. సుమారు వంద సంవత్సరాలనుంచి వున్న మునిసిపాలిటీలు వున్నాయి. దరిమిలా పుట్టిన మునిసిపాలిటీలు వున్నాయి. ఈ Markets అభివృద్ధి ఈ మునిసిపాలిటీలమీద ఆధారపడి వుంది. అది ప్రధానమైనటువంటిది. కాకినాడ, రాజమండ్రి, విశాఖపట్టణం, వరంగల్లు మొదలైన పెద్దమునిసిపాలిటీలు వుంటే, వీటికి రెండుమూడు లక్షల ఆదాయం వస్తున్నది. అక్కడ ప్రజలకు కావలసిన నిత్య అవసరాలైన lighting, roads, water supply shopping మొదలైనవి ఏర్పాటుచేసే బాధ్యత ఆ మునిసిపాలిటీలపైన వుంది. ఈనాడు ఈ మార్కెటింగు coumittees లోని ఉద్యోగబృందానికి ఉపయోగించడానికి డబ్బు కావాలి. ఇవి సలహా కమిటీలుగా వుండేటట్లయితే అభ్యంతరం లేదు. అయితే ఈ marketing committee కి అభ్యంతరం పెట్టవలసిన అవసరం లేదు. దాని విధులు, వ్యవహారాలు, ఈ market committee లో సరుకులు రావడానికి, సరుకులు సరఫరా చేయుటకి తదుపరిదానిపైన ఆ సరుకుల సరఫరాకు ప్రజలకు markets ను అభివృద్ధి చేయడానికి అన్నట్లయితే దానిపైన అభ్యంతరంలేదు. అభ్యంతరం అంతాకూడా ఈ committee ని యేర్పరచినప్పుడు, దానికి ప్రత్యేకంగా ఆదాయం లేని పరిస్థితులలో నిజంగా ఈ Municipallty యేమి సహాయం చేస్తుంది. మేము మీకు ఈ సహాయం చేస్తామని అన్నట్లయితే బాగానే వుంటుంది. ఇప్పుడు బాధ అంతాకూడా, వందరూపాయలకు 50 పైసలు వసూలుచేసే విధానంలో ఈనాడు మునిసిపాలిటీ ఆదాయం దెబ్బతింటుందికనుక ఇది మంచిదికాదని, ఆవిధంగా సవరించమని గోవిందరావుగారు కొంతదూరం వెళ్ళారు. 50% comission వారికి యిస్తున్నారు. ఎందుచేతనంటే తిమ్మారెడ్డిగారికి కోపంవస్తే మాకు చాలా చిక్కు.

శ్రీ కె. గోవిందరావు :—ఆయనకు కోపం వస్తుందని కాదు.

శ్రీ పి. వి. కె. రావు :—ఆయన ఆధిపత్యంలో వుందికనుక, ఆయనకు కోపం రాకపోతే, కొంచెం దూరం వెళ్ళమని నేను అడుగుతున్నాను. నేను అడిగేదేమంటే ఈనాడు Market commi tee cotribution తీసుకోవచ్చు. Chamber of Municipal chairman వున్నది. కొంత contribution రాష్ట్రం మొత్తంమీద,

మునిసిపాలిటీల అభివృద్ధికొరకు తీసుకుంటుంది. అదేవిధంగా Local Library authorities వున్నాయి. ఆ Libraries ని అభివృద్ధిచేయుడానికి కొంత Contribution తీసుకుంటుంది. ఆ market అభివృద్ధికి ప్రత్యేక బాధ్యత ఆ municipality పైన ఉన్నది కాకినాడ మునిసిపాలిటీ చరిత్ర తీసుకుంటే ఆ మునిసిపాలిటీ బ్రిటిష్‌వాడు వచ్చినప్పుడు ఆ రోజులలో యేర్పడింది. దానియొక్క record చూస్తే ఎక్కడ market వుండాలి, యెక్కడ park వుండాలి ఎక్కడ school వుండాలి, ఎక్కడ పోలీసులు వుండాలి, అనేటటువంటిది develop అయ్యేయుగంలో ఈ తిమ్మారెడ్డిగారి యుగంలో, చాలా అభివృద్ధికావలసినటువంటి ఈరోజులలో నిజంగా మునిసిపాలిటీలకు ఒక్క నయాపైసా పోయిందంటే చాలా చిక్కులలో పడతాం. మునిసిపాలిటీలతో నాకు సన్నిహిత సబంధం వుంది. మన వ్యవసాయమంత్రిగారికి వ్యవసాయంతో యెంత సన్నిహిత సంబంధం వున్నదో, నాకుకూడ ఈ municipality తో అంత స బంధం వుంది. నేను పుట్టినప్పటినుంచి ఆ municipality పుట్టింది కనుక నేను నిత్యం చూచేటటువంటిది ఏమంటే గత 30 సంవత్సరాలనుంచి ఈ municipal పట్టణాలు చాల అభివృద్ధి చెందాయి. ఎందుచేతనంటే రాజకీయంగా సాంఘికంగా, చారిత్రకంగా మనదేశంలో పట్టణాలు తక్కువ అయినప్పటికికూడా, ఆ పట్టణాల అభివృద్ధిపైన జిల్లాల అభివృద్ధి చాలాభాగం ఆధారపడివున్నది. ఆ మునిసిపాలిటీలు ఇప్పుడు చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. ,ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. అటువంటి పరిస్థితుల్లో ఈ నాడు నూటికి 50 పైసలు తీసుకుని తిమ్మారెడ్డిగారు మార్కెటింగ్ కమిటీలో ఎవరిని పెట్టాలి అనేపద్ధతిలో — అప్పుడు అన్ని ఎలక్షన్లేకదా — ఈ దేశంలో ఉద్యోగాలు, election వీటిగురించే — పనులు తక్కువ ఉద్యోగాలు ఎక్కువ, అధిపతులు ఎక్కువ అయినటు వంటి ఈ పరిస్థితుల్లో డబ్బుకావాలి. డబ్బు కావాలని మా గోవిందరావుగారు 25 పైసలు దానంచేస్తున్నారు. నేను దానంచేయడం లేదు. ఎందుకంటె అసలు పుచ్చుకోకూడదు కనుక కొంచెం advance గా పోతున్నాను.

శ్రీ కె. గోవిందరావు :— ఇప్పుడు రావుగారు తిమ్మారెడ్డిగారిని చూచి భయపడి వారికోసం Concession యిస్తున్నామని చెప్పడం సరియైనదికాదు. అయితే సమస్య ఏమంటే మార్కెటు కమిటీ యిప్పుడు మునిసిపల్ మార్కెట్లలో కూడా పని చేస్తున్నది. ఇంతకుముందుకూడా దానివల్ల కొంత ఉపయోగం వున్నది. వాటికి ఆస్తికావాలి. Devalop కావాలి. ఇవి అన్నీ చేయాలి. వాటియొక్క activties దెబ్బతినకుండా, రెండోవైపున మునిసిపాలిటీలు నష్టపడకుండా వుండే పద్ధతిని మేము సూచించాం. అంతేగాని, రెడ్డిగారి కోసమని, రావుగారి కోసమని కాదు.

శ్రీ పి. వి. కె. రావు :— మరో ఉద్దేశం ఏమీలేదండి. మన House లో humour వుంటే బాగుంటుందని ఏమైనప్పటికి, ఈ 25 పైసలు అక్కరలేదు ఎందుచేతనంటె దానికి, మునిసిపాలిటీలు Contribute చేయమని అడగవచ్చు. పోతే రెండవది, ప్రభుత్వం కొత్తగా Marketing Committees ను పెట్టింది కనుక ఈ Marketing Committees ను experimental గా పెట్టుకుని అభివృద్ధి చేసుకోవచ్చు. మనకు పంచాయితీలు వున్నాయి, పరిషత్తులున్నాయి, సమితులున్నాయి, మునిసిపాలిటీలు

వున్నాయి. ఇన్ని రకాలైన సంస్థలువున్నమీదట ఈ సంస్థలయొక్క బాధ్యతకూడా వచ్చినటువంటి Produce ఒక ప్రాంతానికిరావడం, marketing produce అంతా కూడా ప్రజలకు అందుబాటులోవుండడం, produce వచ్చేటటువంటి కేంద్రాలు అభివృద్ధికావడానికి ప్రభుత్వదోహదం. పంచాయితీలదోహదం, మునిసిపాలిటీల దోహదం యివి అన్నీ అవసరం. కనుక మునిసిపాలిటీల దృష్ట్యా చూచేప్పుడు ఈ భారాన్ని, ఈ విధంగా వాటియొక్క ఆదాయం తరుగుదలను భరించలేవు. ఎందుచేతనంటే చాలా మునిసిపాలిటీలు వెనుకబడివున్నాయి. ప్రభుత్వం కూడా సహాయంచేసే పరిస్థితిలోలేదు. అందుచేత నేను తిమ్మారెడ్డిగారిని ప్రార్థేయ పడు తున్నాను—దయవుంచి వారి ఆదాయానికి లోటుచేయవద్దు అని మునిసిపాలిటీల మీద దయవుంచి గోవిందరావుగారి amendment దృష్ట్యా యిప్పుడు వున్నటువంటి వ్యవస్థను కొంతకాలం కొనసాగనివ్వండి. మునిసిపాలిటీలు అభివృద్ధి అయిన తరువాత వాటి ఆదాయం పెరిగినతరువాత చూసుకోవచ్చు. మునిసిపాలిటీలను Remunerative Enter prises ఆదాయం వచ్చేవి. వాటికి సినిమాలు లేవు, బ్యాంకులు లేవు. ఒక్క మార్కెట్లే వాటికి ఆధారం. కనుక ఈ విషయంలో కొంచెం కరుణవుంచి notify కాకుండా చూడమని ఆదాయం తరుగకుండా చూడమని మంత్రిగారిని కోరుతున్నాను. ఆరీతిగా గోవిందరావుగారి అమెండుమెంటును బలపరుస్తున్నాను.

శ్రీ జి. సత్యనారాయణ (ఎల్లందు) :—అధ్యక్షా, గోవిందరావుగారు ప్రవేశ పెట్టిన దీన్ని నేను వ్యతిరేకిస్తున్నాను. కారణం ఏమిటంటే ఈ మార్కెటింగు కమిటీ రైతాంగం శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని మాత్రమే స్థాపించబడ్డాయి. అటువంటి సందర్భంలో ఏ మార్కెటు కమిటీలు అయితే రైతాంగం శ్రేయస్సు దృష్ట్యా పని చేయవలసివున్నదో వాటి శ్రేయస్సు దృష్టిలో పెట్టుకోకుండా, వాటి income ను మునిసిపాలిటీలకు యివ్వాలంటే రైతాంగం శ్రేయస్సు దెబ్బ తింటుంది. తద్వారా మార్కెటింగు కమిటీల income పోవడానికికూడా అవకాశం వుంది. ఈ నాడు మార్కెటింగు కమిటీల పరిస్థితిచూస్తే రైతాంగం శ్రేయస్సుకు అవి ఏమీ పనిచేయడం లేదు అనిపిస్తుంది. రైతాంగంయొక్క పంటలు మార్కెటులోకి వెడితే అక్కడ వాటికి protection లేకుండా పోతుంది. వర్షాలు అవీ వస్తే సరకంతా పాడైపోతుంది. దానివల్ల ధరలు తగ్గిపోతున్నాయి. అంతేకాకుండా మార్కెటులకు వెళ్లిన తరువాత అక్కడ రైతులను పూర్తిగా దోచుకునే రీతిలో ప్రవర్తిస్తున్నారు. కళాసీలు కొంత తీసుకుంటారు, కుక్కలు, పందులు కొంత సరుకు తింటాయి. అటువంటి వాటికి protection యివ్వవలసిన అవసరం మార్కెటు కమిటీలమీద వుంది. కనుక వాటియొక్క income మునిసిపాలిటీలకు యిచ్చినట్లయితే రైతులకు protection లేకుండా పోయే ప్రమాదం వుంది. అక్కడ జరుగుతున్న దారుణాలు అనేకం వున్నాయి. అక్కడ వుండె కమీషన్ ఏజెంటు purchaser యిద్దరూ convince అయి. కమీషను ఏజెంటు తక్కువ ధరకు కొని కొంత లాభాన్ని తీసుకుంటున్నారు. అటు purchaser తక్కువ ధరకు అమ్మి ఎన్నో లాభాలు పొందుతున్నారు. ఆ విధంగా రైతాంగం శ్రేయస్సు దెబ్బతినిపోతుంది. ఇంకొక ముఖ్యమైన విషయం ఏమిటంటే వర్తకులు ఈరోజువరకూ—Act ప్రకారం Sales Tax లేకపోయినప్పటికీ—

దాన్ని రైతు దగ్గర వసూలు చేస్తున్నారు. అది బిల్లులోకూడా చూపించడం లేదు. ఆ విధంగా రైతాంగం శ్రేయస్సును పూర్తిగా దెబ్బ తీస్తున్నారు. అలాగే ధర్మం అనే పేరుతో వర్తకులు రైతుల దగ్గరనుంచి డబ్బు వసూలు చేస్తున్నారు. అదికూడా బిల్లులో వ్రాయరు. ఇటువంటి ఘాతుక చర్యలద్వారా రైతాంగాన్ని దెబ్బ తీస్తూవుంటే యింకా మార్కెటు కమిటిల డబ్బు తీసుకుపోయి మునిసిపాలిటీలకు యివ్వడంవల్ల రైతుల శ్రేయస్సు పూర్తిగా దెబ్బతినే అవకాశం వుంది. కనుక అమెండుమెంటును నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. ఇదివరకు లోకల్ అడ్మినిస్ట్రేషను కమిటీలోకూడా దీన్ని వ్యతిరేకించినాము. యిప్పుడుకూడా వ్యతిరేకిస్తున్నాం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, మనం యిదివరకు మార్కెటు కమిటీలు ఏర్పరచాము. అవి ఒక విధంగా నడుస్తున్నవి. నడవవలసినంత బాగా నడవకపోయినా కొంతవరకు ఫరవాలేదు. Produce అమ్మకంలో సహాయం చేయలేని స్థితిలో మార్కెట్ కమిటీలు వున్నాయి. అందుకు రెండు కారణాలు వున్నాయి. ఒకటి-దానికి కావలసిన డబ్బు వున్నా అభివృద్ధి పరచుకునే management లేదు. రెండవది-Elected Body లేకుండా కలెక్టరుగారి చేతుల్లో వుంటోంది. ఉదాహరణకు గుంటూరు జిల్లా కలెక్టరుగారిని తీసుకుంటే—అనేక పనులు వుంటాయి. అందువల్ల ఏ డిపార్టుమెంటువారో చూసుకుంటారు, ఏమైనా తగాదా వస్తే అప్పుడు చూద్దాం లెమ్మని అనుకుంటూ వుంటారు గుంటూరు జిల్లా మార్కెటు కమిటీలో పొగాకు వుంది, వేరుశనగ వుంది, మిర్చి వుంది. ఇవన్నీ అమ్ముకోవాలంటే ఆ తూకాలు తూచేవారు సమయానికి రారు. డబ్బు యివ్వవలసిన ప్రకారం యిస్తున్నారా లేదా అని విచారించరు. వేలంపాట వేస్తారు. దాన్ని సరిగా నడపరు. అటువంటి పరిస్థితిలో యివి పెద్దపెద్దవిగా వుండకుండా కొన్ని areas devide చేసి పెద్ద పెద్ద జిల్లాలో చిన్న చిన్నవిగా పెడదాం అన్నారు. దానికి ఒక Act కూడా చేసినాం. కాని యింతవరకు కూడా అవి ఏర్పడలేదు. బహుశః దానికి ఎవరిని ప్రెసిడెంటు చేద్దాం అనే విషయం వారికి యింకా తేలలేదేమో మాకు తెలియదు. కాని అది Election కు పెట్టకపోవడం చాలా పొరపాటు. అది యిప్పటికైనా చేస్తే కొంత ఉపయోగ పడుతుంది. ఇదివరకు elected bodies గా వుండి వ్యాపారస్తుల తరపున ఒకరినో, యిద్దరినో నామినేట్ చేసేవారు. ఇప్పుడు అంతా గవర్నమెంటు నామినేషన్‌లోకి తీసుకున్నారు. ఇప్పుడు వచ్చిన సమస్య ఏమిటంటే, గోవిందరావుగారు తీసుకువచ్చిన బిల్లు మునిసిపాలిటీల్లో వున్నటువంటి మార్కెటింగు yards ఏమౌతాయి అని. ఇదివరకు మునిసిపాలిటీల్లోవున్న వాటికీ, మార్కెటింగ్ కమిటీలకు ఏమీ సంబంధంలేదు. కాని క్రిందటి తడవ మనంచేసిన శాసనంలో మునిసిపల్ ఏరియాలోవున్న marketing yards ఏర్పాటుచేసి declare చేసి ఈ marketing committees కు అప్పచెబుతాం అన్నారు. అది మంచిపద్ధతే అని అనుకుంటున్నాను. Marketing మొత్తం అంతా ఒకచోటే వుంటే, దానియొక్క అభివృద్ధికి వీలుఉంటుంది. అయితే ఇప్పుడు వారిదగ్గర డబ్బు ఎక్కువతాలేదు. ఇప్పుడు ఈ డబ్బులో అసలు మునిసిపాలిటీకి ఏమీ యివ్వకుండా తీసుకోవడం లేదు. ఆ విషయం మనవాళ్ళు జ్ఞాపకం పెట్టుకోవాలి. మునిసిపాలిటీలతో వున్న marketing yards ఎప్పుడు declare చేస్తారో అప్పటికి

దానికి ఎంత quanum వస్తుందో అది 10 సంవత్సరాల వరకూ యిస్తాం. తరువాత యివ్వం అన్నారు. ఇప్పుడు గోవిందరావుగారు యిచ్చిన అమెండుమెంటు ఏమిటంటే మీరు ఎటూ యిస్తున్నారు, ఆ యిచ్చేది వాళ్ళే వసూలు చేసుకునే అవకాశంయిస్తే సరిపోతుంది అని. కాని మీరు వసూలుచేసిన దాంట్లోంచి యిస్తాం అంటున్నారు. మన స్టేటు గవర్నమెంటు ఈ మధ్య finance commission కు పంపించిందేకాకుండా యింతకుముందు finance commission కూడా ఒక major principle ఒప్పుకో లేదు. ఆ principle ఏమిటంటే- Additional Excise అనేది అప్పవరకు Sales tax క్రింద State Government వసూలుచేస్తూ వుండేది. ఆ Sales tax క్రింద Sugar, Cloth, Tobacco ఈ మూడింటికీ వున్నటువంటి దాన్ని Central Government కు surrender చేశాం. అప్పుడు ఏ understanding తో చేశామంటే- అప్పటికి ఎంత డబ్బయితే మనకు వస్తున్నదో ఆ లెక్కలు వాళ్ళకు యిస్తే ఆ డబ్బు మనకు ప్రతిసంవత్సరం యిస్తాం అన్నారు. తరువాత మనప్రభుత్వం ఏమన్నదంటే అది సరిగాలేదు. మేము మీకు పంపించినప్పుడు Sales tax ధన 12 కోట్లరూపాయల వరకూ develop అయింది. కాని మాకు ఇచ్చేదిమాత్రం మొదట ఏ agreement ప్రకారం ఆ మొత్తం మాత్రమే యిస్తాం కాని ఎక్కువ యివ్వం అని అనడం న్యాయంకాదు ; అందు proportionate sales tax ఏ విధంగా అయితే పెరిగిందో ఆ proportionateలో మన amount పెంచి యివ్వండి, లేదా మాది మాకు యిస్తే మేమే వసూలుచేసుకుంటాం అని చెప్పారు. అలాగే స్టేటు గవర్నమెంటు సెంట్రల్ గవర్నమెంటును ఏదైతే కోరిందో, దాన్నే యిప్పుడు గోవిందరావు గారు కోరుతున్నారు. మునిసిపాలిటీలకు 10 సంవత్సరాల వరకే ఆ మొత్తం యిస్తామన్నారు. అట్లా చేయడంవల్ల మార్కెటు పెరిగేకొద్దీ ఆ పెరిగే ఆదాయం మునిసిపాలిటీలకురాదు. అందువల్ల, ఆ ఇచ్చేదాంట్లో చెరిసగం తీసుకోండి అన్నారు. నేను అనేది బహుశ, మరీ ఇబ్బందిగా ఉంటుందండి. అది గవర్నమెంటు గనుక agree అయ్యేటట్లయితే, ఒక 5 per cent తగ్గినప్పటికి, అసలు మొత్తంమీద మునిసిపాలిటీ కొంత తీసుకోవడం అవసరంఅనేది మనము decide చేస్తే, వాళ్ల income కాస్తా తీసుకోడానికి వీలుంటుంది ఆ తరువాత ఇంకొకటి. ఇప్పుడు ఇది ఇంతవరకు announce చేయలేదు. బహుశా త్వరగా announce చేస్తారేమో అనుకొంటాను. ఈ marketing societies ముందు notify చేయాలి, తరువాత ఏమైనా committees constitute చేయాలి. కాని ఇప్పుడు ఉన్నటువంటి, elected bodies, అక్కడక్కడ nominated bodies లేకపోతే working bodies వీరికి గవర్నమెంటు ఆదేశము ఇవ్వమని కోరుతున్నాను. ఏమంటె, ఇప్పుడు commodities అమ్మకం కాకుండా ఉన్నాయి. మిర్చిగాని, వేరుశనగగాని, పొగాకుగాని, చిన్న మంత్రిగారు చెప్పుతూ Tobacco Central Government నుంచి వచ్చి కొంటున్నారు. అని చెప్పారు. వారు చెప్పిన మాట నిజమే. మీ దగ్గర 5 లక్షల రూపాయలు ఉన్నాయి ; మీరెవరెవరు అమ్ముతారు అన్నారు. Details చెప్పకుండా, ఏమీ చెప్పకుండా వెళ్ళిపోయినారు. బహుశా, వాళికికూడా ఇప్పుడు గుంటూరు district నుంచి మిత్రులు, వారు చెప్పిందే. అయిదు లక్షల రూపాయలు తీసుకువచ్చామని చెప్పారు. ఎవరి దగ్గర కొంటామని ఏమైనా details చెప్పలేదు. వెళ్ళిపోయివారు. కాని నేను మనవిచేసేది ఏమిటంటె,

ఇక్కడ market committees కు కొంత డబ్బు ఉన్నది. లేకపోతే Banks లో వాటిలో, వీళ్ళ తరపున డబ్బు ఇచ్చేసి వీళ్ళచేత కొనిపించేసి ఆ డబ్బుచేత కావలసినటువంటి wear houses ఉన్నాయి. ఆ wear houses లో నిల్వ ఉంచుకొని; ఇవిగనుక కొనేసేటట్లయితే, అది కొననక్కరలేదు. దాదాపు 30 per cent మనం ఇస్తామంటేకూడా, వాళ్ళు ఏదైనా minimum rate ఏదైన ఉంటె అమ్మడానికి సిద్ధంగా ఉన్నారు. ఆ విధంగా ఇచ్చేటప్పటికి, వెంటనే relief వచ్చేటప్పటికల్లా market లో ఉన్నటువంటి dullness పోతుంది. ఆ విధంగా అన్నిచోట్ల చేసినప్పుడు మనము ఈ market committee లో పెట్టినటువంటి regularisation of market కాకుండా, ఆ తరువాత control of market కాకుండా, రైతాంగానికి వచ్చేటటువంటి ఇబ్బందులే కాకుండా, వ్యాపారస్తులవద్ద వచ్చే ఇబ్బందులే కాకుండా, weighments లో వాటిలో వచ్చేటటువంటి పొరబాట్లే కాకుండా అవన్నీ దిద్దడానికి ప్రయత్నం చేస్తున్నాము. దీనితోపాటు ఇది కొంత ప్రయత్నం చేసినట్లయితే ఏమవుతుందంటె, వాళ్ళకు తాత్కాలికంగా కొంత relief ఇస్తే, market down అయిపోకుండా, అది సమస్య కాదు—వారు ఆ మాట అంటె, మీరు ఒకప్పుడు ధర తగ్గించమంటారు, ఒకప్పుడు ధరలు పెంచమంటారు అని అంటారు. మేము ఎప్పుడూ regulated market కావాలని, ధరలు ఎప్పుడూ regulated గా ఉండాలనే basic principles మీద ఉంటామని లేకపోతే consumer కును, produer కును మధ్యలో 3 per cent కంటె ఎక్కువ పెరగకూడదు అని నా అభిప్రాయము: ఆ principle ను గనుక ఒప్పుకొన్నట్లయితే, వారిని బలపరచడం లేదు. ఇది intellectual వ్యవహారం అని అనడానికికూడా వీలులేదు. ఆ విధంగా చేసేటప్పుడు, ఈ అమ్మకములో వస్తున్నటువంటి వాటిలో వాళ్ళకు ఈ Banks లో తీసికోవచ్చు. Banks తో కాకుండా, ఇప్పుడు ఈ ware houses ఉన్నాయి. 'Ware houses కు డబ్బు ఇస్తామని అంటున్నారు. కాని జరుగుతున్నది ఏమిటంటె చిన్న రైతుపోతే, వాళ్లు తీసుకోరు. పెద రైతులు కూడా పోలేరు ఎందుకంటే ఉండేదిలేదు అక్కడ కాబట్టి ఏవరు accupy చేస్తున్నారు ఇది ? ఎవరైతే cities, towns లో ఉన్నారో వాళ్లే ఏమైనా ఈ ware houses వాటితో Banks తో మాట్లాడుకొని ఆ మొత్తముకూడ సర్దుకొని అవన్నీ వాళ్లు తీసుకొంటున్నారు. పైగా ఇంకొకటి జరుగుతున్నది. Ware houses లభించినట్లయితే ఆ ware house మొత్తము space అంతా వీల్లే ఉపయోగించుకొమ్మంటారు. చిన్న రైతు ఏమి యివ్వగలడు. అందువల్ల పెద్ద రైతు మొత్తము monopoly ఈ ware-house మీద మా చేతికి వచ్చిందని అనుకొంటాడు. ఈ monopoly చిన్న రైతు తీసుకొని దాచిపెట్టుకోడానికి వీలులేదు. తీసుకుపోయేదానినేమో వెంటనే తీసుకొనిపోతాడు, మరల బండి అవన్నీకూడా కావాలి, కష్టమవుతుంది, మళ్ళీ తెచ్చుకోవాలి. ఎప్పుడు వస్తాడో తెలియదు. ఆ తరువాత Central Government కు where-houses ఉన్నాయి, State Government కు ware-houses ఉన్నాయి ఉన్నప్పటికీ వాటిని Banks లో ఏమైనా ఇస్తారు అంటారు. గాని ,చెప్పేదంతా కంటికి అగుపడుతుంది గాని ప్రయోజనానికి వచ్చేటప్పటికల్లా చిన్న రైతాంగానికి, సామాన్య రైతాంగానికి, market కు వచ్చినవాళ్ళకు ఉపయోగపడడం లేదు. ఆ తరువాత Municipalities లో ఈ పేర library cess ఉన్నది. Municipalities ఈ library

cess ఇచ్చుకోవాలంటె వాళ్ళకు డబ్బు రావడంలేదు. అంతే మొత్తం మునిసిపాలిటీకి అధికారం ఇవ్వాలని కాదు. చెరిసగం aportion చేసుకొంటె నయం. ఇంకొకటి కూడా ఉన్నది. Markets బాగుచేయడం down చేయడం, అందతా మునిసిపాలిటీది; మనది కాదు; ఎందుకంటె sanitation అంతా కూడా మునిసిపాలిటీది. మళ్ళీ నేను అక్కడికి పోయి చేస్తానంటే వీలులేదు కనుక ఇవన్నీ చేయాలంటే, వాళ్ళకు staff ఎంత కావాలి. ఆ staff ఇచ్చినప్పుడు, కొంత వాళ్ల ఖర్చు చేసుకొంటారు. అందువల్ల అసలు major issue మనము ఒప్పుకొన్నాము. ఈ వచ్చినటువంటి మునిసిపాలిటీలో ఉన్నటువంటి areas ఏవైతే మనము declare చేస్తామో, notify చేస్తామో ఆ areas లో వాళ్ళకు అంతకుముందు వచ్చేటటువంటి డబ్బు ఏదైతే ఉన్నదో, దానిని మనము ignore చేయలేము. ఆ డబ్బు మేమే ఇస్తామని అంటున్నారు. మేమే ఇస్తామంటే వచ్చే చిక్కు ఏమిటంటే, మనము ఆలస్యం చేస్తే చిక్కు వస్తుంది. ఇప్పుడు పంచాయితీ సమితికి teaching grants రావడంలేదు. ఆ తరువాత Government లో ఆ డబ్బు adjust అయ్యేటప్పటికి చాలా కాలము పడుతుంది. ఎన్నాళ్లకోగాని accounts ఉన్న కూడా clarify కావు. వాళ్లు వసూలు చేసేటట్లయితే, వాళ్ళకు కొంత భాగము, 25 percent వీళ్ళకు ఇచ్చేసి, 20 పైసలు వీళ్ళకు ఇచ్చేసి, తక్కిన 30 పైసలు market yard కు ఇవ్వాలి అన్నా నాకు అంగీకారంగా ఉంటుందనే సూచన నేను చెపుతున్నాను. అందువల్ల మొత్తంమీద basic point ఏమిటంటే, మునిసిపాలిటికి వసూలు చేసుకొనేటటువంటి హక్కు అంతా వాళ్ళకు ఇవ్వడం మంచిది. అందువల్ల సత్యనారాయణరావుగారు ఒక మాట చెప్పారు. రైతాంగానికి ఎంత ఇబ్బంది అవుతుందని, దీంట్లో రైతాంగానికి ఇబ్బంది లేదు. మునిసిపాలిటీకి ఉన్నటువంటి సమస్య major point రైతాంగానికి సహాయం చేయడం కోసం వ్యాపారస్తులు, చిన్న దుకాణాల వాళ్లు, పెద్ద దుకాణాల వాళ్లు పరాయి ఊరి నుంచి రైతు వచ్చేటప్పటికల్లా వారిని అటూ ఇటూ లాగిపారేసి పీడిస్తున్నారు. దానిని రక్షించే దానికోసమే, ఈ market committees ఇవన్నీ వచ్చాయి. ఒక principle ఒప్పుకొన్నాము. కనుక ఆ basis మీద ఆ విధంగా ఆలోచించడానికి మనము ప్రయత్నం చేస్తే,మనము ఎక్కువ సహాయము చేసిన వాళ్ళము అవుతాము. అది ప్రభుత్వము కూడా ఆలోచించాలి. ఈ విధముగా వీళ్ళకు ఇవ్వడం, market ను control చేయడానికి కూడా కావలసినటువంటి డబ్బు కూడా తీసుకువచ్చి వాళ్ళకు, Banks ద్వారా ఇచ్చో, లేకపోతే State Banks ద్వారా ఇచ్చో, ఆ hypothecated వస్తువులకు అమ్ముకొనగలిగినటువంటి స్థితికి వస్తే, market కు మనము regulated చేయడానికి వీలవుతుంది. ఆ విధంగా చేయమని, అది ఎప్పుడు అమలు జరుపుతారో చెప్పితే, అందులో market committees ఏర్పరుస్తారా చెప్పాలి. కొత్తగా ఏ areas మార్చాలి, అది చాలా ఉన్నది Rules మాత్రం వచ్చింది of late మూడు అసెంబ్లీలలో market committees అట్లా అట్లా నెట్టుకుపోయి ఈ తడవ మాత్రం act చేశారు. అది అమలు జరపవలసిందని, ఇది కూడా అమలు జరిపితే effective గా, regulated market committees అటు producer కు, ఇటు consumer కు ఉండేటటువంటి స్థాయి పెంచి మనయొక్క produce కు మన

state లో ఉండేటటువంటి పరిస్థితి బాగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఇది ఒప్పుకొంటే బాగా ఉంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. చిననాగయ్య (ప్రత్తిపాడు) :— అధ్యక్షా, ఈ marketing yard, ఈ వాదనలలో ఈ యొక్క మునిసిపాలిటీ areas లో, ఈ market yard, ఈ committees, మరి విధానాలు చూస్తూ ఉంటే, దీనిమీద నూటికి 50 పైసలు చొప్పున అది మునిసిపాలిటీకి చెందాలి అని చెప్పి ఒకటి తీసుకొని వచ్చారు. ఇప్పుడు మునిసిపాలిటీస్ యొక్క ప్రస్తుతము ఉన్నటువంటి ఆర్థిక వనరుల దృష్ట్యా కూడా మునిసిపాలిటీలు ఎక్కువగా ఉపయోగాలు చేసుకొనే దానికి అనేక రకాల ఆదాయము, sources చేస్తున్నారు. మరి market committees లోంచి మునిసిపాలిటీకి భాగం అంటే, తనలో 25 పైసలు వస్తుందేమో. మరి ఈ market committees మీద ఎక్కువ income కు మునిసిపాలిటీలకు చేయడం కూడా అట్టే మంచిదికాదు అని నా అభిప్రాయము. దానికి కావలసిన పరిస్థితులు ఏమిటంటే, రైతులు మరి 30 మైళ్ళ నుంచి కూడా ఆ market centre కు ప్రతి సరుకు తీసుకువచ్చి అక్కడ అమ్ముకొని పోతున్నారంటే వాళ్ళకు రక్షణ ఏమిటి ? ఈనాడు కనుపించని స్థితిలో ఉన్నాము market committees. మన తిమ్మారెడ్డిగారు కూడా ఇక్కడనే ఉన్నారు కనుక, ఒక example Guntur market committee లో ఈ రోజుకు ....

డాక్టర్ టి ఎస్. మూర్తి :— ఒక clarification Sir, దానిలో కొద్ది భాగం మునిసిపాలిటీకి ఇవ్వమని అన్నారు. ఇవ్వకపోతే, వాళ్ళకు వదిలే 50 పైసలలో ఏమవుతుంది. రైతులు ఏ విధంగా benefit అవుతున్నారు.

శ్రీ ఎం. చిననాగయ్య :— ఈ పరిస్థితులలో మార్కెటింగు కమిటీలు ఫారమ్ అయినప్పుడు, వ్యవసాయదార్లు, ఉత్పత్తిదార్లకు సంబంధించి — వారి స్థితి ఏమిటి, వారికి రక్షణ ఏమిటి? వారి సరుకుకు హామీ పరిస్థితులు ఏమిటి, అవన్నీ చూడాలి. గుంటూర్ మార్కెటింగ్ కమిటీ యార్డులో జరుగుతున్న పరిస్థితులగురించి — లోగడ అసెంబ్లీ టైములో కంట్రీ టొబాకో, మిర్చిగురించి — call attention notice యిచ్చియున్నాము. అక్కడ యార్డులో వేలకొలది మిర్చిమూటలు, టిక్కీలు కట్టి ఉంటున్నవి. వర్షంపడితే షెడ్స్ వసతులు ఉండి రక్షణ కల్పించే స్థితి లేదు. ఈ మార్కెటింగ్ కమిటీ పరిపాలనా వ్యవస్థ స్పెషల్ ఆఫీసర్ అజమాయిషీలో ఉంటుంది. కలెక్టరుకు జనరల్‌గా administration side సరిపోతుందిగనుక ఈ యార్డు అభివృద్ధిగురించి ఏమి చేయగలరు? వ్యవసాయమంత్రిగారు శ్రద్ధవహించాలి. ఈ యార్డుమీదవచ్చే ఆయివేజు పెట్టి ప్రతి రైతు తెచ్చే సరుకుకు తగిన రక్షణ కల్పించి వర్షభీతి, అగ్ని ప్రమాదాలు లేకుండా చేయాలి. రోడ్ల లైటింగ్ వసతులు కలుగజేయాలి. ఎడ్లబళ్ల వస్తే వర్షాలలో చాల అవస్థగా ఉన్నది. యిలాంటివాటికి షెడ్లు యేర్పాటుచేయాలి. 25 పైసలు అంటున్నారు. ఆ income తో తృప్తిపడుతూ యివి మునిసిపాలిటీస్‌కు చెందించడం వాంఛనీయం కాదనే భావంతో విశదపరుస్తూ నాకు యీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదములు తెలుపుతున్నాను.

శ్రీ వి. పాలవెల్లి (చోడవరం) :-అధ్యక్షా, శ్రీ గోవిందరావుగారు ప్రవేశపెట్టిన యీ అమెండుమెంటు బిల్లును హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను. మున్సిపాలిటీస్‌కు రోజురోజుకు బరువు బాధ్యతలు పెరుగుతున్నవి. వారి కర్తవ్యం నెరవేర్చుటలో అనేక కష్ట నిష్ఠురాలు ఎదుర్కొంటున్నారు. వారికిఉన్న ఆర్థికపరిస్థితిచూస్తే ప్రస్తుత పరిస్థితులలో ఏ మునిసిపాలిటీకూడ స్వయం సంపూర్ణంగా లేదు. అటువంటి పరిస్థితులలో వాస్తవంగా వారు యెదుర్కొంటున్న సమస్యలదృష్ట్యా యీ అమెండుమెంటు చేయడం అవసరమని భావిస్తున్నాను. మునిసిపాలిటీస్‌లో ఉన్న మార్కెటింగ్ కమిటీలు వారికి కావలసిన యితర సౌకర్యాలు మునిసిపాలిటీస్ బాధ్యత వహించి చేయాలి శానిటేషన్ డ్రయినింగు యితరత్రా సౌకర్యాలు సంపూర్ణంగా చేయవలసిన బాధ్యత మునిసిపాలిటీ మీద ఉంటుందికాబట్టి వారి కర్తవ్య నిర్వహణకు దోహదకారిగా కొంత సొమ్ము రాబట్టమనికి అవకాశం ఉండటం అవసరమని భావిస్తున్నాను—మార్కెటింగ్ కమిటీ యిచ్చిన అధికారం సవరణ చేసి వసూలుచేసే అధికారం మునిసిపాలిటీకి యివ్వడం సమంజసమని దీనితో రెండు అభిప్రాయాలు ఉండవనేదానితో మంత్రిగారు ఏకీభవిస్తారని నమ్ముతాను. ఇక్కడ రెండు సవరణలు తెస్తున్నారు —amendment of section 12 Act No. 16 of 66:

After sub-section (1) of Section 12 of the Andhra Pradesh (Agriculture Produce and Livestock) Markets Act, 1966 (hereinafter referred to as the Principal Act the foliowing provison shall be added, namely "provided that in an area comprised within the local limits of the jurisdiction of a municipality included in the notified area fees to be levied, shall not exceed 25 paise for every 100 rupees of the aggregate amount." 50 పైసలనుంచి 25 పైసలకు దించితే రైతాంగానికి సౌకర్యం కలుగుతుంది. ప్రజానీకంతో చూస్తే రైతు అదనంగా పన్నులకు గురి అవుతున్నాడు. Sales tax consumers goods పన్నులు చాలక, భూమి శిస్తు యివన్నీ చెల్లించే రైతుమీద అతడిపంట మార్కెటుకు తెచ్చిన పరిస్థితులలో యీ విధంగా యింకొక పన్ను వేయడం సమంజసంగా లేదు. అది 25 పైసలకు తగ్గించడం సమంజసంగా ఉన్నది. రెండవది delete 29 section దీనివల్ల మార్కెటు కమిటీకి అధికారం వస్తుంది. మునిసిపాలిటీకి అధికారం అది delate చేసి వీరికి సంక్రమింప జేయాలని కోరుతూ దీనిని బలపరచవలసినదిగా కోరుతున్నాను—

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను. రైతు మార్కెటుకు తెచ్చే ఉత్పత్తి సరుకు మీద ద్వంద్వ పరిపాలన—మార్కెటింగ్ కమిటీ, మునిసిపాలిటీ రెంటికీ అధికారం ఉన్నది. అసలు యీ మార్కెటింగ్ కమిటీలు అనేవే ఒక విధంగా అనవసరమనే నేను అభిప్రాయ పడుతున్నాను. నా అనుభవంలోతెలుసు. మా జిల్లాలో మార్కెటింగ్ కమిటీలు మంత్రిగారు చూసి అవి ఏమి పని చేస్తున్నవో చెబితే తెలుస్తుంది. వాటి పని మాకు తెలియుటలేదు. వ్యాపారస్థుల దయాదాక్షిణ్యాలమీద రైతులను వదులుతున్నారు. లేక హౌసింగ్స్ లేవు. బండ్ల ఎడ్లను దింపుకునేందుకు నీడలేదు. బండ్లుతెచ్చి నిలబెట్టితే వర్షం వస్తే తడిపోవడం జరుగుతోంది. మార్కెటింగ్ కమిటీ డబ్బు వసూలు చేస్తారు.

అది సూపరింటెండెంట్ క్లార్కు జీత భత్యాలకే సరిపోతోందో లేదో వారే చెప్పాలి. బండికి నాలుగణాలు, ఎనిమిదణాలు డొనేషన్ క్రింద జమకట్టుకొని చేసుకొంటున్నారు గాని రైతు గురించి ఏమీ చూడటం లేదు. మునిసిపాలిటీ ఉన్నచోట యిదివరకు మార్కెటుకు వచ్చిన కూరగాయలకు అరుగో, తిన్నో, ఏర్పాటు ఉండేది గాని మార్కెటింగ్ కమిటీ ఏమీ చేయలేదు. ఇవి ఎన్నిక అయినవి కాదు. మునిసిపాలిటీస్‌లో ఉన్నటువంటి మార్కెట్సుకు మ్యునిసిపల్ అజమాయిషీ క్రింద రెగ్యులేట్ చేసే అధికారం యిస్తే సరిపోయేది. గ్రామాలలో పంచాయితీలకు యిస్తే సరిపోయేది. మునిసిపాలిటీస్‌లో ఎన్నిక అయిన సభ్యులుంటారు. మార్కెటింగ్ కమిటీలవల్ల యిబ్బందులున్నవి. ఇందులో, రైతులవల్ల ఎన్నికై వచ్చిన వారు కారు. వీరు వ్యాపారస్థులను లోబర్చుకొని చేయడం జరుగుతోంది. ఈ మార్కెటింగ్ కమిటీలు నిరర్థకమని అభిప్రాయ పడుతున్నాను. ఈ మార్కెటింగ్ కమిటీలు రుసుం వసూలు చేస్తున్నందువల్ల మునిసిపాలిటీస్ ఆదాయం తగ్గించడం సబబు కాదు-వారు వసూలు చేసి మునిసిపాలిటీకి వాటా యిస్తారు కదా అంటున్నారు. కాని అది, కేంద్ర ప్రభుత్వం మనకు ఒక్సైజులో యిచ్చే వాటా మాదిరిగా ఉంటుంది. మునిసిపాలిటీస్ అభివృద్ధి అరికట్టే బదులు వారికే, ఆ వసూలు చేసుకునే అధికారం యివ్వడం మంచిదని అభిప్రాయ పడుతున్నాను. ఈ ఉన్న ఫీజు కూడ 50 నుంచి 25 కు తగ్గించాలని కోరుతున్నాను.

శ్రీ టి. సి. రాజన్ :—అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు Market Committee అనేది, రైతులయొక్క సరకులను ఒక సంస్థద్వారా అమ్మడానికి సరైన ధరలను, సరైన మార్కెటింగ్‌ను చూపెట్టడానికి ఏర్పడిఉండే సంస్థ. దాని నిర్వహణకు, రైతులయొక్క యోగక్షేమాల గురించి శ్రద్ధచేయడానికిగాను 100 కి 50 పైసలు వసూలు చేస్తున్నారు. ఈ డబ్బు యిప్పుడు మునిసిపాలిటీకి కూడ కొంత యివ్వాలని అనడం, వీరి వాదన చూస్తే—సరుకులు మునిసిపాలిటిలోకి తీసుకుపోతున్నారు. కాబట్టి దానిని నిర్వహించే బాధ్యత మునిసిపాలిటిపైన కూడ ఉన్నది కాబట్టి వారికి కూడ కొంత యివ్వాలనే ధోరణి కనబడుతున్నది. అసలు రైతులు మునిసిపాలిటిలోకి ఎక్కడికైనా సరుకులు తీసుకుపోతే మునిసిపాలిటీలో వాటిని నిర్వహిస్తున్నవారి సంగతి ఏమి అవుతుందనే విషయం ఆలోచన చేయాలి. కాని యిది కేవలం రైతులయొక్క యోగక్షేమాల కోసం ప్రత్యేకించబడిన సొమ్ము. దీనిని యింకో విధంగా ఉపయోగించడం, దీనిని మరొకరు కోరడం చాల అన్యాయంగా ఉంటుంది. ఈ రోజు మునిసిపాలిటి వారికి 25 పైసలు ఎప్పుడైతే యిచ్చామో దానిని ఆధారం చేసుకొని పంచాయితీలు కూడ కోరే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ సాంప్రదాయం మంచిదిగా కనబడడం లేదు. ప్రత్యేకంగా మార్కెటింగ్ కమిటీలో రైతులయొక్క యోగక్షేమాల కోసం ప్రత్యేకించిన డబ్బును యితరత్రా వినియోగించకుండా ఉండడానికి ఆలోచన చేయాలి. రేపు మునిసిపాలిటి వారియొక్క ఖర్చులు పెరిగినప్పుడు ఆ మునిసిపాలిటి వారి ఒత్తిడిపైన పన్నును పెంచడం కూడ సాధ్యం అవుతుంది. కాబట్టి దీనిని నేను వ్యతిరేకిస్తూ ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని గోవిందరావుగారిని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎన్. రాములు :—అధ్యక్షా, రైతుల దగ్గరనుంచి వసూలు చేస్తూ ఉండే పన్నును మార్కెటింగ్ కమిటి వసూలు చేయడమా, మునిసిపాలిటి వసూలు చేయడమా లేకపోతే రెండూ వసూలు చేయడమా అనే చిన్న సవరణ తెస్తున్నారు. మార్కెటింగ్ కమిటి ఎలాగ వసూలు చేస్తున్నది 100 కి 50 పైసలు. అందులో కొంత భాగం మునిసిపాలిటీకి యిస్తున్నది. ఆ యిచ్చేది మార్కెటింగ్ కమిటి ద్వారా యివ్వకుండా నేరుగా మునిసిపాలిటి వసూలు చేసుకోడానికి అవకాశం కలుగజేస్తే బాగా ఉంటుందని గోవిందరావుగారు ఈ బిల్లులో సూచన చేశారు. సూచన మాత్రం చాల చిన్నదిగా కనబడినా యిందులో చాల ప్రమాదం ఉన్నదని నేను భావిస్తున్నాను. మార్కెటింగ్ కమిటీస్ అనేవి రైతుల సౌకర్యార్థం ఏర్పడ్డాయి. అయితే యిందులో కొంత మొత్తాన్ని మునిసిపాలిటీకి ఎలాగా యిస్తున్నారు కాబట్టి ఆ యిచ్చేది వారిద్వారా ఎందుకు పుచ్చుకోవడం, మేము నేరుగా రైతుల దగ్గరనుంచి వసూలు చేసుకోవడం బాగా ఉంటుంది గదా అని అనుకుంటున్నారు. కాని మార్కెటింగ్ కమిటి మునిసిపాలిటీకి ఎందుకు యిస్తున్నది. Lighting, sanitation తదితర సౌకర్యాలు ఆ market కు కలుగజేయడానికి యిస్తున్నది గాని మునిసిపాలిటీలో వసూలు చేస్తున్నాము వారి అధికారంలో ఈ area ఉన్నది కాబట్టి అందుగురించి యిస్తున్నారని నేను అనుకోవడం లేదు. ఆ విధంగా యిస్తూ ఉన్నప్పుడు యివ్వాళ మునిసిపాలిటీకి ప్రత్యేకంగా వసూలు చేసుకొనే హక్కు ఉండాలని కోరడం యిది రైతులకు చాల వ్యతిరేకంగా ఉంటుందని నేను భావిస్తున్నాను. ఈనాడు రైతులు ఏ సామాను తెచ్చినా, తల బరువులు తెచ్చినా, మరేది తెచ్చినా ఆ బరువు మార్కెట్‌లో పెట్టినందుకు ఆ సేల్సు అనే పేరుతో తప్పనిసరిగా మునిసిపాలిటీలు వసూలు చేస్తున్నాయి. ఈనాడు రైతులు వారు తెచ్చిన సరుకును అమ్ముకోడానికి 100 రూపాయలు ఖరీదు చేసేదానికి 50 పైసలు మార్కెట్ కమిటీలు వసూలు చేస్తున్నాయి. రైతులమీద యిది sales tax వంటిది. అటువంటి salestax ను ఈనాడు రైతులు మార్కెట్ కమిటీకి ఎందుకు కడుతున్నారు ? రైతులు గ్రామగ్రామాల నుంచి తెచ్చిన సరుకు యిక్కడ వర్షం వచ్చినా, మరే ప్రమాదం వచ్చినా పాడుకాకుండా వర్తకుడు తూనికలో గాని మరే యితర దానిలో గాని మోసం చేయకుండా తగు రక్షణలు కల్పించడానికి ఒక కమిటి అని ఏర్పాటు చేశారు. ఆ కమిటి సౌకర్యాలు కలుగజేయకుండా అక్రమాలు చేస్తుంటే దాని దారి వేరు దానిని చర్చించవచ్చు. అలా వసూలు చేస్తున్న ధనంలో కొంత సొమ్ము ఎలాగా మునిసిపాలిటీకి యిస్తున్నారు. కాని ప్రత్యేకంగా వసూలు చేసుకోవాలని మునిసిపాలిటి కోరితే రేపు ప్రొద్దున పంచాయితీలు కూడ—ఇవ్వాళ జిల్లా మొత్తానికి మార్కెటింగ్ కమిటి ఉండవచ్చు. పెద్ద పెద్ద పంచాయితీలలో మార్కెటింగ్ కమిటీలు పెట్టినప్పుడు ఆ పంచాయితీలు కూడ—వసూలు చేసుకోడానికి మాకు కూడ హక్కు కావాలని కోరవచ్చు. ఆ విధంగా వసూలు చేసినప్పుడు రైతుల సౌకర్యార్థం ప్రత్యేకంగా విధించబడిన market fees మార్కెట్‌లో రైతుల సౌకర్యార్థం ఉపయోగింపబడక సాధారణ కార్యక్రమాలకు వినియోగింపబడడానికి అవకాశం ఉంటుంది. మునిసిపాలిటి develop చేసుకోడానికి ఎన్నో పన్నులు వేసుకొనే దానికి మునిసిపాలిటి చట్టంలో అవకాశం ఉన్నది. అది ఈ చట్టంలో కోరడం నాకు సబబుగా కనబడలేదు. గోవిందరావుగారు 50 పైసలు ఉన్నది. 25 పైసలకు తగ్గించమని కోరితే నేను

చాల సంతోషించేవాడిని. రైతులమీద అటువంటి భారం తగ్గకుండా ఆ భారం ఉండనీ 50 పైసలలో 25 పైసలు మార్కెటింగ్ కమిటీవారు తీసుకొని 25 పైసలు మునిసిపాలిటీవారికి యివ్వాలని కోరడం, సామాన్య రైతాంగం ఎక్కడనుండో తెచ్చుకునే సరకులకు భద్రత చేకూర్చడానికి అవకాశం లేని పద్ధతులలో మార్కెటింగ్ కమిటీలను పెట్టి ఆ మునిసిపాలిటీలను అభివృద్ధి చేయడానికి ఉపయోగబడుతుంది. మునిసిపాలిటీలో ఉండే ప్రజలమీద అధికంగా పన్నులు వేయకుండా ఉంటుందనే భావంతో వారు ఈ బిల్లు తెచ్చారనుకుంటున్నాను. ఈనాడు 50 పైసలు వసూలు చేస్తున్నది ఎక్కువ. తక్కువ చేయాలి అనేంతవరకు గోవిందరావుగారి బిల్లును నేను సమర్థిస్తున్నాను, మునిసిపాలిటీలకే అవకాశం యివ్వాలన్నపుడు రేపు పంచాయతీలు కోరవు అనేది ఎక్కడా లేదు. మునిసిపాలిటీలు, పంచాయితీలు అన్నిటికీ ఈ విధంగా పంపకాలు చేస్తే, మార్కెటింగ్ కమిటీస్ ఎందుకు ఉద్దేశింపబడి నిర్మాణం గావింపబడినవో దానికి వ్యతిరేకంగా కార్యకలాపాలు జరుగుతాయి కాబట్టి ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని గోవిందరావుగారిని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అధ్యక్షా, చాల సంతోషం. ప్రశ్న జవాబు రెండు అక్కడనే వచ్చినాయి. గోపాలకృష్ణయ్యగారు చెప్పిన మాటకు జవాబు చెప్పాలి. State taxes Central Government వసూలు చేసుకుంటే States కు వచ్చే భాగంలో States కు న్యాయం జరిగడం లేదా అన్నారు. దానికి ఒక్కటే చిన్న మాట. ఇక్కడ వసులు చేసే పన్ను యిక్కడనే ఖర్చు పెడుతున్నాము కాబట్టి State Government ఏమి దానిలోనుంచి తీసుకోవడం లేదు. ఆ వాదం పూర్తిగా సక్రమం కాదేమోననిపిస్తున్నది. ఎందుకంటె వారు చెప్పిన దానిలో ఒక మాట ఉన్నది. మునిసిపాలిటీలకు యిదివరకు యిస్తూ ఉండిరి గదా దాని సంగతి ఏమి అన్నారు. ఇది న్యాయమే. నేను కాదనేదానికి వీలు లేదు. గంగాధర్ మాట్లాడినా, నాగయ్య మాట్లాడినా, టి. సి రాజన్ మాట్లాడినా, మరొకరు మాట్లాడినా, యిక్కడ Municipal Chairman, Ex-Municipal Chairman ఉన్నారు, వీళ్ళందరి వాదం కూడ మంచిదే బాగానే ఉన్నది. ఇప్పుడే ఒక ప్రముఖ నాయకుడితో మాట్లాడుతూ ఉంటే, మునిసిపాలిటీలలో ఉండే ఆదాయం, సినిమాలలో వచ్చే ఆదాయం సక్రమంగా వసూలు చేసుకొనేటట్టుగా ఉంటే యిప్పుడు మునిసిపాలిటీలో వచ్చే నష్టాలు నాలుగు నష్టాలను పూడ్చుకొనే దానికి అవకాశం ఉన్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—గవర్నమెంటు కూడ వేసిన పన్నులన్నీ పెద్దవాళ్ళ దగ్గర వసూలు చేస్తే 15 సంవత్సరాలవరకు పన్ను వేయనక్కరలేదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—నేను సంపూర్ణంగా ఒప్పుకుంటున్నాను. Leakages అనేవి ప్రతిచోట ఉన్నాయి. ఈ leakages లేకుండా, చేసుకోవడమే అక్కడ ఉండేటటువంటి ప్రతినిధుల యొక్క ప్రత్యేకమైన బరువు అనండి బాధ్యత అనండి. అందువల్ల మనవిచేస్తున్నాము. మార్కెటింగ్ కమిటీస్ ద్వారా జరిగే కార్యక్రమాలలోనే మునిసిపాలిటీస్ యొక్క బాధ్యతను కూడ నిర్వహించబోతున్నారు. ఎందుకంటే అక్కడకు వచ్చే బండ్లు మొదలైనవి అంతా ఊరంతా ఎక్కడంటె అక్కడ నిలుపుకోకుండా దానికి సక్రమమైన yard ఏర్పాటు చేయడం, నీళ్ళు త్రాగించడానికి కనబడిన

కుళాయి దగ్గరికి ఎద్దును తోలుకొనిపోకుండా వాటికి నీటి సౌకర్యం ఏర్పాటు చేయడం. ఈ markets బాగా అభివృద్ధికి వచ్చేటట్లుగా ఉంటే towns లో Hotels బాగా అభివృద్ధికి వస్తాయి. సినిమాలకు బాగా వసూళ్ళు అవుతాయి. ఇంకా అనేక విధాలుగా towns యొక్క ఆదాయం పెంచేదానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు marketing సక్రమంగా లేదు అనే ఉద్దేశ్యంతోనే marketing Committees, yards యివన్నీ పెట్టడం. తగిన బందోబస్తుచేసి వాటి ఆదాయం పెరిగేటట్లు చేయడం. గొఱ్ఱె బలిస్తే గొల్లవానికి లాభం అని అంటారు. గొఱ్ఱె తాను తిండి తిని బలిశానమకుంటుంది. దానిని మేపే shepherd కు ఆదాయం వస్తుందనే సంగతి ఉన్నది. అందువల్ల market yards సక్రమంగా function చేసేటట్లుగాఉంటే దానివల్ల మునిసిపాలిటీలకు కూడ సౌకర్యం ఉన్నదని మనవిచేస్తున్నాను. గోవిందరావు గారు sugar factory లు వున్నచోట roads చెడిపోతున్నాయి అన్నారు. దానికి ఖర్చు పెట్టాలని ప్రభుత్వం కొంతడబ్బు ఏర్పాటుచేసినది. అది ఖర్చుపెట్టకుండా పోయిన రోజులు కూడ వున్నాయి. Particular గా ఎక్కడ ఖర్చుపెట్టాలనో అక్కడ ఖర్చుపెట్టకుండా పోవడం కూడ జరిగింది. ఏ Sugar factory area లో అయినా సరే అది ఎట్లాజరిగితే బాగాఉంటుందనే సూచనలు సభ్యులు యిచ్చేటట్లుగా వుంటే నేను తప్పనిసరిగా వారితో, ఉద్యోగస్థులతో కలిసి చర్చచేసి.......

ఒక గౌరవసభ్యుడు :—Sugar canlcess మీద కొన్ని సూచనలు యిదివరకే వున్నాయి. మునిసిపల్ area లో ఒక్క దమ్మిడికూడ Sugar cane cess నుంచి యివ్వడంలేదు అందులో కొంత percent మునిసిపాలిటీలకు యివ్వాలని యిదివరకే కొన్ని మునిసిపాలిటీలు అడిగిన సందర్భాలు వున్నాయి.

శ్రీ కె గోవిందరావు :—ఒక specific purpose కోసం వసూలు చేసిన తరువాత ఆ amount 30 పర్సెంటే అన్ని జిల్లాలలో distribute చేయడంలో న్యాయం ఏమి అని అడుగుతున్నాను. ఇప్పుడుకూడ అంతే.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—Head మారింది. కొంచెం చూసుకోవాలి. Hither to it was Sugar cane cess. Now it is purchase tax.

శ్రీ కె. గోవిందరావు:—పేరు ఏది పెడితే నేమి ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అదే నేను చెపుతున్నాను. Head మారింది అని. ఇందాక రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ "మార్కెట్ యార్డ్సులో వుండవలసినన్ని వసతులు లేవు" అన్నారు. నాకు ఆ difficulties తెలుసు; అవన్నీ చేయడానికి సిద్ధంగా వున్నానని చెబుతున్నాను. తద్వారా మునిసిపాలిటీస్‌కి ఆదాయం పెంచడానికి అనేకమైన మార్గాలు వున్నాయి. ఈ మార్కెట్ యార్డ్సు, కమిటీస్ అక్కడ శక్తివంతంగా పనిచేయగలిగినప్పుడు, సక్రమంగా పనిచేయగలిగినప్పుడు indirect గా మునిసిపాలిటీ ఆదాయం పెరగడానికి తప్పకుండా వీలు వుంటుందని మనవిజేస్తున్నాను. ఈ సదుద్దేశాలన్నింటితో సబ్-కమిటీలో చర్చచేశారు. ఒక చట్టం చేశారు. గోవింద రావు గారికి అనకాపల్లి మునిసిపాలిటీతో ప్రత్యేకమైన సంబంధం వున్నది. అనకాపల్లి మునిసిపాలిటీ కొంచెం బాగాపనిచేసే—

శ్రీ కె. గోవిందరావు :—''ప్రత్యేకమైన సంబంధమేమీ'' లేదు. నేను మెంబర్‌ని.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆ విధంగా చెప్పడంలో తప్పేమీ లేదు. మార్కెట్ యార్డ్స్ నుండి కొంత ఆదాయం మునిసిపాలిటీస్‌కి రావడానికి అవకాశం వుంది. రైతుకు కావలసిన సదుపాయాలన్ని చేయవలసిన అవసరమున్నదనే దానిలో రెండు అభిప్రాయాలు లేవు. ఉయ్యూరుగాని, సామర్లకోటగాని—షుగర్ కేన్ ఏరియాస్‌లో సరియైన approaches లేక ఆ పల్లెటూళ్ళలో రైతులు ఎన్నో యిబ్బందులు ఎదుర్కొన వలసివస్తున్నది. అక్కడ ప్రత్యేకమైన సదుపాయాలు చేయవలసిన అవసరమున్నదని మనవిజేస్తున్నాను. ఇదికూడా మునిసిపాలిటీలో ఒక భాగంగా వుంటూ, అక్కడ వారికి కావలసిన సదుపాయాలు చేయడంలో అభ్యంతరాలేమీ వుండవని నేను ఆశిస్తున్నాను.

గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లుగా పదేళ్లు కావచ్చింది. బహుశా రెండు మూడు మాసాల్లో-యీ మార్కెట్ యార్డ్స్ కొత్త చట్టం ప్రకారం ఫంక్షన్ చేయడానికి వీలువుంటుందని మనవిజేస్తున్నాను.

గోవిందరావుగారు ఏ విషయాలు ప్రభుత్వ దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకురాదలుకున్నారో ఆ విషయాలన్ని వారి దృష్టికి వొచ్చాయని మనవిజేస్తు యీ అమెండింగు బిల్లు విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్ కావాలి. గోవిందరావు తీసుకొచ్చినది—Original Act Section—25 amend చేయమని 25 వ సెక్షను క్రింద మునిసిపాలిటీ వసూలు చేసేది మార్కెట్ యాక్ట్‌లో వసూలు చేయడానికి వీలులేదు. ఉదాహరణకు—ఆ విధంగా కాకినాడ మునిసిపాలిటీలో రెండు లక్షల రూపాయలు పోతుంది. అనకాపల్లిలో 50 వేలయివుంటుంది. ఆ విధంగా మునిసిపాలిటీకి దెబ్బ తగులుతుంది. దీనిని ఏ ఉద్దేశంతో తీసుకు వచ్చారో నాకు తెలియదు కాబట్టి, గోవిందరావు ఆ విషయం సభ్యుల దృష్టికి తీసుకురావడం మంచిది. సరుకుల కోను గోలులో ఆ fees ఎలాగూ కొనేటటువంటి ప్రజల నుండి వసూలు చేస్తారు. తద్వారా ఒక విధమైన ఆర్థిక స్తంభన ఏర్పడుతుంది. దీనిని కొంచెంలోతుగా ఆలోచించాలి. కొంచెం టైము తీసుకున్నా ఫర్వాలేదు. తొందరపడవలసిన అవసరం లేదు. రైతులకు కూడా నష్టంలేదు. ఇది అనుభవంతో తమ దృష్టికి తీసుకు వస్తున్నాం. కొంచెం టైముతీసుకుని, పరిశీలనచేస్తాను అని వాయిదా కోరడం మంచిదికాని, స్ట్రెయిట్‌గా పార్టీ బలమంతా ఉపయోగించడం మంచిదికాదు. టైము తీసుకుని పరిశీలించమని ప్రార్థిస్తున్నాను;

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, ఈ సవరణ బిల్లును ప్రవేశపెడుతూ కొంత వివరంగానే దీని ఉద్దేశాన్ని చెప్పానని నేను అనుకున్నాను. మిగతా సభ్యులు దీనిని చదవకపోయినా, కనీసం మంత్రిగారైనా చదువుతారనుకున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—చదివాను.

శ్రీ కె. గోవిందరావు :—మంత్రిగారు చదివి, ఆలోచించివుంటే యీ రకమైన నిర్ణయానికిగాక సరియైన నిర్ణయానికే వచ్చివుండేవారని నేను భావిస్తున్నాను. House లో మావైపునకూడా కొంత decide అయినది. అయితే దానికి కారణం మరేమిలేదు. ఈ బిల్లుయొక్క ఉద్దేశమేమిటో కొంచెం జాగ్రత్తగా చదివివుంటే—యిది యీషణ్మాత్రంకూడా రైతులకు నష్టం కలగచేసేది కాదని అర్థమవుతుంది. రైతులకు నష్టంకలగబోతున్నదనే బాధతో మిత్రులు మాట్లాడి వుంటారని అనుకుంటున్నాను. వారి ఉద్దేశాన్ని నేను శంకించడం లేదు. వారు పొరపాటుగా అభిప్రాయ పడుతున్నారని మాత్రమే నేను అనుకుంటున్నాను. రాఘవరెడ్డిగారు అసలు మార్కెట్ కమిటీ ఎందుకు ? అన్నారు. తెలంగాణా ప్రాంతంలోని పొజిషన్ నేను చెప్పలేను గానీ, ఆంధ్ర ఏరియాకు సంబంధించినంతవరకూ యీ మార్కెట్ కమిటీస్ వుండడం కొంతవరకూ వుపయోగం వున్నదని నేను మనవి జేస్తున్నాను. రైతుకు కావలసిన సదుపాయాలు త్వరితంగా కలుగజేయవలసిన అవసరం చాలా ఎక్కువగా వున్నదని నేను మొదటినుండీ మనవిజేస్తున్నాను. ఇవన్నీ చేయడానికి డబ్బు అవసరం లేదా అంటే వున్నది. ఈ అమెండుమెంటు జాగ్రత్తగా చదివితే తెలుస్తుంది. ఈ మార్కెట్ కమిటీ డబ్బు వసూలు చేయకూడదని ఎక్కడా లేదు. అయితే, రైతాంగం కొరకు వసూలు చేస్తున్న డబ్బు మునిసిపాలిటీకి యిచ్చేస్తున్నాం అనే పద్ధతిలో యీ అమెండుమెంటును అర్థం చేసుకుంటే అది పొరపాటు అని మాత్రం మనవి జేస్తున్నాను. ఇందులో వున్నది ఒకే సమస్య. ఎం. డి. ఎం. ఆక్టు—పాత యాక్టు ప్రకారం మునిసిపాలిటీలకు కొంత డబ్బు వసూలు చేసుకుంటున్నారు. ఆ వసూలు చేయడం మునిసిపాలిటీలకు బదులు మార్కెటు కమిటీయే వసూలుచేసి అందులోంచి మునిసిపాలిటీకి తిరిగి రీ ఇంబర్స్ చేస్తారు పదేండ్లు అని వున్నది. ఇట్లా ఎందుకు ? మునిసిపాలిటీలే వసూలు చేసుకుంటాయి, ఎందుకంటే వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు సెంటరుకు స్టేటుకు వసూలుచేసి యివ్వవలసినవాటిలో ఆలస్యమవుతున్నట్లే ఇక్కడకూడ జరుగుతుందని భీతుకుగా వుంది. కాబట్టి మునిసిపాలిటీలకు ఎంత వస్తుందో ఆ మేరకే వారిని వసూలు చేసుకోనివ్వాలనికోరుతున్నాను. ఇట్లా అయితే రైతుకు ఏవిధంగా నష్టము కలుగుతుందో నాకు అర్థం కావడం లేదు. మా మిత్రులు జాగ్రతగా చూచివుండకపోవడం వల్లనే రైతులకు నష్టం అని చెబుతున్నారనుకుంటున్నాను. ఇందులో ఇంకొకటి కూడ వున్నది. 50 పైసలనుంచి 25 పైసలు అని నేను సవరణపెట్టాను. 50 పైసలు చాల ఎక్కువగావున్నది. దీని ప్రకారం రాష్ట్రం మొత్తంమీద కొన్నికోట్ల రూపాయలు వసూలవుతుంది. అయితే, ఎంత వరకు సక్రమంగా ఖర్చవుతుందనేది తరువాత ఆచరణలో చూడవలసిన విషయం. అందువల్ల 25 పైసలు మాత్రమే వసూలుచేస్తే మునిసిపాలిటీలకు వెళ్లేది 10 పైసలు మాత్రమే వుంటుంది. మీరు 25 పైసలు వసూలుచేసుకుంటారు, మునిసిపాలిటీలు 10 పైసలు వసూలు చేసుకుంటే మొత్తం 35 పైసలే అవుతుంది, యీ విధంగా రైతాంగానికి 15 పైసలు మిగులుతుంది. 50 పైసలే మంచిది, యాక్టు పాస్ చేశాము అనవచ్చు. అయితే, నామట్టుకు నేను అంగీకరిస్తున్నాను. కాని మునిసిపాలిటీలకు

ప్రభుత్వం ఎంత వసూలుచేసి యివ్వబోతున్నారో ఆ మేరకు వారినే వసూలు చేసుకోనివ్వాలని కోరుతున్నాను. మిగతాది మార్కెటు కమిటీ వసూలు చేసుకుంటుందని సవరణ అంగీకరించేటట్లయితే నాకు అభ్యంతరం లేదు. అయితే 2 ఏజెన్సీలు వసూలు చేయడమా అనే సమస్య వున్నది. మంచిదని నేను హర్షించను. కాని అనుభవంలో గవర్నమెంటు వసూలు చేయడం, మునిసిపాలిటీలకు రియింబర్స్ చేయడం అనే పద్ధతి ఎన్ని యిబ్బందులు వస్తున్నాయో నేను యిందాక సవివరంగా మనవి చేశాను. టీచింగ్ గ్రాంట్సు యివ్వడం లేదు, హెల్త్ గ్రాంట్సు యివ్వడం లేదు, యుటిలైజేషను సర్టిఫికేట్ అనో యింకొకటనో కారణాలు చెప్పి 6 సంవత్సరాలనుంచి మునిసిపాలిటీలకు రావలసిన ఫండ్సు యివ్వడం లేదు. అవి ఎండి పోతున్నాయి. ఇంకా వారిని బాధ పెట్టడం ఎందుకు ? ఉన్నది వారిని వసూలు చేసుకోనిచ్చి మిగిలినది 50 పైసలలో—మార్కెట్ కమిటీని వసూలు చేసుమనండి. దీనివల్ల ఏ రైతాంగానికికూడ యిబ్బంది కాదు. మార్కెటు కమిటీలు వుండాలని, యీ ఆక్టు సక్రమంగా ఫంక్షను చేయాలని, రైతాంగానికి ఉపయోగపడాలని నేను పదేపదే మనవి చేస్తున్నాను. మా మిత్రులుకూడ చెప్పేది ఏమంటే— రైతుల దగ్గర వసూలుచేసే డబ్బంతా పట్టణవాసులకు యిచ్చేస్తారున్నట్లుగా పొరపాటు పడవద్దని మనవిచేస్తున్నాను. ఇందులోవున్న అమెండుమెంటు సక్రమంగా అర్థం చేసుకుంటే ఒక నయాపైస కూడ అదనంగా మునిసిపాలిటీకి యివ్వడంలేదు. మునిసిపాలిటీకి రావలసిన వాటా ప్రభుత్వం వసూలుచేసే బదులు వారినే వసూలు చేసుకోనివ్వమంటున్నాను. మంత్రిగారు దీనిని పునరాలోచన చేసి డెమొగాగిలోకి పోకుండా రైతులకు మునిసిపాలిటీకి బాధ్యతవుందనే పద్ధతిలో ప్రభుత్వం తరపున ఒక ప్రతినిధిగా వారు మాట్లాడితే బాగుంటుందని విశ్వసిస్తూ, దీనిని ఆమోదించాలని నేను కోరుతున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అన్ని యోచనలు అనేకదఫాలు చేశాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మునిసిపాలిటీలకిచ్చే డబ్బుకు రెండు ఏజన్సీలుంటే యిబ్బంది అనుకుంటే వారికి ప్రపోర్షనేటుగా ఇంత యిస్తామనేది డిసైడ్ చేస్తే కంటిన్యుషన్‌గా వారికి వెడుతుంది. 50 పైసలు అన్నా, 25 పైసలు అన్నా అందులో ఒక పోర్షను 20 పైసలుగాని, 15 పైసలుగాని కంటిన్యూషన్‌గా ఇస్తామంటే మునిసిపాలిటీకి అగ్రిమెంటుకు రావడానికి సౌకర్యమవుతుంది.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అగ్రిమెంటుకు రావడానికి ఇందులో డిఫికల్టీ లేదు. ఇది ఒక సలహా. It is Perhaps, as you think, a complited affair చట్టములో ఇంతకుముందర సంవత్సరాలలో ఎంత ఆదాయం వస్తోందో అంతఆదాయం పదేండ్లవరకు యిస్తామని అందులో వ్రాసి పెట్టుకున్నాము. మిగతా సెస్సులు ఇవ్వడం సమయానికి యివ్వడంలేదంటే-మనమంతా యిక్కడే వున్నాము, చూడవచ్చు. ప్రతి సంవత్సరం రావలసినది రాకుండాపోతే చర్య తీసుకుంటాము. We shall certainly take very stringent measures to recover that amount,

Mr. Deputy Speaker :—The question is.

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment Bill, 1958 be read a first time."

The motion was negatived.

THE ANDHRA PRADESH AREA (ANDHRA AREA) ESTATES LAND (AMENDMENT) BILL, 1968

Sri K. Govinda Rao.—Sir, I beg to move.

"that leave be granted to introduce the Andhra Pradesh(Andhra area) Estates Land (Amendment) Bill, 1968.

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is:

"That leave be granted to intruduce the Andhra Pradesh (Andhra Area) Estates Land (Amendment) Bill, 1968".

The motion was adopted.

RESOLUTIONS

ASSIGNMENT OF GOVERNMENT WASTE LANDS TO LANDLESS POOR

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, ప్రభుత్వ అభిప్రాయం ఏమిటో వారికికూడ బాగా తెలుసు. ప్రశ్నలకు ప్రత్యుత్తరాలిచ్చేటప్పుడు ఈ ఫిగర్సు అన్నీ చెప్పబడ్డాయి. మళ్లా చెప్పడంవల్ల రిపిటిషను అవుతుంది కాని అంతకంటె ఏమిలేదు. ఈ సమస్య అనేకసార్లు ఇక్కడ చర్చకు వచ్చింది. ప్రభుత్వంకూడ ప్రయారిటి యిచ్చి అమలు చేయిస్తున్నది. ఒక విషయం మనవిచేస్తున్నాను. ప్రభుత్వ సిన్సియారిటీకి ఉదాహరణ ప్రూఫ్ కావాలంటే 2 లక్షల 85 వేల 802 ఎకరాలు గత సంవత్సరం అసైన్ మెంటు చేయడం జరిగింది. ఇది రికార్డు అసైన్ మెంటు. ఇంకా 11 లక్షల ఎకరాలు మిగిలి వుందంటే అందులో పనికివచ్చేది, పనికిరానిదీ వున్నది. రాతిభూమి కూడ ఉన్నది. దానిని ఎవరూ తీసుకోరుకూడా 10 లక్షల ఎకరాలుంటే ఏదో పెద్ద వైశాల్యం మిగిలి ఉందని అనుకుంటే పొరపాటు చేసినవారము అవుతాము. సాగుకు పనికివచ్చే భూమి మిగిలి లేదు. చాలావరకు encroachment అయిపోయే ఉంటుంది. వారికి పట్టాలు యివ్వడంవల్ల అప్పులు, ఇతర సదుపాయాలు ఏదయినా దొరుకుతాయి. అందుచేత పట్టాలు యివ్వడం అవసరం. సభవారికి నేను విశ్వాసం యిస్తున్నాను. Normal administation కు కూడా చెప్పడం జరిగింది. దీనిని ఎంత తొందరలో పరిష్కారం చేస్తే అంత మంచిది అని. ఈ పనిలో విజయం సాధించినవారికి, ఎక్కువ ఉత్సాహం చూపించిన వారికి వారి service meritorious services గా recognise చేస్తారు. ఈ మధ్యనే ఒక కలెక్టరుగారు భూమిని పంచడంలో ఉత్సాహం చూపినపుడు వెంటనే వారి personal record లో వారిని గురించి application యివ్వడం జరిగింది. ఏ ఆఫీసరు అయినా భూములు పంచడంలో మంచి ఉత్సాహం చూపించి విజయం సాధిస్తే వారి personal record లో enter చేయడం అవుతుంది. అప్లికేషన్లు గురించి కూడా

మనవిచేసాను. ఏప్రెలు నెలాఖరుకు 55928 అప్లికేషన్లు balance ఉన్నవి. ప్రతి నెల అప్లికేషన్లు వస్తూనే ఉంటాయి. ఏ political sufferers విషయంలో అయితే 31 మార్చి 1968 తరువాత అప్లికేషన్లు తీసుకోము అన్నాము. Balance applications ఎన్ని ఉన్నాయో తెలిసిపోతే dispose of చేయాలని చెప్పవచ్చును పేదల దగ్గరనుంచి వచ్చే అప్లికేషన్లు విషయంలో ఫలానా తారీకు లోపల రావాలని చెప్పడానికిలేదు. అప్లికేషన్లు రావడం అనేది continuous process. ఈ తీర్మానం within one year అన్నారు. ఆ రకంగా date పెట్టడం మంచిదే; it creats a sense of urgency· కాని తారీకులు పెట్టి ఆ లోపల చేయకపోతే మంచిదికాదు, వాటిని పెంచాలని నేను మరల మరల కోరవలసి వస్తుంది. తీర్మానం అయిపోయిన తరువాత అమలు చేయకపోవడం మంచిదికాదు. Date పెట్టకుండా expeditiously అని పెడితే తీర్మానంతో నాకు అభ్యంతరం లేదు.

శ్రీ వి. పాలవెల్లి :—Expeditiously అంటే ఎంతకాలమైనా జరుపవచ్చును.

శ్రీ వి. బి. రాజు :— అట్లాకాదు. భేదాభిప్రాయం ఉంటే కొట్లాడుకోవచ్చును· ఇది భేదాభిప్రాయం లేని విషయం. What we need the spirit.

శ్రీ సి. వి. కె. రావు :— గోడమీద రేపు అని వ్రాసినట్లు వుంటుంది.

శ్రీ వి బి. రాజు :— మీరు అట్లా అంటారని నాకు తెలుసును. తీర్మానం ppose చేయడం మంచిది కాదు. It is a good thing. Let us have t e credit that we have not delayed. Any justice delayed is actually justice denied. సహాయమైనా అంతే, సకాలంలో చేయని సహాయం అపెపించుకోదు. మంత్రులు జిల్లాలకు పర్యటనలు పోయినపుడు ఇది కూడా కోరుతున్నాము. పూల దండలు తీసుకోడం, సన్మాన పత్రాలు తీసుకోడం ప్రక్కకు ఉంచి పట్టాలను పంచడం ముఖ్య కార్యక్రమంగా ఉండాలి. ప్రతి సభ 'వందేమాతరం' ప్రార్థనతో ఆరంభమై రాష్ట్ర గీతలతో అంతం కావడం కాకుండా పట్టాలు పంచడంలో అంతం కావాలి. It should be a feature of our public activity. కాబినెట్ నిర్ణయం మనవి చేసాను. తహసిల్దారులు కాని ఆర్. డి. వోలు కాని శాసనసభ్యులను పార్లమెంటు సభ్యులను సంప్రదించి జాప్యం జరుగుతూంటే జరుగకుండా చూడడం, అన్యాయం జరిగితే అన్యాయం సవరించడానికి ప్రభుత్వం instructions ఇచ్చింది. ఇంతకంటే ఏ ప్రభుత్వం వచ్చినా ఏమి చేయగలుగుతుంది ? ప్రభుత్వ యంత్రాంగం ద్వారానే ఏదైనా చేయాలి. Sense of urgency తెచ్చాము. పని బాగానే జరుగుతోంది. One year అని కాక expeditiously అనండి. అంతకంటే ఉత్తమమైన మాట దొరికితే మంచిది. ఆ మార్పుతో వేమయ్యగారి మొత్తం తీర్మానాన్ని ఆమోదించడానికి తయారుగా ఉన్నాను.

శ్రీ వై. వెంకటరావు :—సాగుకు లాయికీ అయిన భూమి ఇంకా ఎంత ఉంది?

శ్రీ వి. బి. రాజు :— మొత్తం 11 లక్షల 9 వేల ఎకరాలు అన్నారు. అందులో సాగుకు పనికి వచ్చేది, పనికి రానిది విభాగం చేయలేదు. చేయాలని అడుగుతున్నాము. ఇకముందు తాలూకా లెవెలు వరకు తయారు చేయించే ఉద్దేశం

శ్రీ జి. వెంకటరెడ్డి :—ఇందులోనే unassessed waste కుంట పోరంబోకులు ఉన్నాయి. లెక్కలు తేల్చలేదు. There are thousands and lakhs of acres like that in the villages.

శ్రీ వి. బి. రాజు :—ప్రొహిబిటరీ లిస్టులో కొన్ని ఉన్నాయి ఆ లిస్టును re-examine చేయవలసి ఉంది. Abandoned tanks ఉన్నాయి. P W. D. నుంచి వాటిని తీసుకోవాలి. రివెన్యూ డిపార్టుమెంటు నుంచి పేదవాడు భూట తీసుకోడం ఎంత కష్టంగా ఉందో, P. W. D నుంచి రివెన్యూ డిపార్టుమెంటుకు రావడం అంతకంటే కష్టంగా ఉంది. It takes more time ఫారెస్టు భూముల విషయంలో కూడా ఎక్కువ డిమాండు వస్తోంది. ఊరి దగ్గర ఉండే ఫారెస్టు భూములలో చెట్లు మొలవకుండా ఉన్నవి. పనికి రాకుండా ఉన్నవి ఆక్రమించుకునే situations వస్తున్నాయి. It takes more time. All these things are going to be examined in detail by the Consultative Committee. That Committee has got the time and patience to do these things and we shall place all the information before it and if necessary we come to the House.

శ్రీ ఎస్. వేమయ్య :— అధ్యక్షా, ఈ తీర్మానాన్ని మంత్రిగారు వ్యతిరేకించకుండా దాని spirit ను అంగీకరించినందుకు నేను సంతోషిస్తున్నాను. As expeditiously as possible అనడానికి ఒప్పుకోవచ్చును అన్నారు. అది చాలా vague గా ఉంటుంది. వినాయకుడి పెళ్లి మాదిరి ఉంటుంది. గోడమీద రేపు అని వ్రాసుకున్నట్లే వుంటుంది. As expeditiously as possible not more than two years అంటే—

శ్రీ వి. బి. రాజు :— Date వద్దు.

శ్రీ ఎస్. వేమయ్య :— వారు ఒప్పుకోకపోతే తప్పదుమరి.

శ్రీ వి. బి. రాజు :— Spirit ఒప్పుకున్నాము — It is the duty of the executive part of the Government to respect the wishes of the House and we should develop those traditions.

శ్రీ ఎస్. వేమయ్య :— బంజరు భూములను sincere గా పంచాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని charge పెడుతున్నాను, చెప్పడమయితే చెబుతున్నారు. త్వరగా జరిగేటట్టు గాని పేదవారికే దొరికేటట్లు కాని steps తీసుకోడంలేదు. తీర్మానం విషయంలో dispute చేయలేదు. ప్రభుత్వ పక్ష సభ్యులుకూడా అనుకూలంగా చెబుతూనే ఉన్నారు. నేను విన్నంతవరకు గోవర్ధనరెడ్డి గారొక్కరే ఈ కార్యక్రమం మానివేయడం మంచిది అన్నట్లు చెప్పారు. మిగతా వారెవ్వరూ dispute చేయలేదు, ఇక మంత్రిగారు ఇచ్చిన statistics correct అవునా కాదాఅంటే కాదు అని చెప్పాలి. కావాలంటే మళ్ళీ వెరిఫై చేస్తే యే యే తాలూకాలలో తాలూకా ఆఫీసులలో యెన్ని అర్జీలు పెండింగులో ఉన్నాయి అంటే నాకు వ్రాస్తారు, ఒకసారి వంద, యాభై, తాలూకా ఆఫీసుల రిజిస్టరు కాలేదు, లెక్కలోకి రావు. స్టాటిస్టిక్సులో యిచ్చేటటువంటి అంకెలు కాకులు గద్దలు అని చెప్పారు. టెలిగ్రాము వస్తే యెన్ని టన్నులు పండించావని అడిగితే ఏదో ఒకటి వేసి పంపిస్తారు. అవి కరెక్టు కావు. మంత్రిగారు

11 లక్షలు యెకరాలు మాత్రమే ఉందన్నారు. 285 వేలు యెకరాలు పంచామన్నారు. ఈ 11 లక్షల ఫిగరు కరెక్టు కాదు. ఎందువల్లనంటే వారు తీసుకున్న స్టాటిస్టిక్సు కొన్ని యేమీ ఆక్షేపణలేకుండా అసెస్టు వేస్టు అటువంటి పొలాలుఉంటే అవి మాత్రం ఉండవచ్చు. కాని మొత్తం బంజరు పోరంబోకులు, ఫారెస్టు పోరంబోకులు, చెరువు తట్టు బంజరు, రెలింక్విష్టు లాండ్సు, ఖారీజు ఖాతా లాండ్సు, గుంట పోరంబోకు. గ్రేజింగు పోరంబోకు భూములు చాలాకాలంగా ఆక్రమణలో ఉన్నాయి. 10, 50, 30 సంవత్సరాల క్రితంనుంచి 1932 సంవత్సరంనుంచి 1921 సం॥నుంచి లెక్కలు చూసినప్పటికి క్లాసిఫికేషను పోరంబోకుఉంటుంది. యాక్చువలుగా మాగాణిమాదిరి వ్యవసాయం జరుగుతుంది. అనధికారరీత్యా సేకరించిన దానినిబట్టిచూస్తే 40 లక్షల యెకరాలకు తక్కువ కాకుండ ఉంటాయని మా అంచనా. కరెక్టు ఫిగరు తెప్పించాలి. ఇవన్నీ కలవాలి. సాగుకు లాయకు అయినప్పటికి కలవలేదు. లెక్కలు సరియైనవి అందలేదని భావిస్తున్నాను. అవి తీసుకుంటే మార్పు ఉంటుందని మనవిచేస్తున్నాను. మొట్టమొదట ప్రొసీజరుతో ప్రారంభించుదాము. ఇప్పుడున్న ప్రొసీజరు ప్రకారం ఫాలో అయితే యెంత యాజ్ యెక్‌పిడిషసులీ యాజ్ పాజిబులు అని యెంత అన్నప్పటికి సంవత్సరాల తరబడి పూర్తికావు. ఎ/1 నోటీసు, అడంగల్లు యెక్స్‌ట్రాక్టు యివన్నీ తయారు చేయాలంటే చాలా కాలం పడుతుంది. పొలిటికలు సఫరర్సుకు లాండు యిచ్చినప్పుడు ప్రొసీజరును కట్‌షార్టు చేసి వెంటనే పట్టాలు యివ్వడానికి ప్రయత్నాలు జరిగాయి. అదేరీతిగా ఎ/1 నోటీసు దండోరా ఎయడం పంచాయతి బోర్డు తీర్మానం యివన్నీ కాకుండా ఒక గ్రామకమిటీ అడ్వయిజరీ కమిటీ వేసుకుని దానిలో అన్ని పక్షాల వారిని తీసుకుని మొబేలు యూనిటు ఒక మెషినరీ మాదిరిగా వెళితే త్వరగా చేయడానికి వీలవుతుంది. పి. డబ్ల్యూ. డి. వారిని ఆద్రసు చేయాలంటే సంవత్సరాలు గడుస్తాయి. పి. డబ్ల్యూ. డి. గాని రివిన్యూగాని వాటికి సంబంధించిన ఉద్యోగస్థులుకూడా వెళ్లి ఆన్ ది స్పాట్ త్వరగా ప్రొసీజరు కట్‌షార్టు చేసి ప్రారంభిస్తే త్వరగా కావడానికి అస్కారం ఉంటుంది. అదే విధముగా పోరంబోక్సు ఉన్నాయి. అసెస్టు వేస్టుగా మార్చడానికి కలెక్టరు రివిన్యూబోర్డుకు, గవర్నమెంటుకు పంపాలి. బంజరు ఉంది. 1931 నుంచి గుంట పోరంబోకు గ్రేజింగు పోరంబోకులు ఉన్నాయి. స్పెసిఫిక్కుగా కేసులు చెప్పవచ్చు ఏందువల్లనంటే పంచాయతిబోర్డు తీర్మానం పంచాయతి బోర్డు కంట్రోలు వితుడ్రా చేయాలంటే, అసెస్టు వేస్టుగా మార్చాలంటే రివిన్యూబోర్డు గవర్నమెంటుకు వ్రాయడం. యీ విధముగా దొంతరలు పెరిగిపోవడం పట్టాలకు యెప్పుడు వస్తాయంటే వంద సంవత్సరాలకైనా వస్తాయో రావో, యీ ప్రొసీజరుతో చేయాలంటే. ప్రొసీజరును కట్‌షార్టు చేసి బంజర్లకు సబ్ డివిషను పెట్టి మొబైలుయూనిటు ద్వారా పట్టాలు యివ్వాలని కోరుతున్నాను. కల్టివేషను బుక్కింగు, గ్రామాధికారులు సాగుబడి లెక్కలు వ్రాసేటప్పుడు యెవరైతే యాక్చ్యువలుగా కల్టివేషను చేస్తారో వారిపేరు వ్రాయకుండా తప్పుగా వ్రాయడం జరుగుతున్నది. దీనివల్ల చాలా ప్రమాదం. పేదవారికి, సామాన్యరైతుకు యిబ్బందికరంగా కూడా కనిపిస్తుంది. నా దగ్గర మెటీరియలు కూడా ఉంది. గ్రామాధికారులను గురించిన కరపత్రం ఉన్నది. బోగోలు దగ్గర జరిగిన విషయం. దరఖాస్తు ఫారం యిస్తే 10 రూపాయలు, సంతకం పెడితే 12 రూపాయలు. దానిపైన చర్య

తీసుకోవడం జరిగింది. కరపత్రంలో స్పష్టంగా యెక్కడెక్కడ తీసుకున్నారో వ్రాస్తే చర్య తీసుకుంటామన్నారు. స్పష్టంగా కేసులు వ్రాసినాము. సరియైన యాక్షను తీసుకోలేదు సాగుబడి వ్రాసే విధానం చాలా లోపభూయిష్టంగా ఉంది. నిజంగా సాగుబడి చేసేటటువంటి పేదవారిపేర్లు వ్రాయడానికి యేర్పాటు చేయాలి, స్ట్రిక్టుగా యినస్ట్రక్షన్సు యివ్వాలని కోరుతున్నాను బంజరు భూములు కూడా వర్డింగు బంజరు లాండు అని లేదు. అసెస్డు వేసు అంటున్నాము. తెలంగాణాలో ఖారీజు ఖాతా పోరంబోకు అన్నారు. ఆంధ్రలో పోరంబోకు అంటే కమ్యూనలు లాండు ఆబెక్షన బులు. ఇక్కడ పోరంబోకు లాండు ఆక్షేపణ లేదు యివ్వడానికి వీలవుతుంది. వీటిని సమన్వయం చేయాలి. రాష్ట్రంలో యిన్ని విధాలుగా ఉండడం బాగాలేదు. రెవిన్యూ మంత్రిగారు వీటిని క్రమబద్ధం చేయాలి. అక్కడ గ్రేజింగు లాండును బంచరాయి, గైరాను అంటారు. ఈ తేడాలు లేకుండా పట్టాలు యివ్వాలి ఒక చేత్తో యిచ్చి మరొక చేత్తో లాక్కొనే రీతిగా అవరోధాలు జరుగుతున్నాయి. అవి తీసివేయాలి. 10% బంచరాయి లాండు రిజర్వు చేసుకోవాలన్నారు. దానిని 5% తగ్గించారు. ఈ 5% కూడా యిన్సిస్టు చేయకుండా రిలాక్సు చేస్తూ యేదయినా మరీ అవసరం అయితే తప్ప రిజర్వేషను ఉండాలనేది పాటించకుండా పేదవారికి అడ్డం వచ్చేరీతిగా మినహాయింపు తగదు. అదే విధముగా లంకభూములు వచ్చినప్పుడు 1/3 పబ్లికు వేలంలో తీసుకు రావాలని చెబుతున్నారు. ఈ విధముగా చేస్తే వేలంలో భూస్వాములకు డబ్బు కలిగినవారికి లాభం చేకూర్చిన ప్రభుత్వంగా పరిగణించబడుతుందిగాని బీదవారికి రైతులకు అనుకూలంగా ఉండే ప్రభుత్వంగా పరిగణించడానికి ఆస్కారం లేదు. ఆ విధముగా వేలంవేసే పదమే సామాన్యమైన వారికి భూములు దక్కకుండా పోయే ప్రమాదానికి దారితీస్తుంది. ఈ పద్ధతి మానుకొని డైరెక్టుగా ఎఫ్. ఎల్. సి. కలెక్టివ్ ఫార్మింగు సొసైటీ వారికి బీదవారికి యివ్వండి. అట్లా చేస్తే మేలు కలుగుతుందిగాని వేలంవేసే పద్ధతి మంచిదికాదు లంకలాండ్సులో మూడవ వంతు వేలం వేయడం, 5% రిజర్వు చేయడం అనేది మానేసి పట్టాలు యివ్వడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఎస్టేటు గ్రామాలున్నాయి. మనం హ్యాండోవరు చేసుకున్న తరువాత అక్కడ చాలా తకరారులు వస్తున్నాయి. ఎన్నో సంవత్సరాల నుండి పేద రైతులు వ్యవసాయ కార్మికులు భూములను సాగు చేసుకుంటూ ఉంటే యితరులు సెటిల్మెంటుకు పోయి పట్టాలు తెచ్చుకుంటున్నారు. చాలా ఉదాహరణలున్నాయి. కాళహస్తి తాలూకాలో ఒకాయన యెస్టేటు మ్యానేజరుగా పట్టాలు యిచ్చి సెటల్మెంటు ఆఫీసరుగా వచ్చి కేన్సిలు చేయడం జరిగింది. ఇటువంటి తకరారులు జరుగుతున్నాయి. సాగుబడి చేస్తున్నటువంటి వారికి టెంపొరరీ పట్టాలు యిచ్చినటువంటి వారిని తొలగించారు. ఏస్టేటు అబొలిషను ఆక్టు క్రింద చెల్లకూడదంటున్నారు. అవసరమైతే ఆక్టును సవరించి అయినాసరే పేద రైతులకు రక్షణ కలిగించాలి. అంతేకాకుండా టాంకుబెడ్డు లాండ్సు ఉన్నాయి. కల్టివేషను చాలా సంవత్సరాలనుంచి ఉంది. కోవూరు తాలూకాలో రామలింగాపురం వెదపుత్తుడు దగ్గర ఉంది. 1931 సంవత్సరం నుంచి సాగుబడి ఉంది. అది టాంకుబెడ్డు లాండు పోరంబోకుగా ఉంది కాబట్టి యివ్వడానికి వీలులేదన్నారు. అక్కడ టాంకు ఉండదు, బెడ్డు ఉండదు. స్నానాల చెరువు ఉంది. పూర్వకాలంలో

సముద్రానికి పోయి అక్కడికి వచ్చి స్నానం చేసేవారట. అక్కడ స్నానం లేదు, చెరువు లేదు. అన్నీ మాగాణి పొలాలలో కలిసిపోయినవి. అయినప్పటికి క్లాసిఫికేషను టాంకు బెడ్డు అని చేసి దానిని కట్టివేషను చేసినందుకు ఆక్షేపణ క్రింద నోటీసు యిచ్చి పెనాల్టీను వేయడం కూడా జరుగుతున్నది. Tank-bed cultivation లో tanks లేనిచోట పట్టా ఇవ్వాలి. మద్రాసులో వున్నప్పుడు రెవెన్యూ బోర్డు మెంబరును పంపించి tank-bed cultivation ఏమి అనేది పరిశీలన చేయించారు. ఇర్రిగేషన్ సౌకర్యాలు లేని చెఱువులన్నింటిని ఎత్తివేయవచ్చునని రిపోర్టు యిచ్చారు. దానిని పురస్కరించుకొని నెల్లూరు, కోవూరు తాలూకాలలో కొన్ని చెఱువులను ఎత్తివేసి పట్టాలు యిచ్చారు. 10 వేల కుటుంబాలవారు ఈ చెఱువులో తట్టు భూములను సాగు చేస్తున్నారు. ఒక foot వరకు సాగుబడికి ఇవ్వవచ్చును అనే stand గవర్నమెంటు తీసుకొన్నది. చెఱువులు ఎత్తివేయాలని చెబితే ఇబ్బంది కదా అనే వాదన రావచ్చు చెఱువులు వుండవలసినదే. ఒక అడుగు లోపలవరకు సాగుబడి చేకాకోవచ్చునని స్పష్టముగా ఆర్డర్సు పంపించాలి. దానిమీద పెనాల్టీలు లేకుండా చేయాలి. tank bed cultivation సంబంధించి కృష్ణా, గోదావరి, నెల్లూరు జిల్లాలలో tanks గా ఉపయోగపడకుండా వున్న list ఒకటి యిచ్చాము. నారుమళ్ళకు మాత్రమే సరిపోయే నీరు వుంటుంది అని చెబుతారు. అటువంటి చెఱువులను అట్లాగే వుంచుకోనడము వల్ల లాభము లేదు వాటిని abandon చేసి, సాగుకు ఇవ్వండి సాగు చేసుకొనే వారిపైన పెనాల్టీలు వేయకండి. Maintain చేయదగిన చెఱువులలో ఒక అడుగు లోపల వరకు సాగుకు ఇవ్వవచ్చును అనే పాలసీ వుంటే ఎక్కువ ధాన్యమును పండించడానికి వీలు అవుతుంది. వ్యవసాయ కార్మికులకు సహాయము చేయడమే కాకుండా మనకు land revenue వస్తుంది. ఒక అడుగు లోపల వరకు సాగుబడి చేసుకోవచ్చును. అయితే dry crops పెట్టుకోవాలని అన్నారు. తెలంగాణాలో మల్లేపల్లి పట్టి కల్వకుర్తి అనే గ్రామము వుంది Tank bed cultivation చేసుకొంటున్నారు. దానికి జి. ఓ. వుంది. బాగు చేసికొని dry crops పండించు కొంటూంటే వేలము పెట్టి మరొకరికి స్వాధీనము చేయడము సాగుబడి చేసుకొంటున్నవారి మీద cases పెట్టడము సబబు కాదు. సాగుచేసుకొంటున్నవారికి ఇవ్వాలి. సాగుబడి చేయని భూమి వుంటే వేలము వేయాలి. కాని సాగుచేసుకొంటున్న భూమిని ఎందుకు వేలము పెట్టారో అర్థము కాదు. ఫలానా crops వేయాలనే పద్ధతి వుండ కూడదు. నెల్లూరు కోవూరు తాలూకాలలో food crops వేస్తే తప్ప tank beds ఏమీ పండవు. ఆయకట్టు దారులకు ఇబ్బంది కలుగకుండా ఏ crop అయినా వేసుకోవచ్చునని పెట్టండి. Prohibitory order book వుంది. ఉదాహరణకు పెనుబర్తి గ్రామములో 100 ఎకరాలు ఒక్కటే నంబరు ఆ భూమి అంతా prohibitorry order book లో వున్నది. ఆ book లో వున్నది కాబట్టి సాగుకు ఇవ్వడానికి వీలు లేదని అంటున్నారు. ఈ land అసలు prohibitory order book లో ఎందుకు వున్నది. వుండవలసిన అవసరము ఏమి వున్నది అనేది పరిశీలన చేసి, దాని నుంచి తొలగించి సాగుకు ఇస్తే వారు చెప్పిన లెక్కలు తారుమారు అవడానికి ఆ స్కారము వున్నది.

Grazing Poramboke lands సాగుకు లాయకీ అయినప్పటికి grazing

porambokes classification మారేసరికి కొన్నిసంవత్సరాలు పడుతున్నది. రెవెన్యూ బోర్డు, గవర్నమెంటు లెవెల్‌వరకు రావలసి వస్తున్నది అందువల్ల కలెక్టరు లెవెల్‌లోనో, R. D. O. లెవెల్‌లోనో ఇస్తే త్వరగా చేయడానికి వీలు అవుతుంది. Market value పెట్టారు, బంజరు భూములను యిచ్చే దానికి రెండు aspects వున్నవి. వేలము పెట్టే పద్ధతి, రెండవది market value ప్రకారం ఇచ్చేది. డబ్బు కావాలనే పద్ధతిలో పేదవారి దగ్గర market value వసూలు చేయడము తప్పు. Free గా యిచ్చే విధానము అవలంబించినప్పుడే పేదవారికి సహాయము చేసినట్లు అవుతుంది. ఇక public sale అని పెడితే బంజరు భూములు పేదవారికి దక్కుతాయా భూము లున్నవారే కొనుక్కొనే దానికి వీలు అవుతుంది కనుక public sale విధానము ప్రజా వ్యతిరేకమైనది. పేద ప్రజలకు అనుకూలము చేయాలన్నట్లయితే దినివి మార్చ వలసిన అవసరమువున్నది. Project affected lands పైన ban పెట్టారు. 250 ఎకరాలు అంతకు పైన blocks వుంటే వాటిని అట్లాగే పెట్టుకొన్నాము అన్నారు Project affected lands ఇవ్వము అనే పద్ధతి మంచిది కాదు. Canals free గా వదిలి పెట్టే condition పెట్టి ఆ lands ని కూడ ఇవ్వడము మంచిది. బంజరు భూములను కోఆపరేటివ్ సొసైటీలకు పంచి పెడతాము అన్నారు. అది చాల లోప భూయిష్టముగా వున్నది. వాటం బేడు గ్రామములో 250 ఎకరాలను మద్రాసు మిల్కు సప్లై యూనియన్ వారు ఆక్రమించుకొని వున్నారు. స్థానికముగా వున్న హరిజనులు field labour cooperative society గా register చేసుకొని వారికి ఇవ్వాలని కోరితే stay orders ఇవ్వడమే కాని 17 సంవత్సరాల నుంచి ఈ సమస్య తేల లేదు.

శ్రీ వి. బి రాజు :—ఇప్పుడు వెళ్ళిపోయారుకదా! Milk Commissioner వారికి కావాలని అన్నారు. జాయింటు మీటింగ్ పెట్టాము. మేము ఏమీ చేయలేములే అన్నారు. కలెక్టరుకు యిచ్చి వారి యిష్టము వచ్చినట్లు చేసుకోవచ్చునని చెప్పాము.

శ్రీ ఎన్. వేమయ్య :—సంతోషమైన వార్త. మద్రాసువారిని తొలగించాలని మన స్వాధీనము చేయాలని హైకోర్టులో తీర్పు మనకు అనుకూలముగా వచ్చినది. మంత్రులు stay orders ఇచ్చారనుకోండి. వారు చెప్పిన రీతిగా వెంటనే ఆ సొసైటీకి పంచాలని కోరుచున్నాను. సూళ్లూరుపేట తాలూకాలోని వామనలూరులో 250 ఎకరాలు forest land వున్నది. రెవెన్యూ డిపార్టుమెంటుకు, ఫారెస్టు డిపార్టుమెంటుకు తగువు తేలక సాగుబడికి ఉత్తర్వులు ఇవ్వలేదు. సొసైటీ డబ్బు కట్టినది. ఆ కట్టిన డబ్బుకు వడ్డీ రావడములేదు. ఆ society register కాలేదు. అంతకుముందు జి.ఓ. issue చేశారు. రెవెన్యూ డిపార్టుమెంటు వారు hand over చేయాలని కోఆపరేటివ్ డిపార్టుమెంటు వారు అంటారు. ఆ కోఆపరేటివ్ డిపార్టు మెంటు వారు register చేస్తే భూమి ఇస్తాము అని రెవెన్యూ డిపార్టుమెంటు వారు అంటారు. ఈ విధముగా coordination లేకుండా వుంది. అందువల్ల delay లేకుండా త్వరగా ఇప్పించే ప్రయత్నము చేయాలని కోరుచున్నాను.

Depressed class lands వున్నవి. Scheduled castes, Scheduled tribes వారికి ఇవ్వాలని నిర్ణయించారు. C.T. lands అంటే criminal tribes

reserve చేసిన భూములు ఇతరులు సాగుచేసుకొంటూ వుంటే వారిని తొలగించి వీరికి యిచ్చే పద్ధతి పెట్టుకోవాలి. "చాల సంవత్సరాల నుంచి సాగుచేస్తున్నాము. చాల ఖర్చు పెట్టాము. మాకు exemptions ఇవ్వండి" అని అనేకచోట్ల నుంచి representations వస్తున్నవి. అటువంటివేమో చేయకూడదు అని మనవిచేస్తున్నాను. 1821లో D.C. lands లేబర్ డిపార్టుమెంటు ద్వారా పంపకంచేయటం జరిగింది. దానికి అదనంగా ఖర్చుఅయ్యేది ఏమీలేదు. ఎప్పుడో హరిజన డిపార్టుమెంటు వుండేది, తరువాత సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటు అయింది. You handover all these lands and keep all these D.C. and C.T. lands at the disposal of Director of Social Welfare and he will try to distribute them. దానికి ఎడిషినల్ ఆఫీసర్స్‌ను వేశారు. జిల్లా లెవెల్‌లో అసిస్టెంట్స్‌ను వేశారు. D.C. lands ఎవరు ఆక్రమించుకొన్నారో వారిని వెంటనే తొలగించాలి. వాటిని Social Welfare Department ద్వారా పంపకం చేయించాలి. 1967 రెగ్యులేషన్స్ ప్రకారం ట్రైబల్ ఏరియాస్‌లో ప్లెయిన్ పీపుల్ భూములు ఆక్రమించుకొన్నారు. వాటిపై ప్రభుత్వం ఏమి చర్యలు తీసికొన్నదని అనేకసార్లు ఈ ఎసెంబ్లిలో అడిగాము. పేదవారి పేరుతో తీసికొన్న బినామీ పట్టాలను కాన్సిల్ చేయాలి. లాంగ్ లీజెస్‌కు ఇచ్చిన పొలాలనుండి వారిని తొలగించి పేదలకు పంచాలని కోరుతున్నాను. House sites విషయంలో ఎవార్డు పాస్‌చేసి తాలూకాలకు పంపించారు కాని అక్కడ delay జరుగుతున్నది. బంజర్లు సాగుచేసుకొంటుంటే వాటి పర్మిషనులేదని పెనాల్టిలు వేస్తున్నారు. ఈ బంజర్లలో ఎక్కువభాగం భూస్వాముల క్రింద వున్నాయి. లాంగ్ లీజెస్ పేరుతో వారికి ఇవ్వబడ్డాయి, You take all these Binamia and long lease lands immediately and distribute them among the poor people. అలాగే బినామి పట్టాలు వున్నాయి. మా జిల్లాలో కట్టుపల్లి గ్రామంలో 700 ఎకరాలను భూస్వామి ఆక్రమించుకొన్నాడు. ఇది 62 నుండి పెండింగ్‌గా వుంది. ఇక, క్రిస్తిపాడు-గుత్తి దగ్గర-గ్రామంలో 20 సంవత్సరాల నుండి సాగుచేస్తున్న భూమిని school play ground కు ఇవ్వాలని చెప్పారు, School కు దానికి మైలున్నర దూరం వుంది. మధ్యలో బోదెవుంది. ఆ భూమిని సాగుచేసుకొంటున్న వారికి ఇప్పించాలి. సాలెవారి ఉప్పలపాడు (కడపజిల్లా) లో తిమ్మారెడ్డిగారు సీడ్ ఫారమ్‌కు పనికిరాదన్నారు. 30 సంవత్సరాల నుండి హరిజనులు సాగుచేస్తుంటే అది సీడ్ ఫారమ్‌కు కావాలని తీసికోవటం జరిగింది. ఇటువంటివి జరగకుండా చూడాలని కోరుతున్నాను. రైతులకు రక్షణ కల్గెట్టు, పేదలకు దక్కేటట్లు ప్రయత్నించాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—వారు సూచించిన ఎమెండ్‌మెంటును గురించి చెప్పండి.

శ్రీ ఎస్. వేమయ్య :—వారిచ్చిన ఎమెండ్‌మెంటుకు నా అంగీకారం తెలియ చేస్తూ అనేకచోట్ల జాప్యం జరుగకుండా చేయాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker: —The question is :

"This Assembly recommends to the Government to assign all the Government waste lands to the landless poor for the purpose of cultivation expenditiously."

The motion was adopted

re. CONSTRUCTION OF VAMSADHARA PROJECT.

శ్రీ వి. పాలవెల్లి :—అధ్యక్షా, తమఅనుమతితో నేను ఈ క్రింది తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను. "This Assembly recommends to the Government to take up the Vamsadhara Project in Srikakulam District in this financial year it self."

Mr. Deputy Speaker :—Resolution moved.

శ్రీ వి. పాలవెల్లి :—ఈ సంవత్సరమే వంశధార ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టాలని, పూర్తిచేయాలని ఈ తీర్మానం ప్రవేశపెడుతూ కొన్నివిషయాలు మనవి చేయదలచుకొన్నాను. వంశధార నదీ సుందరి కాటన్ దొరచే ప్రేరేపించబడి బ్రహ్మ గురించి ఇరుప్రక్కల జనానికి ఆనందాన్ని చేకూర్చవలసిందని ఒక దశాబ్దంనుండి తపస్సు చేయగా ఆ బ్రహ్మ ఈ నాడు బ్రహ్మానందరెడ్డిగారి రూపంలో సాక్షాత్కరించారే కాని వరప్రసాదం మాత్రం జరగలేదని ఈ రోజు బ్రహ్మానందరెడ్డిగారి ముందు నిలబడి అడుగుతున్నది. ఈ వంశధార ప్రాజెక్టు నిర్మాణం గురించి 105 సంవత్సరాలనుండి ఆందోళన జరుగుతున్నది. ప్రజలకోర్కె కోర్కెగానే వుండిపోయిందికాని సఫలీకృతం కాలేదు. 62 సంవత్సరంలో సంజీవయ్యగారి time లో foundation stone వేయటం జరిగింది. అంతేగాక కొంత డబ్బుకూడా వ్యయం చేసినట్లు Andhra Pradesh Administrative Report లో 326 వ పేజీలో వ్రాసియున్నారు. మనకు పుష్కలంగా నదీ సంపద వున్నది. కాని దానిని సక్రమంగా వినియోగించుకోవటం లేదు. మనకున్న నదీసంపదలో 6% మాత్రమే వుపయోగించుకొంటున్నాము. మిగిలిన 94% సముద్రగర్భంలో కలిసిపోతున్నదని నిపుణులు చెప్పిన విషయం. ఇట్టి పరిస్థితుల్లో మనం ఎప్పుడు ముందుకువస్తామో, ఎప్పుడు భూములన్నీ సశ్యశ్యామలం అయి పంటలు పుష్కలంగా ఎప్పుడు పండుతాయోనని అనుమానంగా వుంది. ఈ విషయంలో ప్రభుత్వం ఖచ్చితమైన చర్యలు తీసికోవలసిన అవసరం వుంది. ఇది తక్కువఖర్చులో ఎక్కువలాభం చేకూర్చే మద్య తరగతి ప్రాజెక్టుగా చెప్పుకోవచ్చు. ఎస్టిమేటెడ్ కాస్టు 1397.37 లక్షలు అయితే యింతవరకు 1.508 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టారు. ఆయకట్టు ఫస్టు క్రాప్ క్రింద 2 లక్షల 76 వేల 750 ఎకరాలు అయితే సెకండ్ క్రాప్ క్రింద 20 వేలు, 56 వేల ఎకరాల జ్యూట్ క్రాప్ రావటానికి అవకాశం వుందని నిపుణులు తెలియచేస్తున్నారు.

The House then adjourned for Half-Past—Eight of the Clock on Saturday, the 13th July, 1968.